అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 29-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 239 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



'ఆఖరి యోధులు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీవీ రాఘవులు వేదికపై పాలగుమ్మి సాయినాథ్, మల్లు లక్ష్మి, ఆనందాచారి, ఎస్ వినయకుమార్, వాసు

స్వాతంత్ర్య సమరయోధులపైనా వివక్షే

- 'ఆఖరి యోధులు' పుస్తకావిష్కరణలో పాలగుమ్మి సాయినాథ్ 11లో..



విద్యుత్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న బీవీ రాఘవులు ఇతర వామపక్ష పార్టీల నాయకులు

విద్యుత్ పోరాటం చారిత్రాత్మకం..

ఆనాటి ఫలితమే ప్రయివేటీకరణకు పాలకుల వెనకడుగు

- కేంద్రంలో బీజేపీ దుర్మార్గ పాలన
- దానికి బీఆర్ఎస్, వైసీపీ వంతపాడితే ప్రజలకు ద్రోహమే
- విద్యుత్ సవరణ బిల్లుతో ప్రజలపై భారాలు: విద్యుత్ అమరవీరుల సంస్మరణసభలో వామపక్ష నేతలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

'నాటి విద్యుత్ పోరాటం చారిత్రాత్మకమైంది. ఆ ఉద్యమం ఫలితంగానే ఇన్నాళ్లు కరెంటు చార్జీలు పెంచేందుకు పాలకులు ధైర్యం చేయలేక పోతున్నారు. సంస్కరణల పేరుతో విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరించేందుకు ప్రయత్నిస్తే నాటి పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతాం' అని వామపక్ష పార్టీల నేతలు హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ చౌరస్తాలో విద్యుత్ అమరుల స్తూపం వద్ద సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. గోవర్ధన్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం హన్మేష్, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర నాయకులు కె మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి ప్రసాద్,ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఆర్ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జానకిరాములు తదితరులు విద్యుత్ పోరాట యోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీవీ రాఘవులు మాట్లాడుతూ "సరళీకరణ విధానాల్లో భాగంగా, నాటి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు భారీగా పెంచింది. ప్రయివేట్ శక్తులకు లాభం చేకూర్చే ...5లో

ఉపాధ్యాయ పోస్టులు మాయం?



22 వేల ఖాళీలు ఉన్నాయంటున్న టీచర్ల సంఘాలు

- 9,370 ఖాళీ పోస్టులు గుర్తించిన విద్యాశాఖ
- 13,086 భర్తీ చేస్తామన్న సీఎం కేసీఆర్
- 6,612 పోస్టులతోనే డీఎస్సీ ప్రకటించిన మంత్రి సబిత
- పదోన్నతులిస్తే 9,979 పోస్టులు ఖాళీ
- వాటిని డీఎస్సీలో కలపని ప్రభుత్వం
- ఖాళీల్లో గందరగోళం... ఆందోళనలో అభ్యర్థులు

రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉపాధ్యాయ ఖాళీలు ఎన్ని ఉన్నాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 22 వేల ఉపాధ్యాయ ఖాళీలున్నాయని టీచర్ల సంఘాలు చెప్తున్నాయి. తెలంగాణలోని పాఠశాలల్లో 18,588 ఖాళీలున్నాయంటూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పార్లమెంటులో ప్రకటించారు. ఇంకోవైపు ప్రాథమిక విద్యలో 11,348, మాధ్యమిక విద్యలో 4,774 కలిపి మొత్తం 16,122 పోస్టులు ఖాళీగా ఉన్నాయంటూ కేంద్ర ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ నివేదికను సమర్పించింది.

80 వేల కొలువుల భర్తీలో భాగంగా 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారు. అవన్నీ అలా ఉంటే 9,370 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు విద్యాశాఖ గుర్తించింది. ఇవేవీ పరిగణనలోకి తీసుకోకుండా 6,612 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్టు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. ఇందులో 5,089 ఉపాధ్యాయ పోస్టులు, 1,523 ప్రత్యేక (డిజెబుల్డ్) టీచర్లకు సంబంధించినవి ఉన్నాయి. దీనిపై ఉపాధ్యాయ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రాతిపదికన 6,612 ఉపాధ్యాయ పోస్టులను మాత్రమే భర్తీ చేస్తున్నారంటూ అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు.



డీయస్సీ అభ్యర్థుల ఆందోళన (ఫైల్)

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

పాఠశాల విద్యాశాఖలో 1,22,386 ఉపాధ్యాయ పోస్టులుంటే, ప్రస్తుతం 1,03,343 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అంటే 19,043 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తేలింది. ఇందులో 1,947 గెజిటెడ్ హెడ్మాస్టర్, 2,162 పీఎస్‌హెచ్ఎం, 5,870 స్కూల్ ...5లో

22 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- చావ రవి, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయాలి. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ వేస్తామని ప్రకటించడం సరైంది కాదు. 9,979 పోస్టులకు పదోన్నతులిస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. పదోన్నతుల ద్వారా ఖాళీ అయ్యే పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలి. తరగతికి ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా చూడాలి. ఇంగ్లీష్ మాధ్యమం ప్రవేశపెట్టినా అందుకోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించలేదు. ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడంతోపాటు వారికి నాణ్యమైన విద్య అందుతుంది.

దళిత - గిరిజనుల్లో వెలుగులు నింపేందుకే చేవెళ్ల డిక్లరేషన్...

ప్రజలు జెండాలను పక్కనబెట్టి కాంగ్రెస్‌ను గెలిపించాలి

- అధికారంలోకి రాగానే రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ
- నెలకు రూ. 4 వేల పెన్షన్
- పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తాం: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన నాగర్‌కర్నూల్, అచ్చంపేట బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

చేవెళ్ల దళిత–గిరిజన డిక్లరేషన్ అమలు చేసి దళితులు, గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనుల జీవితాలలో గుణాత్మక మార్పే లక్ష్యంగా దళిత–గిరిజన డిక్లరేషన్ ప్రకటించినట్టు తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూలు, అచ్చంపేట నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలమూరు ప్రజలు జెండాలను, ఎజెండాలను పక్కనబెట్టి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. పాలమూరు జిల్లాలో ...5లో



(ఫైల్)

ఇండియా కూటమిలోకి మరికొన్ని పార్టీలు..!

31, 01 తేదీల్లో ముంబయిలో భేటీ

న్యూఢిల్లీ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా 26 ప్రతిపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి మూడో భేటీ ఈ నెల 31, సెప్టెంబర్ 1న (గురు, శుక్రవారం)ముంబాయిలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో మరికొన్ని ప్రతిపక్ష పార్టీలు కూటమిలో చేరబోతున్నాయంటూ అటు జేడీయూ, ఇటు కాంగ్రెస్ బహిరంగంగానే ప్రకటించడంతో ఏయే పార్టీలు ముంబయి భేటీలో పాల్గొనే అవకాశాలున్నాయి, ఎవరెవరితో కూటమి నేతలు సంప్రదింపులు సాగిస్తున్నారన్న చర్చ జరుగుతున్నది. పంజాబ్‌లోని శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఏడీ) సహా మరో ఎనిమిది ప్రాంతీయ పార్టీలు ఇండియా కూటమితో సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం. నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూతో శిరోమణి అకాలీదళ్ (సాద్) సంప్రదింపులు సాగిస్తున్నదని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ...11లో

ఎన్టీఆర్ స్మారక నాణెం

ఆవిష్కరించిన రాష్ట్రపతి

- సామాజిక సమానత్వ సందేశాన్నిచ్చిన గొప్పనటుడు : ద్రౌపది ముర్ము



స్మారక నాణెం విడుదల కార్యక్రమంలో ద్రౌపది ముర్ము, ఎన్టీఆర్ కుమార్తెలు, కుమారులు

న్యూఢిల్లీ : మాజీ ముఖ్యమంత్రి, సినీనటుడు దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) స్మారక నాణాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారు. సోమవారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్ (ఆర్‌బీసీసీ)లో స్వర్గీయ ఎన్‌టి రామారావు శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ కుమార్తెలు లోకేశ్వరి, పురందేశ్వరి, భువనేశ్వరి, కుమారులు మోహన్ కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ తదితరులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన స్మారక నాణెన్ని(రూ.100) విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టి రామారావు తన నటనతో సామాన్యుల బాధనూ ...11లో



కాశ్మీర్ అధ్యాపకుడిని ఎందుకు సస్పెండ్ చేశారు?

- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తే తప్పేంటని నిలదీత

వివరాలు 11లో..

మణిపూర్‌లో ఆగని హింస

- గృహ దహనాలు...సెక్యూరిటీ గార్డు నుండి ఆయుధాల అపహరణ



వివరాలు 11లో..



ఏం చేద్దాం...?



పోటీపై తుమ్మల గందరగోళం.. 6న తుది నిర్ణయం

- బీఆర్ఎస్ అభ్యర్థులతో కేసీఆర్ భేటీ.. వనమాకు అందని ఆహ్వానం
- తేలని ఖమ్మం పంచాయితీ


ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రంలో రోజుకో రీతిన మార్పు చోటు చేసుకుంటున్నది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కారు దిగడం.. చేయందుకోవడం లాంఛనమేననే చర్చ సాగుతోంది. అయితే ఆయన పోటీ చేసే స్థానం విషయంలోనే సందిగ్ధత నెలకొంది. తుమ్మల పాలేరు నుంచి టిక్కెట్ ఆశిస్తుండగా కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఖమ్మం నుంచి పోటీ చేయాలని కోరినట్టు తెలుస్తోంది. ఈ విషయంలో స్పష్టత వస్తే ఆయన వచ్చేనెల 6న కాంగ్రెస్ గూటికి చేరతారనే చర్చ సాగుతోంది. మరోవైపు బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా నేతలతో కేసీఆర్ ఆదివారం హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు సమాచారం లేదని తెలుసింది. వనమాను అభ్యర్థిగా ప్రకటించినా బీఫామ్ ఇవ్వకపోవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. దీన్ని వనమా అనుచరులు కొట్టిపారేస్తున్నారు.

నవతెలంగాణ–
ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తుమ్మల నాగేశ్వరరావు విషయంలో ఎటూతేల్చుకోలేని సందిగ్ధావస్థలో 'గులాబీ'బాస్ ఉన్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అభ్యర్థులు బానోత్ హరిప్రియ(ఇల్లెందు), రేగా కాంతారావు (పినపాక), మెచ్చా నాగేశ్వరరావు (అశ్వారావుపేట), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)తో ఆదివారం హైదరాబాద్‌లో కేసీఆర్ భేటీ అయ్యారు. తుమ్మల ప్రభావం ఉమ్మడి జిల్లాపై ఏమేరకు ఉంటుందనే అంశంపై చర్చించినట్టు సమాచారం. తుమ్మల స్వస్థలం దమ్మపేట మండలం గండుగులపల్లి కాబట్టి అశ్వారావుపేట నియోజకవర్గం, అలాగే టీడీపీ హయాంలో మంత్రిగా భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అధికంగా ఉండటంతో ఆ నియోజకవర్గంపై అధికంగా, కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక నియోజకవర్గాలపై పాక్షికంగా ప్రభావం ఉంటుందని విశ్లేషించినట్టు తెలుస్తోంది. ఖమ్మం జిల్లాలో దాదాపు అన్ని నియోజకవర్గాలపై ప్రభావం బాగానే ఉంటుందని కొంతమంది చెప్పినట్టు సమాచారం. తుమ్మలను వదులుకోవడంతో చోటుచేసుకునే పరిణామాలు, ప్రత్యర్థికి ఒనగూరే లాభనష్టాలపైనా చర్చించి ఉంటారని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే పొంగులేటి శ్రీనివాసరెడ్డి లాంటి బలమైన నేత పార్టీని వీడిన దృష్ట్యా తుమ్మల విషయంలో నిర్ణయ పర్యవసానాలపై ఒకింత లోతైన చర్చే జరిగి ఉండొచ్చని బీఆర్ఎస్ శ్రేణులు సైతం అభిప్రాయపడుతున్నారు.

వనమాకు సమాచారం లేకపోవడంపై చర్చ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభ్యర్థులు ఐదుగురిలో నలుగురికి ప్రగతి భవన్ నుంచి శనివారం సమాచారం ...5లో



ప్రమాదాన్ని తప్పించుకున్న ప్రజ్ఞాన్

- బిలాన్ని తప్పించుకొని వేరే మార్గంలో ప్రయాణం

బెంగళూరు : చందమామపై పరిశోధనలు చేస్తున్న ప్రజ్ఞాన్ రోవర్‌కు పెను ప్రమాదం తప్పింది. రోవర్ ప్రయాణిస్తున్న మార్గంలో నాలుగు మీటర్ల వ్యాసం కలిగిన బిలం ఎదురైంది. అయితే అందులో పడే ముప్పు నుంచి రోవర్ తప్పించుకోగలిగింది. కృత్రిమ మేథ (ఏఐ) సాయంతో ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి బిలాన్ని తప్పించుకొని సరైన మార్గంలో పయనిస్తోంది. దీనికి సంబంధించిన చిత్రాలను ఇస్రో 'ఎక్స్'లో పోస్ట్ చేసింది.

మూడు మీటర్ల దూరంలో బిలం ఉన్నదని గమనించిన ప్రజ్ఞాన్ వెంటనే తన మార్గాన్ని మార్చుకుంది. రోవర్‌లోని నావిగేషన్ కెమారా దీనికి సంబంధించి రెండు ఫొటోలు తీసింది. మొదటి ఫొటోలో బిలం కన్పించగా, ...11లో



అదానీ కోసమే...

- గ్రీస్ పర్యటనలో మోడీ ఓడరేవు ఒప్పందాలను కుదుర్చుకున్నారంటూ గ్రీక్ మీడియా వార్తలు
- అక్కడ పెట్టుబడులపై కన్నేసిన అదానీ గ్రూప్

న్యూఢిల్లీ : ఇటీవల గ్రీస్‌లో తన పర్యటనను ప్రధాని నరేంద్ర మోడీ చారిత్రకమైనదిగా అభివర్ణించారు. 40ఏళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించిన మొదటి ప్రధాని మోడీ గణనీయమైన వ్యాపార ఎజెండాతోనే అక్కడ పర్యటించారని గ్రీక్ మీడియా వార్తలు తెలిపాయి. గత శుక్రవారం గ్రీక్ ప్రధానితో మోడీ సమావేశమయ్యారు. ఆ ఒక్క రోజు పర్యటనలోనే బ్రెగ్జిట్ అనంతర నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఎగుమతుల మార్గాలను అన్వేషించడంపై భారత్ చర్చలు జరిపింది. ప్రధానంగా గ్రీస్‌లోనే అతిపెద్ద ఓడరేవు అయిన పిరయస్‌పై దృష్టి పెట్టిందని అక్కడి మీడియా వార్తలు తెలిపాయి. యూరప్, ఆసియా, ఆఫ్రికాలను అనుసంధానిస్తూ, యురోపియన్ యూనియన్‌కు భారత్ యొక్క గేట్‌వేగా ఏథెన్స్ వుండాలన్నది లక్ష్యంగా వుంది. ఈ మొత్తం పర్యటనలో అందరి దృష్టిని ఎవరైనా ఆకర్షించారంటే అది గౌతమ్ అదానీ బృందమేనని బిజినెస్ డైలీ గ్రీస్ తన వార్తా కథనంలో వ్యాఖ్యానించింది. గ్రీక్ ఓడరేవుల్లో పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూపు ఆసక్తిగా వుందని ఆ కథనం వివరించింది. "గ్రీస్‌లోని ఓడరేవులను స్వాధీనపరుచుకోవడంపై భారత ప్రధాని చాలా ఆసక్తి కనబరిచారు. ఈ ఆసక్తికి ప్రధాన కారణం అదానీ గ్రూపు కావడం విశేషం." అని ఆ వార్త కథనం వ్యాఖ్యానించింది.

అలాగే గ్రీస్‌లోని ఓడరేవులు భారత్‌కు అందుబాటులోకి రావడంపై మోడీ ఆసక్తిని ప్రదర్శించారంటూ గ్రీక్ సిటీ టైమ్స్ పేర్కొంది.

భారత్-గ్రీస్ భాగస్వామ్యం తొలుత రక్షణ రంగంపై దృష్టి పెట్టిందని ఫ్రీ ప్రెస్ జర్నల్ పేర్కొంది. ఈ ఏడాది వసంత రుతువులో గ్రీస్‌లో జరిగిన యురోపియన్ మిలటరీ విన్యాసాల్లో భారత వైమానిక దళం పాల్గొంది. క్రీట్‌లో భారత్, గ్రీస్‌లు సంయుక్తంగా నావికా విన్యాసాలు జరిపాయి. అలాగే భారత వైమానిక దళం నిర్వహించే విన్యాసాల్లో మొదటిసారిగా సెప్టెంబరులో గ్రీక్ యుద్ధ విమానాలు పాల్గొనబోతున్నాయి.

ఇప్పటికే గ్రీస్‌లో వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు చేపట్టిన లేదా కొత్తవి మొదలు పెట్టాలని ఆసక్తిగా వున్న పారిశ్రామికవేత్తలను ప్రధాని మోడీ కలిశారు. మౌలిక వసతులు, నిర్మాణం, షిప్పింగ్, ఇంధనం, ఆహారం, ఔషధాలు, పర్యాటకం, దుస్తులు ఇలా పలు రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు వీరిలో వున్నారు. పర్యటన ఉద్దేశం ఏదైనా కానివ్వండి, కానీ వారు బహిరంగంగానే తమ పెట్టుబడుల ఆసక్తుల గురించి చర్చించారని, గ్రీక్ పారిశ్రామికవేత్తలతో సమావేశాలు జరిపారని వార్తలు పేర్కొన్నాయి. గ్రీస్‌లో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలతో పరస్పరం సహకరించుకునేందుకు ధృఢమైన ఉద్దేశ్యంతో వున్నారని స్పష్టమవుతోంది.

జీటీఏ పేరును వాడుకోవడం చట్టబద్ధం కాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం (జీటీఏ) పేరును వాడుకుంటూ ఇచ్చిన ప్రకటన న్యాయబద్ధంగా, చట్టబద్ధం కాదని జీటీఏ అధ్యక్షులు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, గౌరవాధ్యక్షులు విశ్వనాథం గుప్తా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీటీఏకు సంబంధం లేని ఐదారుగురు కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యవర్గ ఎన్నిక జరిగిందంటూ ప్రకటన ఇవ్వడం సరైంది కాదని పేర్కొన్నారు.

డిగ్రీలో ద్వితీయ భాషగా ఫ్రెంచ్ లాంగ్వేజ్

విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిగ్రీ విద్యలో ఫ్రెంచ్ లాంగ్వేజ్‌ను ద్వితీయ భాషగా ప్రవేశపెట్టనున్నట్టు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఫ్రెంచ్ సిలబస్ ముసాయిదా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిలబస్ కమిటీ సభ్యులను ఆమె అభినందించారు. తెలంగాణలో డిగ్రీ విద్యలో ఫ్రెంచ్ లాంగ్వేజ్‌ను ద్వితీయ భాషగా ప్రవేశపెట్టనున్నట్టు వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనందించే మార్గదర్శిగా తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. గత విద్యాసంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కాలేజీల్లోని విద్యార్థులకు పైలట్ ప్రాజెక్టుగా అమలు చేశామని గుర్తు చేశారు. మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఫ్రెంచ్ పాఠ్యపుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఫ్రెంచ్ లాంగ్వేజ్ కమిటీ సభ్యులు, టీయూ అంతర్జాతీయ సంబంధాల డైరెక్టర్ ప్రవీణ్ మామిడాల, చిరశ్రీ బంధోపాధ్యాయ, పావని, అలయెన్స్ ఫ్రాంచైజ్ డైరెక్టర్ సామ్యూల్ బెర్తెట్, గోయల్ పబ్లిషర్స్ డైరెక్టర్ అశ్విని గోయల్ తదితరులు పాల్గొన్నారు.

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/51/2023 21-08-2023

Bank of India
Versus
M/s Mugdha Graphics Pvt Ltd. And Others

To

(CD 1) **M/S Mugdha Graphics Pvt Ltd.,** Rep by its Managing Director, **DLV Subba Rao, S/o D.Chinnajangaiah,** R/o 6-2-1/A, View Towers, Lakdikapool, Hyderabad, Telangana-500 004. Also at: Shop No.15, 16, 17 & 18 6-1-1064/A, Sun Shine Complex, Khairatabad, Hyderabad-500004.

(CD 2) **Sri D.L.V.Subba Rao, S/o D.Jangaiah,** R/o 9-1-1B/87, Defence Colony, Langur House, Hyderabad.

(CD 3) **M/s B.Ranjitha, D/o B.Gopal Krishna,** R/o 9-1-1b/87, Defence Colony, Langur House, Hyderabad.

(CD 4) **Sri B.Subba Rao, S/o B.Sambasiva Rao,** R/o 6-1-1059/204, Taj Enclave, Khairatabad, Hyderabad.

(CD 5) **Sri N.Nageswara Rao, S/o N.Satyanarayana,** R/o 12-2-56/2, Street No.4, Moosapet, Hyderabad.

(CD 6) **Smt. JNVRL.Sujatha, W/o B.Gopalakrishna,** R/o 9-17-B/87, Defence Colony, Langur House, Hyderabad

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the **Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in OA/1527/2017** an amount of **Rs.3,36,07,592/- (Rupees Three Crores Thirty Six Lakhs Seven Thousand Five Hundred and Ninety Two Only)** along with pendentellite and future interest @ 13.50 % Simple Interest Yearly w.e.f. **18.04.2016** till realization and costs of **Rs.1,76,900/- (Rupees One Lakh Seventy Six Thousand and Nine Hundred Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the Iparticulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **25-09-2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
   (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **21/08/2023**

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

Union Bank of India
A Government of India Undertaking
Andhra | Corporation

క్రిష్ణా నగర్ బ్రాంచ్, ప్లాట్ నెం.145, ఫేజ్-2, కమలాపురి కాలనీ, కృష్ణా నగర్, హైదరాబాద్-500073.
హెడ్ ఆఫీస్: 239, విధాన్ భవన్ మార్గ్, నారిమన్ పాయింట్, ముంబయి-400021.

స్వాధీనతా ప్రకటన (రూల్-8(1) ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన రూల్ 9 ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కృష్ణానగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాపెట్టినవారు :1) మెసర్స్ ఎన్ఎస్ సొల్యూషన్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: శ్రీ నెమ్మాది శ్రీనివాస రావు 2) శ్రీ నెమ్మాది శ్రీనివాస రావు, తండ్రి: చిన వీరయ్య & 3) శ్రీ నెమ్మాది అంబేకర్, తండ్రి: శ్రీ వీరయ్య నెమ్మాది వారు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ 05-06-2023 తేదీన డిమాండ్ నోటీసు పంపించారు. నోటీసులో పేర్కొన్న విధంగా తేది:30-05-2023 నాటికి బకాయి ఉన్న రుణం రూ.32,64,763.35 (రూపాయలు ముప్పై రెండు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల అరవై మూడు మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే) ఒప్పంద భవిష్య వడ్డీ రేటుతో పాటుగా కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు చెల్లించాలని డిమాండ్ నోటీసు పంపించారు.

రుణగ్రహీతలు మరియు హామీదారులు/తనఖాపెట్టినవారు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ...

క్ర.సం.	అస్తికి సంబంధించిన వివరాలు	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర
2.	అస్తికి సంబంధించి ఇఎం ఆఫ్ ఓపెన్ ప్లాట్ నెం.42/బి ఉత్తర భాగం, సర్వే నెం.207/ఇ, 208/బి, 209/బి, 211, 212,211/ఎ/6, 211/ఎ/7& 213/ఎ, విస్తీర్ణం 300 చ.గ. లేదా 250.8 చ.మీ. హరిపురి టౌన్‌షిప్, దతార్‌పల్లి గ్రామం, యాదగిరిగుట్ట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ.	ప్లాట్ నెం.42/ఎ,	42/బి దక్షిణ భాగం	33' వెడల్పు రోడ్డు	ప్లాట్ నెం.42/సి& 42/డి

తేది:25-08-2023
ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) సిఐఎన్:ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్‌పెట్, చెన్నై-600031.
టెలిఫోన్: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం	ఆస్తి చిరునామా
1	18163065 & 29832098	ఆస్తిపై రుణం	1. రాజ్‌కుమార్ యాదవ్ ముక్కెర్ల 2. భాగ్యశ్రీ ముదిరాజ్ 3. ఎం.కొమరయ్య	12.08.2023	INR 13,57,398.65/-	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.2-3-720/సి/45, విస్తీర్ణం 100చ.గ. లేదా 83.61 చ.మీ. అన్నపూర్ణ కాలనీ (కమలా నగర్), అంబర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500013 ...

తేది:29-08-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

పబ్లిక్ నోటీసు

ఐడి కార్డుల పోగొట్టుకోవడం:-

1)ID కార్డ్ నం.2207693 కలిగి ఉన్న (ICICI) బ్యాంక్ లిమిటెడ్ జారీ చేసిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ వెంకటాద్రి వెంకటాద్రి యొక్క ID కార్డ్ తప్పిపోయినట్టు మరియు / లేదా పోగొట్టుకున్నట్టు సాధారణ ప్రజల దృష్టికి తీసుకురావడానికి ఇది ఉద్దేశించబడింది. 12 డిసెంబర్ 2022 మరియు ID కార్డ్ 2) Mr. ... (ICICI) బ్యాంక్ లిమిటెడ్ జారీ చేసిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, ...

Sd/-
ICICI బ్యాంక్ లిమిటెడ్ కోసం

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst — We'll take you home
CIN: L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

ప్రయివేట్ ఒప్పందం ద్వారా విక్రయం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ద్వారా విక్రయ ప్రకటన (రూల్ 8(6) ప్రకారం నోటీసు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు మరియు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (హోమ్ ఫస్ట్) యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న షెడ్యూల్‌తో కూడిన ఆస్తిని పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం బకాయిలను రాబట్టుకునేందుకు వీలుగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు,దయచేసి మా ద్వారా పంపబడిన దిగువ నోటీసు రిఫర్ చేయండి, దీనిలో రిజర్వ్ ధర పేర్కొంటూ వార్తాపత్రికలో వేలం ప్రకటనను ప్రచురించడం జరిగింది. దిగువ పేర్కొన్న తేదీలో వేలం నిర్వహణ అని ప్రకటించబడింది. వేలంలో పాల్గొనేందుకు బిడ్డర్ ముందుకు రాకపోవడంతో వేలం విజయవంతం కాలేదు.

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిని/ఆస్తులను ప్రయివేట్ ట్రీటీ ద్వారా, బకాయిలను రాబట్టుకునే క్రమంలో పొందుపర్చిన షరతులు మరియు నిబంధనలకు అనుగుణంగా సదరు సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" ప్రాతిపదికన విక్రయించనున్నారు. ...

క్ర. సం.	...	ఆస్తి వివరాలు/ ఆస్తి యజమాని	...	...	...	...	...	...	...
1.	...	ఫ్లాట్ నెం. 89/సెల్, సర్వే నెం.55,56,82&85, ... హైదరాబాద్, తెలంగాణ-502300.	8,63,067	25-07-2023	...	25-08-2023	34,98,117	9030441188	

తేది:29-08-2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:6వ అంతస్తు (లెవెల్2), భవనం నెం.డబ్ల్యూ2, అరంగ క్యూ పార్క్, జన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ పేర్కొన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడింది, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌గా తెలిసినది మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మారింది, ...

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తిని ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. సదరు స్థిరాస్తికి సంబంధించి రుణగ్రహీతలు లేదా ఇతర వ్యక్తులు ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. ... ఎస్ఎఫ్ఎల్ నుంచి కచ్చితంగా లిఖితపూర్వకంగా అనుమతి పొందాలని తెలియజేయనైనది.

తేది:28-08-2023
ప్రదేశం: మాధాపూర్ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

VIJAYA DIAGNOSTIC CENTRE LIMITED

CIN: L85195TG2002PLC039075
Regd. Off.: 6-3-883/F, FPA Building, Near Topaz Building, Punjagutta, Hyderabad-500082, Telangana, India. Phone: +91- 40 – 23420411/12 Website: www.vijayadiagnostic.com, Email id: ir@vijayadiagnostic.in

వాటాదారులకు వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల (ఓఎవిఎం) నిర్వహించనున్న 21వ వార్షిక సర్వసభ్య సమావేశానికి సంబంధించిన సమాచారం

1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా విజయా డయోగ్నస్టిక్ సెంటర్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క వాటాదారుల యొక్క 21వ (ఇరవై ఒకటవ) వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజీఎం") వీడియో కాన్ఫరెన్స్/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("విసి/ఓఎవిఎం") ద్వారా **బుధవారం, సెప్టెంబర్, 20, 2023 తేదీన మధ్యాహ్నం గం.3-00 (ఐఎస్‌టి)** కంపెనీల చట్టంలోని మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల ప్రకారం నిర్వహించబడును. ... https://www.vijayadiagnostic.com/investors/annual-reports ... https://evoting.kfintech.com ... www.bseindia.com ... www.nseindia.com ...

For Vijaya Diagnostic Centre Limited
సం/-
హన్సరాజ్ సింగ్ రాజ్‌పుత్
కంపెనీ సెక్రెటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-08-2022
M. No. F11438

Dr.Reddy's

NOTICE OF LOSS OF SHARE CERTIFICATES

Notice is hereby given that the following Share Certificates issued by the Company are reported to have been lost or misplaced and the registered Shareholders/Claimants thereto have applied to the Company for the issue of duplicate share certificates.

S No.	Folio No.	Name of the Shareholder	Certificate No(s).	No. of Shares	Distinctive Nos. From - To
1	N00698	Nimmagadda Mallikharjuna Rao*	13180	100	75110501-75110600
			27466	100	95042280-95042379
2	D00666	Darrel Gonsalvez*	15708	200	75686079-75686278
3	T00091	Thottuvai S Hariharan*	26566	258	94456889-94457146
4	S02656	Sudhir Goyal*	16581	100	75853221-75853320
5	H00171	Hansa H Shah* Hargovind Jasraj Shah	19725	200	77124416-77124615
6	S03533	Sunil Chandra Saha**	182785	100	18770857-18770956
			4256	50	757651-757700
7	H01115	Hansa H Shah** Hargovind Jasraj Shah	111973	100	7774713 - 7774812

*Shares of Rs.5/- face value **Shares of Rs.10/- face value

The public is hereby cautioned against dealing in any manner with the above share certificates. Any person(s) who has/have any claim in respect of the said share certificate(s) should lodge claim(s) at the Company's **Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034** within 15 days of publication of this notice after which no claim(s) will be entertained and the Company will proceed to issue duplicate share certificate(s).

Place : Hyderabad
Date : 28-08-2023

For Dr. Reddy's Laboratories Limited
K Randhir Singh
Company Secretary, Compliance Officer and Head - CSR

Dr. REDDY'S LABORATORIES LIMITED
Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034
CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900; Fax: 91 40 4900 2999
email: shares@drreddys.com; website:www.drreddys.com

MALLA REDDY COLLEGE OF PHARMACY

(Approved by AICTE and PCI, Affiliated to Osmania University, B. Pharm accredited by NBA)
Maisammaguda, Dhullapally Secunderabad-500100; Ph.8125902249

Wanted Teaching Faculty

Post : Professors, Associate Professors and Assistant Professors
Qualification: As per AICTE/ PCI Norms.
Salary: As per AICTE Scale and negotiable (Commensurate with qualification and experience).
Note: Interested candidates are requested to send their bio-data along with copies of qualification and experience within 07 days from the date of this advertisement to **email: muvvala1963@yahoo.co.in & chmrcp@gmail.com**. Eligible candidates will be called for interview. Candidates have to attend interview conducted by OU selection committee.

తెలంగాణ ప్రభుత్వం
hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ ఫ్లోర్, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్

హెచ్ఎండిఎ యాక్ట్,2008లోని సెక్షన్ 15(3) ప్రకారం బహిరంగ ప్రకటన

(జి.ఓ. ఎంఎస్ నెం.142, ఎంఎ& యుడి డిపార్ట్‌మెంట్, తేది:02-08-2023)

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్,2008 (యాక్ట్8, 2008)లోని సెక్షన్ 15 సబ్-సెక్షన్ (1) ప్రకారం సంక్రమించిన అధికారాల ప్రకారం, దిగువ పేర్కొన్న ప్రణాళిక మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్-2021 ప్రకారం నోటిఫై చేసిన ఆమోదితమైన జి.ఓ. ఎంఎస్ నెం.288, ఎంఎ&యుడి, తేది:03-04-2008 ప్రకారం అవసరమైన మార్పు చేపట్టాలని తద్వారా ... మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ... మండలంలో ... సర్వే నెం 160/పి లోని ప్లాట్ నెంబర్లు 230 నుంచి 246, దీని యొక్క విస్తీర్ణం 4457.40 చ.మీ. స్థలం, ... మరియు http://gazette.telangana.gov.in మరియు http://hmda.gov.in వెబ్‌సైట్స్‌ను సందర్శించాల్సిందిగా కోరడమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ కొరకు, హెచ్ఎండిఎ
DIPR No. 5874-PP/CL/ADVT/1/2023-24, Dt.28.08.2023

GOCL Corporation Limited

CIN: L24292TG1961PLC000876
Registered Office: IDL Road, Kukatpally, Hyderabad-500 072.
Ph: 040-23810671-9; Fax: 040-23813860;
Web: www.goclcorp.com; Email Id: secretarial@goclcorp.com

62వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపునకు సంబంధించిన ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా జీఓసీఎల్ కార్పొరేషన్ లిమిటెడ్ ("ద కంపెనీ") కంపెనీ యొక్క వాటాదారుల 62వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) తేది **21,సెప్టెంబర్, 2023, గురువారం మధ్యాహ్నం గం.12-00**కు (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ఏజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా నిర్వహించబడును. నోటీసులో పేర్కొన్నట్టు వ్యాపార నిర్వహణకు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ (ఎంసిఏ సర్క్యులర్స్) ... www.evoting.kfintech.com ... www.bseindia.com ... www.nseindia.com ... https://goclcorp.com/mandatoryfurnishingbyshareholders/ ... secretarial@goclcorp.com ... einward.ris@kfintech.com ... 040-6716 2222 ... 1800-3454-001 ...

for GOCL Corporation Limited
ఎ. సత్యనారాయణ
కంపెనీ సెక్రెటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: 28, ఆగస్టు, 2023

సమాన విద్యతోనే సమాజంలో సమానత్వం

అసమాన భావజాల పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్

ఆ పార్టీలను ఓడించాలి

'అభ్యసన సంక్షోభం' సదస్సులో ఎస్డీఎఫ్ కన్వీనర్ ఆకునూరి మురళి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"అందరికి సమాన విద్య అందినప్పుడే సమాజంలో సమానత్వం వస్తుంది. ఆ సమాన విద్యనందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. అయితే కేంద్రం, రాష్ట్రంలో పాలిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అసమాన భావజాలాన్ని విశ్వసించేవి. అందుకే ఆ ప్రభుత్వాలు అందరికి సమాన విద్యనందించడం లేదు. అందరూ సమానంగా ఉండొద్దని కోరుకునే ఆ రెండు పార్టీలు నేడు సమాజాన్ని శాసిస్తున్నాయి. సీఎం కేసీఆర్ ప్రభుత్వ విద్యను ధ్వంసం చేయాలని కంకణం కట్టుకున్నారు. మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ స్కూళ్లను మెరుగు పరిచేందుకు రూ.7,278 కోట్లను వెచ్చించనున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారు. గతేడాది, ఈ ఏడాది బడ్జెట్లలో ఒక్క రూపాయి కేటాయించలేదు. దేశంలో 11 లక్షల ప్రభుత్వ పాఠశాలలున్నాయి. అందులో ఐదేండ్ల కాలంలో కేవలం 14,600 మాత్రమే అభివృద్ధి చేస్తామని బీజేపీ సర్కార్ ప్రకటించింది. సమాజంలో అందరికి సమాన అవకాశాలు, సమాన విద్యనందించే సంకల్పం లేనీ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించాలి...." అని సోషల్ డెమొక్రటిక్ ఫోరం (ఎస్డీఎఫ్) కన్వీనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ ప్రజలను కోరారు.

ఎంవీ ఫౌండేషన్ (ఎంవీఎఫ్), చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్), తల్లుల సంఘం సంయుక్తాధ్వర్యంలో సోమవారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రంలో దిగజారిన విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని కోరుతూ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీఆర్పీఎప్ రాష్ట్ర కన్వీనర్ జి.వేణుగోపాల్, తల్లుల సంఘం కన్వీనర్ జి.భాగ్యలక్ష్మి, ఎంవీఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, టీపీటీఎఫ్ నాయకులు ఇ.రఘునందన్, అధ్యక్షులు వై.అశోక్ కుమార్, బహుజన టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ఎస్.యాదగిరి, స్వచ్ఛంద సేవా సంస్థ సాధన డైరెక్టర్ సీహెచ్.మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య కోసం రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులను నిలదీయాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకుంటేనే ఓటేస్తామని చెబితే పాలకులు దిగి వస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు టీచర్ల నియామకం చేపట్టడం లేదు. ఉపాధ్యాయులు లేని ప్రభుత్వ పాఠశాలలు వదిలి పిల్లలు ప్రయివేటుకెళ్తున్నారు. దీంతో పిల్లలు లేని పాఠశాలలెందుకంటూ వాటిని మూసేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ విద్యపై కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. 2014 లో ప్రభుత్వ విద్యపై పెట్టిన ఖర్చును 2023 నాటికి సగానికి తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతాసిన్హా మాట్లాడుతూ , విద్యారంగం పూర్తిగా ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. విద్యలో రాష్ట్రం వెనుకబడిందనీ, దీంతో అంకెలను మార్చి ప్రగతిని చూపించేందుకు చేసే నేరపూరిత చర్యల్లో ఉపాధ్యాయులను కూడా భాగస్వాములు చేస్తారని ఆరోపించారు.

అత్యంత వెనుకబడిన తెలంగాణ

2021-22 సంవత్సరపు పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ నివేదికలో 36 రాష్ట్రాలకుగాను తెలంగాణ 31వ స్థానంలో నిలిచిందని వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యసన ఫలితాల్లో 35వ స్థానంతో అత్యంత వెనుకబడిందని తెలిపారు. ఎంవీఎఫ్, సీఆర్పీఎప్ ఆధ్వర్యంలో 17 జిల్లాల్లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదివే ప్రభుత్వ, ప్రయివేటు విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాలను పరిశీలించినట్టు తెలిపారు. తెలుగులో 37 శాతం మంది విద్యార్థులు, పరిసరాల విజ్ఞానంలో 41 శాతం మంది విద్యార్థులు ఏమి రాయలేకపోయారనీ, 39 శాతం మంది లెక్కల్లో ప్రయత్నం చేయకుండానే వదిలేశారని తెలిపారు. విద్యాసామర్థ్యాలు అందించడం ప్రభుత్వాల చట్టబద్ధ బాధ్యతగా గుర్తించాలనీ, నాణ్యమైన విద్యనందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నింటిని రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, ఎమ్మెల్యేలు, అభ్యర్థుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు.

బీసీలు, మహిళా ఓటు బ్యాంకే లక్ష్యంగా.. త్వరలో రెండు కొత్త పథకాలు...

- ఆయా వర్గాల సాధికారతపై ఫోకస్
- ఎన్నికల ప్రణాళికలో చేర్చనున్న సీఎం కేసీఆర్
- ఇప్పటికే కసరత్తులు పూర్తి



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హుజూరాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా దళిత బంధు పథకాన్ని తెరపైకి తెచ్చిన సీఎం కేసీఆర్.. అదే తరహాలో ఇప్పుడు బీసీలు, మహిళా ఓటర్లే లక్ష్యంగా మరో రెండు కొత్త స్కీములకు రూపకల్పన చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఆయన పార్టీలోని సీనియర్లు, ఉన్నతాధికారులతో కలిసి కసరత్తులు పూర్తి చేసినట్టు తెలిసింది. దళిత బంధు తరహాలో వాటికి బీసీ బంధు, మహిళా బంధు తదితర పేర్లను పెట్టే అవకాశముంది. ఇటీవల బీఆర్ఎస్ ప్రకటించిన తొలి విడత అభ్యర్థుల జాబితాలో బీసీలకు అన్యాయం జరిగిందనే విమర్శలను ఆ పార్టీ ఎదుర్కొంటున్నది. మరోవైపు కాంగ్రెస్ గతంలో విడుదల చేసిన యూత్ డిక్లరేషన్, తాజాగా ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ కూడా గులాబీ పార్టీని ఆలోచనలో పడేశాయి. దీంతో బీసీల్లోని అసంతృప్తిని చల్లార్చేందుకు, హస్తం వైపు జనాల గాలి మళ్లకుండా చూసేందుకు బీసీ, మహిళా పథకాలను ముందుకు తెస్తున్నారని సమాచారం. ఇందులో భాగంగా ఈ రెండు సెక్షన్లలోని లబ్దిదారులకు రూ.10 లక్షల మేర ఆర్థిక సాయం ప్రకటించే అవకాశముంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం... ఇప్పుడు కొనసాగుతున్న 'బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం పథకాని'కి రాబోయే స్కీము అదనంగా ఉండబోతున్నది. మరోవైపు రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలు మినహా మహిళల ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన పథకాలేవీ లేవని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. అందువల్ల వారిని ఆర్థికంగా పైకి తీసుకు రావాటానికి మరో పథకాన్ని సీఎం ప్రకటించనున్నారు. ఇలాంటి అంశాలన్నింటినీ క్రోడీకరించి బీఆర్ఎస్ తన ఎన్నికల ప్రణాళికను రూపొందించనుంది.

వీటితోపాటు నిరుద్యోగులకు కూడా ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టేందుకు కేసీఆర్ యోచిస్తున్నారు. 2018 ముందస్తు ఎన్నికల సమయంలో గులాబీ పార్టీ 'నిరుద్యోగ భృతి'ని ప్రకటించింది. ఆ అంశాన్ని మ్యానిఫెస్టోలో కూడా చేర్చారు. కానీ ఆ తర్వాత అధికార పార్టీ ఆ అంశాన్ని పూర్తిగా విస్మరించింది. ఇప్పుడు మళ్లీ నిరుద్యోగులు దూరం కాకుండా ఉండేందుకు వారి కోసం ఓ కొత్త స్కీమును ప్రకటించనున్నారని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... 'మా అమ్ముల పొదిలో అనేక అస్త్రాలున్నాయి.. వాటిని ఒక్కోటిగా విడుదల చేస్తాం...అప్పుడు ప్రతిపక్షాలకు దిమ్మ తిరగటం ఖాయం...' అంటూ వివిధ వేదికల మీద వ్యాఖ్యానించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కారు పార్టీ ప్రవేశపెట్టబోయే బీసీ, మహిళా పథకాలు, నిరుద్యోగులకు వరాలనేవి ఎప్పుడు, ఏ రూపంలో బయటకు వస్తాయనేది వేచి చూడాలి. అక్టోబరులో వరంగల్‌లో భారీ బహిరంగ సభకు ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో అక్కడ ఈ పథకాలను ప్రకటిస్తారా..? లేదంటే వేరే సందర్భంలో వెల్లడిస్తారా..? అనేది ఇప్పుడప్పుడే చెప్పలేమని ఓ సీనియర్ నేత ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.



1న పెన్షన్ విద్రోహదినం

- పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన : జాక్టో

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల ఒకటిన పెన్షన్ విద్రోహదినం పాటిస్తున్నట్టు ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) పిలుపునిచ్చింది. పాఠశాల స్థాయిలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని కోరింది. ఈ మేరకు జాక్టో చైర్మెన్ జి సదానందంగౌడ్, సెక్రెటరీ జనరల్ ఎం రాధాకృష్ణ, కోశాధికారి కె కృష్ణుడు, నాయకులు దానయ్య సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెన్షన్ పొందడం ప్రభుత్వ ఉద్యోగికి రాజ్యాంగ హక్కని తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించాలని పేర్కొన్నారు. ఓపీఎస్‌ను పునరుద్ధరించాలనీ, పీఆర్సీ కమిటీని వేయాలనీ, ఐఆర్ ప్రకటించాలనీ, కోర్టు కేసుల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని తెలిపారు.

ఎయిర్‌పోర్టులో 785 గ్రాముల బంగారం పట్టివేత

- దీని విలువ రూ.47.49 లక్షలు

నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి అక్రమంగా తరలించిన బంగారాన్ని హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జేడ్డా నుంచి ఒక ప్రయాణికుడు తెల్లవారుజామున హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నాడు. అతనిపై అనుమానం రావడంతో అతనితోపాటు లగేజ్‌ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో అక్రమంగా తరిస్తున్న 785 గ్రాముల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.47.49 లక్షలు ఉంటుందని అంచనా. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

బస్సు ఢీకొని పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

- రోడ్డు పక్కనచెత్త ఊడ్చుతుండగా ఘటన..



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రోడ్డు పక్కన చెత్త ఊడుస్తున్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికురాలిని వేగంగా దూసుకొచ్చిన ఓ ప్రయివేటు కళాశాల బస్సు ఢీ కొనడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణం కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్ నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగిందిజ నారాయణగూడ సీఐ యు.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి ప్రాంతానికి చెందిన తిప్పారపు సునీత(41) 10 ఏండ్ల నుంచి జీహెచ్ఎంసీ, ఎస్ఎఫ్ఏ అర్జున్ టీంలో (21 మంది టీం) అవుట్ సోర్సింగ్ విభాగంలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తుంది. సోమవారం రాంకోఠి ప్రాంతంలో సునీత ఉదయం రోడ్డుపై చెత్త ఊడుస్తుండగా దుండిగల్ ప్రాంతానికి చెందిన అయాన్ ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్స్ కళాశాల బస్సు అతి వేగంగా వచ్చి ఆమెను ఢీకొట్టింది. దాంతో బస్సు, అక్కడే ఉన్న చెట్టుకు మధ్యలో ఆమె నలిగిపోయి విలవిల్లాడి అక్కడికక్కడే ప్రాణం విడిచింది. స్థానికుల సమాచారం మేరకు నారాయణగూడ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బస్సు డ్రైవర్ ఎండి.మహమ్మద్ మోమిన్‌ను అదుపులోకి తీసుకున్నారు.

బస్సును సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. సునీత మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మిగతా సమాచారం కోసం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు ఈ కేసును బదిలీ చేసినట్టు నారాయణగూడ సీఐ తెలిపారు. కాగా.. సునీతకు కుమారుడు, కూతురు ఉన్నారు. ఆమె భర్త వికలాంగుడు అవడంతో ఇంటి బాధ్యతలు ఆమెనే మోసేది. నెలకు రూ.14 వేల వేతనంతో జీవనం కొనసాగించేది. సునీత తల్లి చంద్రకళ పారిశుధ్య కార్మికురాలుగా రిటైర్మెంట్ కావడంతో తల్లి ఉద్యోగం ఆమెకు వచ్చింది. ఇప్పుడు ఆ కుటుంబం ఉన్న ఒక్క ఆధారమైన పెద్దదిక్కును కోల్పోయింది.

1 నుంచి 10 వరకు నిరసన కార్యక్రమాలు

పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటి నుంచి 10వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపడ్తామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్యులు జీవించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా తెలంగాణ రాజ్యాన్ని దేశంలో విలీనం చేశారని, అందులో హిందువులు ముస్లింలు ప్రాణం కోల్పోయారని గుర్తు చేశారు.

దీనిని కొన్ని మతతత్వ పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డా.మల్లు గౌతమ్‌రెడ్డి, భావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, చిరుమళ్ల భిక్షం, రామారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

లేదంటే సెప్టెంబర్ 11నుంచి నిరవధిక సమ్మె

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్స్

జేఏసీ (సీఐటీయూ, ఏఐటీయూసీ)



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనీ, లేదంటే సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్స్ జెఏసీ (సీఐటీయూ, ఏఐటీయూసీ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు కె సునీత, పి జయలక్ష్మి, పి మంగ, ఎం సాయీశ్వరి, ఎస్ కరుణ కుమారి,సీహెచ్ సీతామహాలక్ష్మి బృందం స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కమీషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. "రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరంతా మహిళలు. బడుగు, బలహీనవర్గాలకు చెందినవారే ఎక్కువమంది ఉన్నారు. గత 45 ఏండ్లకు పైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించలేదు. దీంతో అంగన్‌వాడీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో ఆరోగ్య కార్డులు ఇచ్చారు. పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. కర్నాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు. స్వయంగా సీఎం అంగన్‌వాడీ వర్కర్ పేరును టీచర్స్ గా మార్చారు. కానీ టీచర్లతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు మాత్రం ప్రభుత్వం ఇవ్వడం లేదు"అని తెలిపారు. పలు సార్లు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పలు సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. తగిన రీతిలో ప్రభుత్వం స్పందించటం లేదని తెలిపారు. ఇప్పటికైనా పరిష్కరించాలని లేదంటే నిరవధిక సమ్మె అనివార్యమని తెలిపారు.

పశు మిత్రలకు ఏఐ ట్రైనింగ్ ఇవ్వాలి

డైరెక్టర్ కు వినతిపత్రం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పశు మిత్రలకు ఏఐ ట్రైనింగ్ ఇవ్వాలని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శారద, కాసు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పశు సంవర్ధక శాఖ డైరెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆ శాఖలో గత ఎనిమిదేండ్లుగా పనిచేస్తున్న పశు మిత్రులకు ఏఐ ట్రైనింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎఫ్ఎండి, ట్యాగ్ డబ్బులు నేరుగా వారి అకౌంట్లకే వచ్చేలా చూడాలని కోరారు. యూనిఫామ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. యాప్ ద్వారా ఎఫ్ఎండి, ట్యాగ్ డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వేతన సమస్య ప్రభుత్వం చేతిలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో పశుమిత్ర వర్కర్స్ యూనియన్ సభ్యులు కొంగరి మంగ, నజియా, కొత్త రజిని, అనూష, మండ్ల చైతన్య, సమ్రీన్, రవళిక, ఝాన్సీ, మనిషా, పూజ, లావణ్య, సునీత పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన అరీబ్ షాహెజాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిద్దిపేటకు చెందిన అరీబ్ షాహెజాన్ తన కుమారుడు మహమ్మద్ ఇఫ్తేకార్‌తో కలిసి సోమవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వారికి పార్టీ కండువా కప్పి కష్టపడి పార్టీ కోసం పని చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. మహమ్మద్ ఇఫ్తేకార్ కేసీఆర్‌తో సన్నిహితంగా ఉంటారన్న సంగతి తెలిసిందే. రానున్న రోజుల్లో తన కుమారునికి మంచి పదవీ బాధ్యత ఇవ్వనున్నట్టు తెలుస్తున్నది. ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్‌కు రక్షాబంధన్, ఉపాధ్యాయ దినోత్సవం, వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

ఐఈఆర్పీలను రెగ్యులరైజ్ చేయాలి

సీఎం కేసీఆర్‌కు టీఎస్‌యూటీఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర శిక్ష ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో నియామకమై 19 ఏండ్లుగా పనిచేస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్ల (ఐఈఆర్పీ)ను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సోమవారం వినతిపత్రం సమర్పించారు. నూతనంగా మంజూరు చేసిన 1,523 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వాటిని డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అయితే 763 మంది ఐఈఆర్పీలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. వారికి అన్ని అర్హతలూ ఉన్నాయని వివరించారు. రాతపరీక్ష ఆధారంగా మెరిట్, రోస్టర్ ప్రాతిపదికన ఎంపిక చేశారని తెలిపారు. మానవతా దృక్పథంతో వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని సూచించారు.

బడా అమెరికన్ కార్ల కంపెనీల్లో సమ్మెకు సన్నద్ధం

97శాతం మంది యునైటెడ్ ఆటో వర్కర్స్ సభ్యుల ఓటు

వాషింగ్టన్ : సెప్టెంబరు 14కల్లా కొత్త కాంట్రాక్టుపై ఒప్పందం కుదరని పక్షంలో అమెరికాకు చెందిన మూడు బడా కార్ల తయారీ సంస్థలకు వ్యతిరేకంగా సమ్మె కార్యాచరణ చేపట్టేందుకు యునైటెడ్ ఆటో వర్కర్స్ (యుఎడబ్ల్యు) సభ్యులు నిర్ణయించారు. జనరల్ మోటార్స్, స్టెలాంటిస్ (పూర్వపు క్రిస్లర్), ఫోర్డ్ కంపెనీల్లో పనిచేసే 97శాతం మంది సభ్యులు సమ్మెలకు, వాకౌట్‌లకు అనుకూలంగా ఓటు వేశారని యూనియన్ ప్రకటించింది. కార్మిక శక్తి అంతా సమైక్యంగా వుందని దీన్ని బట్టి స్పష్టమవుతోందని యుఎడబ్ల్యు అధ్యక్షుడు షాన్ ఫెయిన్ చెప్పారు. కాంట్రాక్టు పొడిగింపులకు యూనియన్ అంగీకరించబోదని ఫెయిన్ స్పష్టం చేశారు. కొత్త కాంట్రాక్టు కావాల్సిందేనన్నారు. ఒక ఒప్పందం కోసం ఒక నమూనాను నిర్ణయించడానికి లక్షిత కంపెనీని యూనియన్ ఎంపిక చేయబోదని చెప్పారు. "మాకు అవసరమైనవన్నీ సాధించడం కూడా మాకు సాధ్యం కాదు." అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఈ కంపెనీలు అంకిత భావంతో తమ డిమాండ్ల పట్ల సీరియస్‌గా ఆలోచించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నాలుగేళ్ల కాలంలో 46శాతం వేతనాలు పెరగాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది. 40గంటల వేతనానికి 32గంటల వారం -పని దినాలుగా వుండాలని, రిటైరైన వారికి పెన్షన్లు, ఆరోగ్య సంరక్షణ వంటి వాటిని నిర్వచించాలని, అలాగే రిటైరైన వారి ప్రయోజనాలు పెంచాలని, ప్లాంట్ మూసివేతలపై సమ్మె చేసే హక్కు కావాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.



ప్రజా సంస్కృతిపై మతోన్మాద దాడిని ఖండించండి

- పీఎన్ఎం సీనియర్ నాయకులు కె.శాంతారావు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ప్రజా సంస్కృతిపై మతోన్మాదం దాడులను నిలువరించాలని పీఎన్ఎం సీనియర్ నాయకులు కె.శాంతారావు అన్నారు. ప్రజానాట్యమండలి నాలుగు రోజుల శిక్షణా తరగతులు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని రాకేష్ మాస్టర్ నిలయంలో సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కె.శాంతారావు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, బాలికలపై హత్యలు, లైంగికదాడులు పెరిగిపోతూ, మానవ సంబంధాలు నశించిపోయాయన్నారు. దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ సంబంధాలు పూర్తిగా ఆర్థిక సంబంధాలుగా మారిపోయాయన్నారు. పాలకులు పేద, దళిత మహిళలపై దాడులను ప్రేరేపించే విధంగా వ్యవహరిస్తూ.. చట్టాలను తుంగలో తొక్కి రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగడుతూ ప్రజా కళాకారులు ప్రత్యమ్నాయ ప్రజాసంస్కృతిని నిర్మించాలని పిలుపునిచ్చారు. పీడిత ప్రజలు సంఘటితమైన ప్రజాస్వామిక హక్కుల కోసం కళారూపాల ద్వారా పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, నాయకులు వేల్పుల వెంకన్న, వినోద్ కుమార్, గడ్డం గణేష్ , దుర్గయ్య లక్ష్మనారాయణ, అంజమ్మ హరిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన షెడ్యూల్ కులాలు..

- వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించాలి : పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి
- పెరటి కోళ్ల పంపిణీ



నవతెలంగాణ-షాబాద్

వెనుకబడిన షెడ్యూల్ కులాల వారు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించి, ఆర్థికంగా ఎదగాలని పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని రేగడి దోస్వాడ గ్రామంలో ఎస్సీలకు వంద యూనిట్ల పెరటి కోళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన షెడ్యూల్ కులాల వారు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. అందులోనే భాగంగా ఎస్సీలకు పెరటి కోళ్లను ఉచితంగా పంపిణీ చేసినట్టు చెప్పారు. రేగడి దోస్వాడ గ్రామాన్ని పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ దత్తత తీసుకుంటుందని తెలిపారు.

ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి సహాయ, సహకారాలు అయినా ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పెరటి కోళ్ల పెంపకంతో పాటు మేకలను ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, వీటిలో సైతం ఎస్సీలను భాగస్వాములను చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ రఘునందన్, అసోసియేట్ అధ్యాపకులు డాక్టర్ ఉదయ్ కుమార్, జంతు ప్రొఫెసర్ డాక్టర్ నర్సింహ, వెటర్నరీ కాలేజ్ న్యూట్రిషన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు గోపాలకృష్ణ, డాక్టర్ సత్యనారాయణ రాజు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ యానిమల్, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కు మార్, రేగడి పశు వైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పశవైద్య సిబ్బంది శ్రీను, సాగర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

'జీ-20' ఎవరికోసం?

సెప్టెంబర్ మొదటి వారంలో రాజధాని ఢిల్లీలో జరిగే జీ-20 దేశాల శిఖరాగ్ర సమావేశాల్లో ప్రపంచ వ్యాప్త ప్రజల ఈతిబాధలపై చర్చించాలన్న పౌర సంస్థల 'విరు-20' పీపుల్స్ సమ్మిట్ డిమాండ్ సహేతుకమైనది. కేవలం మార్కెట్ శక్తుల ప్రయోజనాల కోసమే జీ-

ప్రస్తుతం దేశం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. అసమానతలు పెరుగుతున్నాయి. పేదరికం, నిరుద్యోగం, పారిశ్రామిక మందగమనం, అధిక ధరలూ రాజ్యమేలుతున్నాయి. దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, రైతులు, కార్మికులు, మహిళలపై దాడులు, మతఘర్షణలు, ప్రజాతంత్ర, పౌరహక్కుల హననానికి అడ్డు అదుపు లేదు. పార్టీలకతీతంగా, మేధావులు, పౌరసంస్థలు ఏర్పాటు చేసుకున్న ఇండోర్ మీటింగ్ 'విరు-20' సమ్మిట్. జరగనీకుండా పోలీసులతో అడ్డుకోవడాన్ని బట్టి మోడీ ప్రభుత్వంలో అసమ్మతిపై అసహనం స్థాయిని, నిరంకుశాన్ని, అణచివేత ధోరణిని, ప్రజాస్వామ్య హననాన్ని తెలుపుతుంది.

20 భేటీ అయితే నిష్ప్రయోజనమన్న 'విరు-20' అభిప్రాయం సమర్థనీయమైనది. మోడీ నేతృత్వంలోని రాజ్యం కల్పించిన పలు అవాంతరాలు, నిరంకుశ చర్యల మధ్య 'జీ-20' నెత్తికెత్తుకున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలకు ప్రత్యామ్నాయాలపై చర్చించేందుకు దేశంలోని పలు పౌర, ప్రజాతంత్ర సంస్థలు, మేధావులు మూడు రోజుల పాటు ఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో 'విరు-20' పేరిట సమావేశమయ్యారు. చివరిరోజు ఆదివారం డిక్లరేషన్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఎక్కడోఅక్కడ జీ-20 దేశాల అధినేతలు కూర్చొని చర్చిస్తున్నదంతా ధనిక దేశాల మార్కెట్, ఆర్థిక వ్యవస్థల రాజకీయ ప్రయోజనాల ప్రాతిపదికనే. ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్, ఎడిబి, డబ్ల్యుటిఓ ప్రతిపాదిస్తున్న ఆర్థిక విధానాలను ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా చర్చలు, నిర్ణయాలు జరుగు తున్నాయి. ప్రజలను విస్మరిస్తున్నాయి. జీ-20 దేశాధినేతలు తమ గొంతు వినాలన్నదే ప్రజల కోరిక. వారి ఆకాంక్షను 'విరు-20' సెమినార్ ప్రపంచం ముందుంచింది.




ప్రజల ఎజెండా లేకుండా జీ-20 సదస్సులో చర్చించడమే పెద్ద దగా. పెట్టుబడిదారీ విధానమొక్కటే విశ్వమానవాళికి ఏకైక మార్గమన్న సూత్రాన్ని ఆ విధానంలో తరచు సంభవిస్తున్న సంక్షోభాలు పటాపంచలు చేస్తున్నాయి. 2008 నాటి ఆర్థిక మాంద్యం అప్పటికి తాత్కాలికంగా సమసిపోయిందనిపించినా ఆ ఛాయలు తొలగిపోలేదు సరికదా మరింత విస్తరిస్తున్నాయి. కోవిడ్ విలయంతో పరిస్థితులు తిరోగమనంలో పడ్డాయి. ప్రజల్లో ఆర్థిక, సామాజిక అసమానతలు మరింతగా పురివిప్పాయి. వ్యవసాయం, ఆహారం, జీవనోపాధి, వాతావరణ సమతుల్యత, పర్యావరణం, మానవ హక్కుల ఉల్లంఘనలు సంభవిస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి హాని కలుగుతోంది. ఈ సమస్యలను, సంక్షోభాలను పరిష్కరించడంలో దేశాల ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ప్రజా ఉద్యమాలు, పౌర సమాజ సంస్థలు, మానవ హక్కుల కార్యకర్తలు, అన్ని రకాల ప్రగతిశీల శక్తుల మధ్య పూర్తిస్థాయి ఐక్యత, సంఘీభావం సాధించినప్పుడే ప్రభుత్వాలు దిగొస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజానీకానికి సమ్మిళిత, పారదర్శక న్యాయంతో కూడిన సమానత్వ సాధన లక్ష్యాన్ని విరు-20 తన డిక్లరేషన్‌లో ఆవిష్కరించింది.

జీ-20 సదస్సుకు అధ్యక్షత వహించే భాగ్యం మన దేశానికి దక్కింది ప్రధాని మోడీని చూసేనని బీజేపీ మంత్రులు, ఇతర నాయకులు ఊరూవాడా టముకు వేసుకుంటున్నారు. నిజానికి జీ-20లోని అన్ని దేశాలకు మల్లే భారత్‌కూ అధ్యక్షత అవకాశం వచ్చింది తప్పితే ప్రత్యేకతేమీ లేదు. ప్రస్తుతం దేశం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. అసమానతలు పెరుగుతున్నాయి. పేదరికం, నిరుద్యోగం, పారిశ్రామిక మందగమనం, అధిక ధరలూ రాజ్యమేలుతున్నాయి. దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, రైతులు, కార్మికులు, మహిళలపై దాడులు, మతఘర్షణలు, ప్రజాతంత్ర, పౌరహక్కుల హననానికి అడ్డు అదుపు లేదు. పార్టీలకతీతంగా, మేధావులు, పౌరసంస్థలు ఏర్పాటు చేసుకున్న ఇండోర్ మీటింగ్ 'విరు-20' సమ్మిట్. జరగనీకుండా పోలీసులతో అడ్డుకోవడాన్ని బట్టి మోడీ ప్రభుత్వంలో అసమ్మతిపై అసహనం స్థాయిని, నిరంకుశాన్ని, అణచివేత ధోరణిని, ప్రజాస్వామ్య హననాన్ని తెలుపుతుంది. జీ-20 కోసం ఢిల్లీలో, ఏపీలోని విశాఖపట్నంలో పేదలను ఏ విధంగా దూరంగా తరిమేశారో, ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేశారో చూశాం. ఈ సదస్సు మణిపూర్‌లో జరిపితే మోడీ ప్రభుత్వ అసలు రంగు ప్రపంచానికి తెలిసొచ్చేది. జీ-20 అడ్వర్టయిజ్‌మెంట్ల కోసం మోడీ సర్కారు వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోంది. మోడీ ప్రభుత్వమైనా, ఇతర జీ-20 దేశాధినేతలైనా ప్రజలు ఏం కోరుకుంటున్నారో, వారికేం కావాలో చర్చించి చర్యలు తీసుకున్నప్పుడే జనానికి ప్రయోజనం, లేదంటే ప్రజలకు ఒనగూరేదేమీ ఉండదు.



యూనివర్సిటీల విధ్వంసం


ప్రభాత్ పట్నాయక్

పరిశోధనలకు పడే కళ్లెం సామాజిక శాస్త్రాల దగ్గరే ఆగిపోతుందని అనుకోకూడదు. త్వరలోనే ప్రకృతి శాస్త్రాలలోని పరిశోధనలకూ ఇదే గతి పడుతుంది. హిందూత్వ శక్తులు ప్రచారం చేసే మూఢనమ్మకాలను ఈ రంగాలలో జరిగే శాస్త్ర పరిశోధనలు ప్రశ్నిస్తాయి. అప్పుడు హిందూత్వ శక్తులు జోక్యం చేసుకుని ఆ పరిశోధనలను తిరగరాయాలని ఒత్తిడులు తెస్తాయి. అప్పుడు యూనివర్సిటీల హేతుబద్ధతే అదృశ్యం అయిపోతుంది. ఇక ఆ యూనివర్సిటీలు కోచింగ్ సెంటర్ల స్థాయికి దిగజారుతాయి.

బీజేపీ పాలనకు ప్రజానీకం ముగింపు పలికిన అనంతరం భారతీయ సమాజానికి, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలకు అది కలిగించిన నష్టాన్ని పూడ్చుకునే పని జరుగుతుంది. అయితే రెండు అంశాలలో అది చేస్తున్న విధ్వంసాన్ని పూడ్చడం చాలా కష్టమవుతుంది. మొదటిది: బీజేపీ ప్రభుత్వం ధ్వంసం చేస్తున్న పురాతన, చారిత్రిక కట్టడాలను తిరిగి నిర్మించుకోవడం. ఈ విధ్వంసం బాబ్రీ మసీద్ కూల్చివేతతో మొదలైంది, కేవలం రెండు మతాల ప్రజల నడుమ విద్వేషపూరిత వాతావరణాన్ని సృష్టించడం ఒక్కటే కాదది. 400 సంవత్సరాలకు పైబడిన చరిత్ర ఉన్న ఆ పురాతన కట్టడాన్ని ఏమాత్రం నాగరికత ఉన్న వారైనా ఆ విధమైన వినాశనానికి పూనుకోరు. కనీసం ప్రజల పట్ల ఏ పాటి గౌరవ మర్యాదలున్నా ఆ విధమైన వినాశనానికి సిద్ధపడరు. ఈ విధ్వంస ధోరణి ఆ తర్వాత కూడా కొనసాగుతోంది. పార్లమెంటు భవనానికి పక్కనే మరొక నిర్మాణాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఎంతో శ్రద్ధతో రూపొందించిన పాత లే-ఔట్‌కు లోబడి వ్యవహరించాలన్న కనీసమైన బాధ్యతకూ డా ఈ ప్రభుత్వానికి లేదు (ఆ లే-ఔట్‌ను పాత వలస పాలకులు రూపొందించారని, దానిని ఖాతరు చేయ నవసరం లేదని చెప్పడం ఎంతమాత్రమూ సమర్థనీయం కాదు.)

దేశంలో పేదరికం అంతకు ముందుకాలంలో కన్నా బీజేపీ పాలనా కాలంలో పెరిగిందంటూ ఎవరైనా ఒక పరిశోధనాపత్రం సమర్పిస్తే దానిని రాసిన వ్యక్తికీ ఇదే గతి పడుతుందన్నమాట. గణాంకాల ఆధారంగా ఒకానొక పత్రం గనుక వ్యవసాయ సంక్షోభం కొనసాగుతున్న ఫలితంగా గ్రామీణ తలసరి ఆదాయం అంతకు మునుపటి కన్నా బీజేపీ పాలనాకాలంలో తగ్గిపోయిందని నిర్ధారిస్తే, దానిని అధికారులు ఆదేశించిన విధంగా మార్పులు చేయవలసిందే అన్నమాట. ఇటువంటి నేపథ్యంలో పరిశోధన అంటే బీజేపీ ప్రభుత్వం ప్రచారం చేసుకునే కరత్రాలను రూపొందించడమే అవుతుంది.

ఇక రెండవ అంశం: దేశంలోని యూనివర్సిటీలను బీజేపీ ప్రభుత్వం భారీ ఎత్తున ధ్వంసం చేస్తోంది. వాటి వ్యవస్థలను విధ్వంసం చేశాక కలిగే నష్టాన్ని పూడ్చడం అంత తేలికైన విషయం ఏమీ కాదు. యూనివర్సిటీలు అంటే కొన్ని భవనాల సముదాయం మాత్రమే కాదు. అక్కడ కేవలం పాఠాలను బోధించడం మాత్రమే జరుగుతుంది అనుకోరాదు. ఏ కోచింగ్ సెంటర్‌లోనైనా పాఠాలను బోధించవచ్చు. యూనివర్సిటీ అంటే అక్కడ ఆలోచనకు విలువ ఉండాలి. అలా ఆలోచనకు విలువనిచ్చే శీలవంతమైన వాతావరణాన్ని రూపొందించాలి. అలా చేయడానికి కొంత సమయం పడుతుంది. మూడవ ప్రపంచ దేశాలలో ఆ విధమైన వాతావరణాన్ని సృష్టించడం చాలా కష్టం. అయితే ఆ విధమైన వాతావరణం ఉన్న కొద్ది కేంద్రాలనైనా భారతదేశం రూపొందించుకోగలిగింది. ఇది గొప్ప విషయం. దీనికి దోహదం చేసిన అంశాలలో మన దేశం పెద్దదిగా ఉండడం ఒక కారణం. మన ఇరుగు పొరుగు దేశాల యూనివర్సిటీలలోని మేధావులు తమ తమ దేశాలలో విద్యావిషయికంగా ఒక సక్రమమైన వాతావరణాన్ని నిర్మించుకునేందుకు తగిన వనరులు లేవని వాపోతూంటారు. అదొక్కటే కాదు. మన భారతీయ సమాజంలో లోతైన, గంభీరమైన ఆలోచనల పట్ల అందరికీ గౌరవం ఉంది. ఆ విధమైన ఆలోచనలతో వారు ఏకీభవించకపోయినా, వాటిని గౌరవించే సాంప్రదాయం ఉంది.

ఫాసిస్టు స్వభావంతో ఉండే సంస్థలకు స్వయంగా అటువంటి గంభీరమైన ఆలోచనలు అంటూ ఏమీ ఉండవు. అంతేగాదు, అటువంటి ఆలోచనల పట్ల వాటికి ఏమాత్రమూ గౌరవం ఉండదు కూడా. దేశంలో ఉన్న కొద్దిపాటి గంభీరమైన మేధో కేంద్రాలను అన్నింటినీ ఎలాగైనా నాశనం చేయడానికి ఒక పద్ధతి ప్రకారం మొండిగా సాగుతోంది. యూనివర్సిటీలపై బీజేపీ ప్రభుత్వం సాగిస్తున్న ఈ దాడి వలన దేశానికి ఎనలేని నష్టం కలుగుతుంది.

మొదట్లో ప్రభుత్వ యూనివర్సిటీలతో మొదలైన ఈ దాడి ఇప్పుడు ప్రయివేటు యూనివర్సిటీలకు సైతం పాకింది. ప్రపంచంలోని అత్యుత్తమ డిగ్రీ కోర్సులను బోధించే ఢిల్లీ యూనివర్సిటీ, సామాజిక శాస్త్రాలలో తమ వద్ద జరిగే చర్చలతో సామ్రాజ్యవాద దేశాలకు విద్యా రంగంలో గల ఆధిపత్యాన్ని సవాలు చేయగలిగిన జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, రవీంద్రనాథ్ టాగోర్ దృక్పథంతో రూపొందిన విశ్వభారతి యూనివర్సిటీ- ఇవన్నీ ఇప్పుడు తమ గత వైభవాన్ని కోల్పోయి శిథిలాలుగా మిగిలాయి. ఆర్‌ఎస్‌ఎస్‌కు సంపూర్ణ విధేయతను కలిగివుండడమే ప్రధాన అర్హతగా ఉన్న వ్యక్తులను వీటికి ఉప కులపతులుగా నియమించింది బీజేపీ ప్రభుత్వం. యూనివర్సిటీలను తమ "స్వాధీనంలోకి" తెచ్చుకునే లక్ష్యంతో తగిన విద్యార్హతలుగాని ప్రమాణాలుగాని లేనివారిని బోధనా సిబ్బందిగా అడ్డగోలు నియామకాల ద్వారా నింపివేసింది. విద్యార్థులను కూడా ఆ విధమైన కొలబద్దల ఆధారంగానే తీసుకుంది. యూనివర్సిటీలలో ఉండే వివిధ అకడమిక్ సంస్థలను, తనకు లొంగివుండే వారితో నింపివేసింది. డీన్‌లుగా, చైర్‌పర్సన్‌లుగా ఉండే తన బంటుల పదవీకాల పరిమితులు అయిపోయినా, వారినే కొనసాగిస్తోంది. ఈ చర్యలతో యూనిర్సిటీలలో ఉండే చైతన్యశీలమైన ప్రజాస్వామిక వాతావరణం, విలువలు నాశనమయ్యాయి. తనకు అనుయాయులుగా వ్యవహరించే గూండాలను దింపి తమను వ్యతిరేకించేవారిని భయభ్రాంతులకు గురిచేసింది. అంతేకాదు. ఒకప్పుడు ఉన్నత విద్యా, బోధనా ప్రమాణాలకు పేరుపొందిన ఈ ప్రతిష్టాత్మక విద్యాకేంద్రాలలోని విద్యా ప్రమాణాలను కూడా నీరుగార్చింది. ఇవన్నీ చాలవన్నట్టు ఈ యూనివర్సిటీలకు నిధుల కొరతను కూడా కలిగించింది.

ఇప్పుడు ఈ తరహా దాడి ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు కూడా వ్యాపించింది. ప్రభుత్వరంగ యూనివర్సిటీలు బలహీనపడుతున్న కాలంలో ఈ ప్రయివేటు యూనివర్సిటీలు ఏర్పడ్డాయి. అశోకా యూనివర్సిటీలో జరిగింది చూస్తే అటువంటిది ఇంకెక్కడా జరిగివుండదని అనిపిస్తుంది. ఆ యూనివర్సిటీలోని ఒక అధ్యాపకుడు ఒక అకడమిక్ పేపర్‌ను రూపొందించాడు. సేకరించిన గణాంకాలను చాలా శ్రద్ధగా విశ్లేషించి, దాని ఆధారంగా రూపొందించిన పత్రం అది. 2019 పార్లమెంట్ ఎన్నికలలో కొన్ని నియోజకవర్గాలలో ఎన్నికల ఫలితాలను తారుమారు చేసినట్టు ఆ పత్రం నిర్ధారించింది. ఈ మాదిరి పరిశోధనా పత్రాలు యూనివర్సిటీలలోనే తయారు కావాలి. కాని బీజేపీకి చెందిన సోషల్ మీడియా మూకలు ఆ అధ్యాపకుడిపై ఒక్కపెట్టున విరుచుకుపడ్డాయి. అదే సమయంలో ఆ యూనివర్సిటీ యాజమాన్యం ఆ పరిశోధనా పత్రంతో తనకేమీ సంబంధం లేదంటూ ప్రకటించింది. యూనివర్సిటీకి విరాళాలు ఇచ్చే వారితో ప్రధానంగా ఏర్పడిన యూనివర్సిటీ గవర్నింగ్ బాడీ ఈ విద్యాపరమైన పరిశోధనా పత్రాన్ని చర్చించి దానిలో కొన్ని మార్పులను కూడా సూచించింది. నిజానికి గవర్నింగ్ బాడీ పని కాదది. ఈ పరిణామాల అనంతరం ఆ అధ్యాపకుడు తన రాజీనామాను సమర్పించాడు. అయితే యూనివర్సిటీ ఈ విషయంలో వ్యవహరించిన తీరు పట్ల అతను పని చేసిన విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతేగాక, అతడిని తిరిగి విధులలోకి తీసుకోకపోతే నిరసనలకు దిగవలసి వస్తుందంటూ హెచ్చరించింది.

ప్రయివేటు యూనివర్సిటీల గవర్నింగ్ బాడీ అంటే దానిలో కొంతమంది వ్యాపారవేత్తలు దాతల పేరుతో ఉంటారు. అటువంటి గుంపు ఒక అకడెమిక్ పేపర్ మీద తీర్పు చెప్పడానికి తయారవడం అనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ విషయం అశోకా యూనివర్సిటీ అధికారులకు గాని, ఆ గవర్నింగ్ బాడీ సభ్యులకు గాని తెలియనిదేమీ కాదు. కాని వాళ్ళకి బీజేపీ ప్రభుత్వం అంటే ఉన్న భయం వల్ల వారంతా ఆవిధంగా ప్రవర్తించారు. తనపై ఏ విమర్శ చేసినా అలా చేసినవారిపట్ల శత్రుపూరితంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అది కేవలం ఒక విద్యా విషయిక పత్రం రూపంలో వచ్చినా సరే దానిని సహించదు. ఆ సంగతినే ఆ యూనివర్సిటీ అధికారుల ద్వారా, గవర్నింగ్ బాడీ ద్వారా యూనివర్సిటీ మొత్తానికి తెలియజెప్పింది బీజేపీ.

ఒక యూనివర్సిటీగా తనను పరిగణించాలనుకునే ఏ సంస్థా ఇటువంటి పరిస్థితులను సహించదు. దేశంలో పేదరికం అంతకు ముందుకాలంలో కన్నా బీజేపీ పాలనా కాలంలో పెరిగిందంటూ ఎవరైనా ఒక పరిశోధనాపత్రం సమర్పిస్తే దానిని రాసిన వ్యక్తికీ ఇదే గతి పడుతుందన్నమాట. గణాంకాల ఆధారంగా ఒకానొక పత్రం గనుక వ్యవసాయ సంక్షోభం కొనసాగుతున్న ఫలితంగా గ్రామీణ తలసరి ఆదాయం అంతకు మునుపటి కన్నా బీజేపీ పాలనాకాలంలో తగ్గిపోయిందని నిర్ధారిస్తే, దానిని అధికారులు ఆదేశించిన విధంగా మార్పులు చేయవలసిందే అన్నమాట. ఇటువంటి నేపథ్యంలో పరిశోధన అంటే బీజేపీ ప్రభుత్వం ప్రచారం చేసుకునే కరత్రాలను రూపొందించడమే అవుతుంది. యూనివర్సిటీలలో బోధన అనేది ఎప్పటికప్పుడు అక్కడ జరిగే పరిశోధనల ప్రాతిపదికన తన ప్రమాణాలను పెంచుకుంటూ పోతుంది. మరి ఆ పరిశోధనే నిలిచిపోతే బోధన కూడా దారీ తెన్నూ లేకుండా అయిపోతుంది. అంటే ఆ యూనివర్సిటీ చచ్చిపోయినట్టే లెక్క.

ఈ నిర్ధారణ మరీ అతిగా ఉందని కొందరు అనుకోవచ్చు. ప్రతీ ప్రయివేటు యూనివర్సిటీలోనూ అధికారులు, విరాళాలిచ్చే దాతలు ఆ యూనివర్సిటీ విద్యా వాతావరణం మీద చాలా బలమైన ప్రభావాన్ని చూపించడం సహజమేనని వారు చెప్పవచ్చు. ఉత్తర అమెరికా ఖండంలోని యూనివర్సిటీలలో వాళ్ళు అటువంటి బలమైన ప్రభావాన్ని చూపించడం, అక్కడ నియామకాలను నియంత్రించడం పరిపాటి. పాతరోజుల్లో ఉత్తర అమెరికా యూనివర్సిటీలు విద్యావేత్తలైన యూదులపట్ల ప్రతికూల వైఖరిని, వివక్షతను పాటించారు. ఇప్పటికాలంలో పాలస్తీనా పోరాటం పట్ల సానుభూతి ప్రదర్శించేవారి పట్ల అటువంటి వైఖరినే అవలంబిస్తున్నారు. ఇక మార్క్సిస్టుల పట్ల ఆ యూనివర్సిటీలు ప్రదర్శించే వివక్షత సంగతి చెప్పనక్కరలేదు. పాల్ ఎం స్వీజీ (ప్రముఖ మార్క్సిస్టు రాజకీయ, ఆర్థికవేత్త) గౌరవ ప్రొఫెసర్‌గా వ్యవహరించమని కోరుతూ చాలా యూనివర్సిటీల నుండి వచ్చే ఆహ్వానాలను తిరస్కరించవలసి వచ్చింది. ఆయా యూనివర్సిటీలలో బోధన నిమిత్తం తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన మార్క్సిస్టు పరిశోధకులను తొలగించేందుకు అతని పర్యటనలను ఒక సందర్భంగా ఆ యూనివర్సిటీల యాజమాన్యాలు ఉపయోగించుకోవడమే అతను ఆహ్వానాలను తిరస్కరించడానికి కారణం.

అయితే, విదేశీ ప్రయివేటు యూనివర్సిటీలలో అధికారులుగాని, విరాళాలిచ్చే పారిశ్రామికవేత్తలు గాని ప్రదర్శించే వివక్షత, కక్ష సాధింపులకు, ఇక్కడ ప్రస్తుతం భారతదేశంలో యూనివర్సిటీలలో సాగుతున్నదానికి రెండు మౌలికమైన తేడాలు ఉన్నాయి. మొదటిది: అక్కడ జరిగే అణచివేతల వెనుక ప్రభుత్వం జోక్యం కనిపించదు. అక్కడ దాతలకుండే పక్షపాత ధోరణి కాని, వారు పాలక ప్రభుత్వం పట్ల సానుకూల వైఖరి తీసుకోవడం కాని వారి చర్యలకు దోహదం చేసివుండవచ్చు. కాని ప్రత్యక్ష రాజకీయ జోక్యం, బ్లాక్ మెయిలింగ్ వంటివి ఉండవు. ఇక రెండవది: విదేశీ ప్రయివేటు యూనివర్సిటీలలో గవర్నింగ్ బాడీలు గాని, అధికారులు గాని అక్కడ విద్యా విషయికంగా రూపొందిన పరిశోధనా పత్రాల విషయంలో జోక్యం కలిగించుకోవడం చాలా అరుదు. అన్ని పరిశోధనాపత్రాలనూ ఆ పరిశోధకులకు మార్గదర్శకులుగా వ్యవహరించే ప్రొఫెసర్లు స్వతంత్రంగా, ఎటువంటి ఒత్తిడులూ లేకుండా పరిశీలించి చూస్తారు. ఆ పత్రాలలో ఉండే విషయాన్ని మార్చివేయాలన్న వత్తిడ, జోక్యం బైటనుండి ఉండవు. కాని ఇక్కడ అశోకా యూనివర్సిటీలో జరిగింది మాత్రం చాలా అసాధారణమైన విషయం. ఒక ఫాసిస్టు రాజ్యం విమర్శను ఏమాత్రమూ సహించలేకపోవడం, ఆ విమర్శ పూర్తిగా విద్యావిషయికమైనదైనా, దానిని అణచివేయాలనుకోవడం, ఆ విమర్శలు వెలుగులోకి రాకుండా కప్పిపుచ్చడానికి పూనుకోవడం ఇక్కడ కనిపిస్తోంది.

కాని, అటువంటి ధోరణి ఫలితంగా సామాజిక శాస్త్రాలలో ఏ విధమైన పరిశోధనలూ జరిగేందుకు అవకాశమే లేకుండా పోతుంది. సామాజిక శాస్త్రాలు ప్రధానంగా సమాజంతో, అందులో జరిగే పరిణామాలతో ముడిపడి ఉంటాయి. ఆ పరిణామాలు ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలతోను, ప్రభుత్వం చేపట్టే చర్యలతోను ముడిపడి ఉంటాయి. వాటన్నింటినీ అధ్యయనం చేయకుండా వాటి ఫలితాలను వాస్తవిక దృష్టితో చూడకుండా, ఒక పరిశోధకుడు తన శోధనను ఏవిధంగా సాగించగలుగుతాడు?

పరిశోధనలకు పడే కళ్ళెం సామాజిక శాస్త్రాల దగ్గరే ఆగిపోతుందని అనుకోకూడదు. త్వరలోనే ప్రకృతి శాస్త్రాలలోని పరిశోధనలకూ ఇదే గతి పడుతుంది. హిందూత్వ శక్తులు ప్రచారం చేసే మూఢనమ్మకాలను ఈ రంగాలలో జరిగే శాస్త్ర పరిశోధనలు ప్రశ్నిస్తాయి. అప్పుడు హిందూత్వ శక్తులు జోక్యం చేసుకుని ఆ పరిశోధనలను తిరగరాయాలని ఒత్తిడులు తెస్తాయి. అప్పుడు యూనివర్సిటీల హేతుబద్ధతే అదృశ్యం అయిపోతుంది. ఇక ఆ యూనివర్సిటీలు కోచింగ్ సెంటర్ల స్థాయికి దిగజారుతాయి. మోడీ ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్ గురించి గొప్పలు చెప్పుకుంటూ ఉంటుంది. ఆత్మనిర్భరత అంటే స్వావలంబన అని అర్థం. ఒక దేశంలోని యూనివర్సిటీలను ధ్వంసం చేసిన తర్వాత ఇక ఆ దేశం ఆత్మనిర్భరత ఏ విధంగా సాధించగలుగుతుంది?

(స్వేచ్ఛానుసరణ)

రిపోర్టర్స్ డైరీ

డిస్‌క్వాలిఫై...

'నీతిగా, నిజాయితీగా కష్టపడి పని చేసేటోడికి ఇప్పుడు విలువ లేదు. ఒంటికి మట్టిఅంటకుండా సుఖంగా కూర్చుని... సోషల్ మీడియాలో హల్‌చల్ చేసేవాడివే రోజులు...' టిక్కెట్ మీద గంపెడాశలు పెట్టుకుని, అది రాక పోవటంతో నిర్లిప్తతతో అధికార పార్టీకి చెందిన ఓ లీడరు ఇటీవల అన్న మాటలివి. నిజమే మరి... ఎమ్మెల్యే అంటే మందీ, మార్బలం, పెద్ద పెద్ద కార్లు, అంతకు మించిన హంగామా...వెనుకో పది కార్లు, ముందో పది కార్లు ఉండాల్సిందే. అలా ఉంటేనే... ఆయనకు ఎమ్మెల్యేగా గుర్తింపు దక్కుతున్న రోజులివి. గతంలో ఎలాంటి ఆర్భాటాల్లే కుండా సాదాసీదాగా సచివాలయానికి వచ్చిన సున్నం రాజయ్యను అక్కడి ప్రధాన ద్వారం వద్దే ఆపేసిన ఘటన మనకు ఇంకా గుర్తేఉంది. ఇదే రకంగా తనపని తాను చేసుకుపోతూ... అట్టహాసాలు, ఆర్భాటాలకు దూరంగా ఉన్న తనకు మాత్రం ఎన్నో ఏండ్ల నుంచి అన్యాయం జరుగుతున్న దంటూ వాపోయారు టిక్కెట్ దక్కని ఆ పెద్ద మనిషి. కర్ర ఉన్నోడిదే బర్రెన్నట్టు...డబ్బులు, ఆస్తులు, అంతస్తులు చూసి గానీ పార్టీలో పదవులివ్వటం లేదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని గులాబీ పార్టీలోని కొందరు అగ్రనేతల వద్ద ప్రస్తావిస్తే... 'మీరు మంచోళ్ళు ...మచ్చలేనోళ్లు.. మీ గురించి అంతా మాకు తెలుసు. కానీ ఇప్పుడు మీలాంటి వారు ఎన్నికల్లో రాణించలేరు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సృష్టించాలి. తిమ్మిని బొమ్మిని చేయాలి. దూకుడుగా వ్యవహరిస్తూ నోటి మాటలతో ఎదుటి పార్టీ వాడి నోర్మూయించాలి. అవన్నీ మీకు చేతగాదు సార్...అందుకే ప్రస్తుత రాజకీయాల్లో మీరు డిస్‌క్వాలిఫై అవుతారు...' అంటూ సర్ది చెప్పారని సదరు నేత నిరుత్సాహంతో కూడిన నిర్వేదాన్ని వ్యక్తం చేశారు. నిజమే మరి...గతంలో ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి రాజకీయాల్లోకి వచ్చేవారు. ఇప్పుడు వ్యాపారవేత్తలు, పరిశ్రమాధిపతులు ఆ రంగంలోకి చొరబడ్డ తర్వాత ఎన్నికలు, ఓట్లు సరుకు మాదిరిగా మారిపోయాయి.అదే అసలు సమస్య.


- బి.వి.యన్.పద్మరాజు

ఆహా..ఎంత చైతన్యం...

మన దేశంలో డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, మేధావులకు కొదవ లేదు. అనేక రంగాల్లో భారతీయులు మన జాతీయజెండాను ప్రపంచ వేదికల మీద రెపరెపలాడించారు. అయితే ఇటీవల దేశభక్తి ఒక్కోసారి వక్రీకరించబడుతూ మనల్ని ఆలోచనలో పడేస్తోంది. ఇండియాలో పుట్టి... ఇక్కడే పెరిగి, ఇక్కడి వనరుల ద్వారా ఉన్నత విద్యనభ్యసించి విదేశాల్లో సెటిలైన వారి మైండ్‌సెట్ కొన్ని సందర్భాల్లో వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉండటం విడ్డూరంగా ఉండటం ఆందోళనకరం. ఇటీవల సీఎం కేసీఆర్... జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై కొన్ని కామెంట్లు చేశారు. తమ ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రాసే పత్రికలు, అందులో పని చేస్తున్న పాత్రికేయులకు ఇండ్లను ఇవ్వబోమంటూ ఆయన తేల్చి చెప్పారు. ఆ సందర్భంగా ఓ ఎన్ఆర్ఐ ఫోన్‌లో మాట్లాడుతూ...'ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను, వనరులను సదరు ప్రభుత్వాధినేత ఏమైనా చేసుకోవచ్చు. అది ఆయనిష్టం. ఆ కోణంలోనే కేసీఆర్ మాట్లాడి ఉండొచ్చు...' అంటూ కామెంట్ చేశారు. దానికి ప్రతిగా... 'అయితే కేంద్రంలో ప్రధాని మోడీ కూడా ప్రభుత్వ ఆస్తులను, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్నారు. మీరు చెప్పిన కోణంలో అది కూడా కరెక్టేనా...?' అంటే... 'అవును... ప్రధాని కూడా దేశాన్ని ఏమైనా చేసుకోవచ్చు...' అనే రీతిలో మన వీర ఎన్ఆర్ఐ జవాబిచ్చారు. ఆహా...విదేశీ గడ్డపై డాలర్లకు డాలర్లు సంపాదిస్తూ, విలాసంగా గడుపుతున్నారంటే ఏమో అనుకున్నా... ఇదన్నమాట మీ చైతన్యం.. మీ అవగాహన... అనుకోవటం నా వంతైంది.


-కేఎన్ హరి

'మరణశయ్యపై అమ్మ భాష'


ఎల్. అపర్ణ
9705493054

భాష మానవ సంస్కృతి, నాగరికతలకు ప్రతిరూపం. భాష మానవులకు ఉండే ప్రత్యేక లక్షణం. ఇది భావ వాహిక, దీనిని మనం ఆలోచించటానికి, సమస్యలు పరిష్కరించటానికి, ఆడుకోవడానికి, కలలు కనడానికి, వ్యాఖ్యానించ టానికి, ఉద్వేగాల వ్యక్తీకరణకు, సమాచారం పంచుకోవటానికి ఉపయోగించు కుంటాం. పిల్లలందరూ నాలుగేండ్ల వయస్సు నాటికే భాష విషయక పరిణతిపొంది ఉంటారు.పిల్లలు సహజంగా భాషా సామర్థ్యాలతో జనించినప్పటికీ, ఆయా భాషలకు వాటి సామాజిక నేపథ్యంలోనే సంపాదిస్తారు. సమాజం లేకుండా భాషలేదు, సమాజం మారితే భాష కూడా మారుతుంది. ఆంధ్రదేశం అపారమైన సహజ, మానవ వనరులు కలిగిన ప్రాంతం. దాదాపు మూడువేల సంవత్సరాల లిపి, భాష, శాసనాలు, చారిత్రిక, సాంస్కృతిక వికాసం. అందుకే దేశ భాషలందు తెలుగు లెస్స అని మన పండితులు ఆనాడే చెప్పారు. ఇంతటి గొప్ప బాష సంస్కృతి, సాహిత్యం మొత్తంగా తెలుగు సంస్కృతి నేడు మరణశయ్యపై ఉందంటే బాధగా ఉంది. ఈ పరిస్థితి దాపురించటానికి గల కారణాలు చారిత్రక దృక్పథంతో చూడాల్సి ఉంటుంది.

పూర్వం ఆనాడు గురుకులాశ్రమాలు విలువైన విద్యనందించాయి. నలందా, తక్షశిలా లాంటి విశ్వ విద్యాల యాలు ఆ సమాజానికి అవసరమైన మంచి విద్యను అందించాయి. విదేశీ యాత్రికుడు (హ్యూయన్ త్సాంగ్) కొన్ని సంవత్సరాలు ఇక్కడే ఉండి, విజ్ఞానాన్ని సంపాదించుకున్నారు. ఎంతోమంది విదేశీ విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించారు. ఆనాటి రాచరిక వ్యవస్థ అన్ని సౌకర్యాలు సమకూర్చింది. మహమ్మదీయుల పాలనలో కూడా కొద్ది మార్పులతో ఇదే విధానం కొనసాగింది. విద్య ఇంత ఉన్నత స్థానంలో ఉండటానికి కారణం మన దేశంలో విద్యను మాతృభాషలో బోధించటమే. బ్రిటిష్‌వారి రాకతో సామ్రాజ్యవాదం అడుగుపడింది. ఇది వలసపాలన, పాత వ్యవస్థను నాశనం చేసింది. విద్యా వ్యవస్థను ప్రక్షాళనం చేయటానికి, విద్యను విలువలేని సరుకుగా మార్చటానికి వారికి అవసరమైన గుమస్తాలు తయారు చేయటానికి, నూతన విద్యావ్యవస్థ మెకాలేను ప్రవేశపెట్టింది. మెకాలే ఇక్కడి విద్యావ్యవస్థను, అందులోని నైతికత విలువలు చూసి ఆశ్చర్యపోయి ఇక్కడి విద్యా వ్యవస్థను, సంస్కృతిని, భాషను ధ్వంసం చేయకుండా ఏమి సాధించలేమనే విషయాన్ని గ్రహించాడు. మెల్లగా ధన సంపాదనే మార్గంగా, ఏ నైతిక విలువలకు స్థానం లేకుండా, భారతీయ సంస్కృతీ, నాగరికతలను ఫణంగా పెట్టి ఆంగ్ల మాధ్య మాన్ని ప్రవేశపెట్టాడు. ఇందుకు సాక్ష్యం మెకాలే. 2 ఫిబ్రవరి 1835న బ్రిటిషు పార్లమెంటుకు రాసి పంపిన లేఖలోని సారాంశం ఇది... "భారతదేశంలో తూర్పు-పడమరల ప్రయాణించాను. నాకెక్కడ ఒక దొంగగాని, ఒక భిక్షువుగాని కనిపించలేదు. అపారమైన సంపద కలిగి ఉన్న భారతదేశం. వీరికున్న నైతిక విలువలే వారికున్న బలమైన శక్తి, దీన్ని బట్టి నేను ఏమనుకొంటున్నాను అంటే...ఈ దేశాన్ని మనం ఎన్నడూ జయించలేం. ఈ దేశానికి వెన్నెముకలా నిలిచినటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ



సంపదను, ప్రాచీన విద్యావిధానాన్ని మరిపించే దాని స్థానంలో ఇంగ్లీషు ఎంత ఉన్నతమైనదని, భారతీయులు ఆలోచించేలా వారి ఆత్మస్థైర్యాన్ని కోల్పోయేలా, వారి సహజ సంస్కృతుల స్థానంలో మనమనుకొన్న వాటిని ప్రవేశపెట్టినప్పుడు మాత్రమే మనం ఈ దేశాన్ని పూర్తిగా జయించగలం" అని పైవిధంగా 1835లో సాక్ష్యాత్తు లార్డ్ మెకాలే బ్రిటిష్/ పార్లమెంటుకు పంపిన లేఖ పేర్కొన్నాడు.

స్వాతంత్ర్యానంతరం ఇప్పటికి మెకాలే విద్యావిధానమే అమల్లో ఉంది. ఆంగ్ల మాధ్యమం, ఇంగ్లీషు భాష సునామీలా మనదేశంపై విరుచుకు పడ్డాయి. 1991లో నూతన ఆర్థిక విధానాలు దీనికి పూర్తిగా ఊతమిచ్చాయి. దీనికి కారణం సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణ. ఇవ్వాళ మంచి ఇంగ్లీషు ఎవ్వరికి రాదంటే ఆశ్చర్యపడ నవసరం లేదు. 1947కి ముందు మనం నేరుగా ఇంగ్లీషు వారినుంచి నేర్చుకొనేవారం. కాని ఇవ్వాళ ఇంగ్లీషు రాని వారి నుంచి ఇంగ్లీషు నేర్చుకుంటున్నాం. మాతృభాషలో విద్యాబోధన పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించి, వికాసానికి తోడ్పడుతుంది. మాతృభాషలో ప్రావీణ్యం లేకుండా, మాతృభాష రాకుండా ఏ విద్యార్థి అయినా సర్వముఖ వికాసం చెందటం కానిపని. మాతృభాషలకు దూరమై చదివే తరాలలోంచి తాత్వికులు, రచయితలు, మంచి నాయకులుగా వచ్చే అవకాశం లేదు. అభివృద్ధి చెందాయని చెప్పబడే దేశాలు తమ మాతృభాషలను వదులుకొని ఇంగ్లీషును కౌగిలించుకొన్నవి కాదు. మాతృభాషా, సంస్కృతులను వదులుకొన్న ఏ జాతికి మోక్షం లేదు. మాతృభాష రాకుండా ఎంత విద్యా వంతుడైనా సరే నిరక్షరాస్యుడే. ఇతర భాషలు బాగా రావాలంటే మాతృభాష బాగా రావటం శాస్త్రీయం. ఇంకా అమ్మభాష ప్రాధాన్యత చెప్పుకోవాలంటే మానవ సమాజ వికాసంలో మాతృభాష ఎడల శాస్త్రీయ వైఖరి, అవగాహన లేకపోయినట్లయితే మనం సుడిగుండంలో పడిపోతాం. అందుకే కార్పొరేట్ ఆంగ్లమాధ్యమాన్ని అర్థం చేసుకొని, హేతుబద్ధమైన చారిత్రక పునాదిపై నిలబడి ఆలోచించాలి. లేదంటే మంచి వ్యక్తిత్వం గల నాణ్యమైన భావితరం మనకు అందదు. ఇది భవిష్యత్ తరాలకు తీరని నష్టాన్ని మిగిలిస్తుంది.

పిల్లల్లో విషయ పరిజ్ఞానానికి ఇంటి భాష కీలకమైంది. పిల్లల్లో పుట్టుకతోనే సహజమైన మాతృభాష అభ్యాసన కలిగి ఉంటారు. వాస్తవం ఇది. కాగా విద్యార్థులు, తల్లిదండ్రులు తెలుగుభాష పట్ల మొగ్గుచూపక పోవడానికి కారణాలేమిటో మనం పరిశీలించాలి. విదేశీ సామ్రాజ్యవాద సంస్థలకు చౌకగా కూలీలను సమకూర్చే ఇన్ఫోసిస్, సత్యం, విప్రో లాంటి సంస్థల్లో ఎక్కువైంది. ఈ సంస్థలు చేస్తున్న ఊడిగం అమెరికా, యూరప్ దేశాల సంస్థ లకు కాబట్టి ఆంగ్లభాషలో ప్రావీణ్యం ఉన్నవారికే ఉద్యోగాలున్నాయి. తద్వారా జ్ఞాన సముపార్జన కన్నా కంప్యూటర్ విద్యా, కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం ఏర్పడింది. భారతీయ యువత ఆంగ్లబాబులుగా, డాలర్ బాబులుగా మారి విదేశీ దేశాలకు ఊడిగం చేయటానికి తహతహలాడుతున్నారు. తద్వారా పరోక్షంగా మాతృదేశానికి ద్రోహం చేస్తు న్నారు. మరోవైపు యూరప్, అమెరికా దేశాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం కారణంగా సాఫ్ట్‌వేర్‌రంగం కుప్ప కూలటంతో డాలర్స్ డ్రీమ్స్ చెదిరిపోయి తీవ్రమైన నిరాశా నిస్పృహలకు గురై ఆత్మహత్యలకు పాల్పడి జీవితాన్ని ముగిస్తున్నారు.

భాషా అభిమానులు ప్రజలు తల్లిభాషను అధికార భాషగా తన దేశభాషను జాతీయ భాషగా ఉండాలని కోరుకోవాలి. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం ఉన్న అన్ని దేశాల్లో, రాష్ట్రాల్లో ఇదే పద్ధతి అమల్లో ఉన్న విషయం గమనించాలి. మొత్తం విద్యా వ్యవస్థ వారి వారి మాతృభాషలలో జరగాలి. ఇందుకు మొత్తం సమస్త జ్ఞాన సంపదను, దేశీయ, ప్రాంతీయ భాషల్లో తర్జుమా కావాలి. ప్రాంతీయ భాషలలో చదువుకొన్నవారికి మెండుగా ఉపాధి అవకాశాలు లభించే వ్యవస్థ నిర్మాణం జరగాలి. తక్షణ కర్తవ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. అసలు ప్రభుత్వ, ప్రయివేటు అనే రెండు రకాల విద్యా వ్యవస్థలు, మీడియంలు లేకుండా ప్రజలందరికి ఒకే రకమైన విద్యను నెల కొల్పాలి. డాక్టర్ డి.ఎస్.కొఠారి చెప్పిన (కొఠారి కమిషన్ 1964-1966, సిఫార్సులు) "కామన్ స్కూల్" విధానంలో నైబర్ హుడ్ పాఠశాలల్లో దేశ ప్రధాని మొదలు ముఖ్యమంత్రి, టీచర్లు, రిక్షాకార్మికుల వరకు తమ పిల్లలందరినీ అవాస ప్రాంతాల్లోని పాఠశాలల్లో చదివించగలిగితే నెహ్రూజీ కలలు కన్నా నిజమైన దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మించబడుతుంది. అంతేకాక, మొత్తం దేశీయ భాషల మనుగడకై ఎసరుపెట్టి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలైన ప్రపంచీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. దీనికి అన్ని వర్గాల ప్రజలకు వాస్తవాలను తెలియచెప్పి కదిలించి, సమర్థ వంతంగా ఎదుర్కొంటే తప్ప భిన్న సంస్కృతులు, భాషలు, మనుగడలో ఉండవు. ఇది ఒక దీర్ఘకాలిక లక్ష్యం. ఏ భాష ఇతర బాషల కన్నా గొప్పది కాదు. ప్రతీ భాషకు అది ఎంత తక్కువ మంది జనాభా మాట్లాడేది అయినా, దాని విశిష్టత, ప్రాముఖ్యత దానికి ఉంటాయి. విభిన్న జాతుల మేలు కలయిక మన దేశం ప్రతి జాతి స్వతంత్రంగా ఎదిగే అవకాశం కల్పించినప్పుడే ఆ జాతి, ఆ భాష వెల్లివిరుస్తాయి. దానికై ఆంగ్లభాషా గుత్తాధిపత్యాన్ని మనం తొలగించాల్సి ఉంటుంది. ఇదే తెలుగు భాషా అభిమానుల, ప్రజల తక్షణ కర్తవ్యం కావాలి.

(ఆగస్టు 29 తెలుగుభాషా దినోత్సవం)

ఏది బ్రాండెడ్.. ఏది జనరిక్..?

అధిక ధరలకు జనరిక్ మందుల విక్రయాలు

- రూ.కోట్లల్లో ఔషధ వ్యాపారం
- హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో జోరుగా దందా
- పట్టించుకోని ఏడీలు, డీఐలు




నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో దాదాపు 8 వేల వరకు మెడికల్ షాపులు ఉన్నాయి. ఏ మెడికల్ షాపులో చూసినా 80శాతం మేర జనరిక్ మందులే అందుబాటులో ఉన్నాయి. వైద్యులు రోగులకు ఐదారు రకాల బ్రాండెడ్ మందులను రాస్తే.. కొన్ని మెడికల్ షాపుల్లో రెండు, మూడు రకాలు మాత్రమే ఇచ్చి మిగతావి జనరిక్ ఇచ్చేస్తున్నారు. జనరిక్ మందుల్లోనూ బ్రాండెడ్ మందుల మాదిరిగా ఫార్ములా ఒకే రకంగా ఉంటుందని, తక్కువ ధరకు లభించే జనరిక్ మందులను వాడాలని ప్రభుత్వాలు సైతం సూచిస్తున్నాయి. కానీ, కొంతమంది మెడికల్ షాపుల నిర్వాహకులు బ్రాండెడ్ ధరలకే జనరిక్ మందులు అంటగడుతున్నారు.

> రోగుల అవసరాలు, వారి పరిస్థితులను కొంతమంది మెడికల్ షాపుల నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి జనరిక్ మందులను అధిక ధరలకు అంటగడుతున్నారన్న ఆరోపణలున్నాయి. బ్రాండెడ్‌కు బదులు జనరిక్ మందులు ఇస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ఏది బ్రాండెడ్, ఏది జనరిక్ మందులో జనం తెలుసుకోలేక మెడికల్ షాపుల మాయాజాలంలో పడుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని ఏడీలు, డీఐలు నామమాత్రంగా దాడులు చేస్తున్నారు తప్ప కఠిన చర్యలకు వెనుకాడుతున్నారన్న విమర్శలున్నాయి. 'మెడికల్ షాపుల మాఫియా' వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా రూ.కోట్లల్లో వ్యాపారం సాగుతోంది.

ధరల్లో భారీ వ్యత్యాసం

బ్రాండెడ్ మందులతో పోల్చితే జనరిక్ మందుల ధర తక్కువగా ఉంటుంది. వివిధ రోగాలకు సంబంధించిన మందుల ఫార్ములా ఒక్కటే అయినా బ్రాండెడ్ ధరలు 60-80శాతం మేర ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు అలర్జీ కోసం ఉపయోగించే సిట్రిజన్ ఫార్ములా కలిగిన ఒకాసెట్ ట్యాబెట్ల షీట్ (10 గోళీలకు) బ్రాండెడ్‌లో రూ.20కి అమ్ము తుండగా.. జనరిల్‌లో మాత్రం రూ.5కే విక్రయి స్తున్నారు. విటమిన్ డీ-3, క్యాల్షియం ట్యాబ్లెట్లు (15 గోలీ లకు) బాండెడ్ రూ.90కి విక్రయి స్తుండగా, జనరిక్‌లో రూ.20కి అమ్ము తున్నారు. పక్షవాతం వచ్చిన రోగులకు సంబంధించి స్ట్రోసిట్ ప్లస్ ట్యాబ్లెట్లు (10)కి జనరిక్‌లో రూ. 280కి లభిస్తుండగా.. మెడికల్ షాపుల్లో రూ. 600కి అమ్ముతున్నారు. కొన్ని షాపుల్లో డిస్కౌంట్ పేరుతో అమ్మకాలను పెంచుకుం టున్నారు.

ఎమ్మార్పీల పేరుతో దగా..

దాదాపు అన్ని మెడికల్ షాపుల్లోనూ జనరిక్ మందుల విక్రయాలు సాగుతున్నాయి. ఒక్కో జనరిక్ స్ట్రిప్‌పై 50శాతం మేర మెడికల్ షాపుల నిర్వాహకులు పర్సంటేజీలు పొందుతున్నారు. అసలు విషయం తెలియని రోగులు జనరిక్ మందులకు ఎమ్మార్పీ ధర చెల్లిస్తూ మోసపోతున్నారు. జీవన్‌ధార జనరిక్ షాపుల్లోనూ మెడికల్ షాపుల మాదిరిగా వివిధ రకాల మందుల ఎమ్మార్పీ ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ అక్కడ దాదాపు 70శాతం మేర తక్కువ ధరకు లభిస్తాయి. ప్రజలకు జనరిక్ షాపులపై అవగాహన లేక మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తూ దోపిడీకి గురవుతున్నారు. పైగా మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసిన మందులకు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. జనరిక్ మందులపై అవగాహన కల్పించాల్సిన డ్రగ్ కంట్రోల్ ఏడీలు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఆ దిశగా కృషి చేయకపోవడంతో మెడికల్ మాఫియా రెచ్చిపోతోంది.

నామమాత్రపు తనిఖీలు

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని డ్రగ్ కంట్రోల్ ఏడీలు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మెడికల్ షాపుల్లో నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది జులై నెలలో కోఠి, అంబర్‌పేట, నాంపల్లి, లంగర్‌హౌస్, చార్మినార్, హుమాయన్‌నగర్, ఉప్పల్, గౌలిగూడ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. కొన్ని మెడికల్ షాపుల లైసెన్స్‌లను శాశ్వతంగా రద్దు చేయగా, మరికొన్నింటి లైసెన్స్‌లను రెండు, మూడు వారాలపాటు తాత్కాలికంగా రద్దు చేశారు. ఆ తర్వాత అధికారులు అటువైపే చూడకపోవడంతో బిజినెస్ షరా మామూలుగా సాగుతోంది.

ఆయా షాపుల్లో ధరలు ఇలా.. (రూపాయల్లో)

ఔషధం	ఎమ్మార్పీ	జనరిక్ షాపులో..	మెడికల్ షాపులో..	వ్యత్యాసం	ఎందుకు వాడుతారు
1.అమాక్సిక్లావ్	204.84	110	204.84	94.84	యాంటి బయాటిక్
2.అజాక్స్ (అజిత్రోమైసిన్)	71.63	30	71.63	31.63	యాంటీ బయాటిక్
3.పాంటా ప్రజోల్ 40 ఎం.జి (పాంటప్రజోల్)	143.56	25	143.56	118.6	కడుపులో మంట, అల్సర్
4.జింకోవిటా165	40	165	125		విటమిన్
5.క్యాల్షియం, డీ-3 (సిప్‌కాల్)	86.50	25	86.50	61.50	ఎముకల బలం
6.ఏసీ మిజ్ (ఎసెక్లోఫినాక్, పారాసిటమాల్)	108.90	25	-108.90	83.90	నొప్పులు
7.సిరఫ్, ఆల్‌కాఫ్	93	40	93	53	దగ్గు
8.టెల్మివాక్ హెచ్ (టెల్మిసార్టాన్, హైడ్రో క్లోరోథయాజిడ్)	119.80	35	119.80	84.80	బీపీ
9.చెస్టోన్ కోల్డ్	46.75	25	46.7	21.75	జలుబు, దగ్గు టాబ్లెట్
10.వోమిని జెల్	231	140	231	91	నొప్పులకు ఆయింట్‌మెంట్

విద్యుత్ పోరాటం చారిత్రాత్మకం..

(మొదటిపేజీ తరువాయి)

విధంగా తమ విధానాలను రూపొందించిం ది. అవి అన్ని తరగతుల ప్రజలకు తీవ్ర నష్టం తీసుకొస్తాయని ప్రజలు గ్రహించారు. తీవ్రంగా ప్రతిఘటించారు. ఆ పోరాటంపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. 2000 సంవత్సరం ఆగష్టు 28న నిర్వహించిన ప్రజా ప్రదర్శనపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరి పారు. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. సంస్కర ణల పేరుతో ప్రజలపై భారాలు మోపితే ఖబడ్దార్ అంటూ సాగిన ఆ పోరాటం అంతర్జాతీయంగానే ప్రఖ్యాతిగాంచింది" అని రాఘవులు చెప్పారు. ఆ పోరాటం ఫలితంగానే పాతికేండ్లుగా విద్యుత్ చార్జీలు పెంచటంగానీ, ఆ సంస్థల ప్రయివేటీకర ణకు పాలకులు ధైర్యం చేయలేక పోతున్నారని తెలిపారు. ఇది కమ్యూనిస్టు పార్టీల పోరాట విజయ మని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ బిల్లుతో తిరిగి ప్రమాదం ముంచుకొస్తోందని చెప్పారు. తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ కొన్నాళ్లు బీజేపీ విధానాలను వ్యతి రేకించారు, ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో కానీ.. బీజేపీ విధానాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ వైఖరి తీసుకో వటానికి కారణమేంటో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీని అమిత్ షా ఘాటుగా విమర్శిస్తున్నా.. టూజీ, నాజీలంటూ ఒకరినొకరు ఎత్తిపొడుసుకుంటున్నా బీజేపీ నిర్ణ యాలపై బీఆర్‌ఎస్ స్పష్టమైన ప్రకటన చేయడం లేదని చెప్పారు. బీజేపీతో దోబూచలా డుతున్న బీఆర్‌ఎస్, వైసీపీల వల్ల ఆయా రాష్ట్రాల ప్రజలతో పాటు దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిలబడాల్సిన ప్రభుత్వాలు బీజేపీకి వంత పాడే పార్టీలుగా మారకూడదని హితవు పలికారు. బీజేపీ ని ఓడించడానికి ఇండియా కూటమితో వెళ్ళడం కేసీఆర్‌కు నచ్చడం లేదని చెప్పారు. అందుకే వామపక్షాలతో పొత్తు వద్దనుకున్నారా? వామపక్షా లతో సానుకూలంగా ఉంటే బీజేపీకి కోపం వస్తోందనీ తెగదెంపులు చేసుకున్నారా..? దీనికి కేసీఆరే సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కు, సీపీఐ(ఎం)కు చాలా విషయాల్లో వైరుధ్యాలున్నా.. బీజేపీని ఓడించడమే కర్తవ్యంగా పెట్టుకున్నామ న్నారు. బీజేపీ బలపడే విధంగా వామపక్షాల పొత్తులుండవని స్పష్టం చేశారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమం మహత్తరమైందన్నారు. ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగానే అప్పటి టీడీపీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను అమలు చేసిందని గుర్తు చేశారు. వామపక్షాల నేతృత్వంలో ఆనాడు జరిగిన విద్యుత్ ఉద్యమానికి విస్తృత ప్రజా మద్దతు లభించిందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అంతకంటే ఉధృతంగా ప్రపంచ బ్యాంకు, పెట్టు బడిదారీ విధానాలను అమలు చేస్తూ, విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం తీసుకువచ్చిందన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాలతోపాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అమలు చేసి వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్‌లను బిగించిందనీ, దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ గ్రామ స్థాయి నుంచి ప్రజా ఉద్యమం మొదలైతే మోడీ ప్రభుత్వం తట్టుకోవడం కష్టమన్నారు. విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసారు. సీపీఐ (ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్, ఆర్ శ్రీరాంనాయక్, బి ప్రసాద్, ఎంవీ రమణ, టి స్కైలాబ్‌బాబు, పి ఆశయ్య సీపీఐ సీనియర్ నాయకురాలు పి. ప్రేమపావని,ప్రజాపంథా నాయ కులు ఎస్‌ఎల్ పద్మ, ఎన్డీ నాయకులు వి సంధ్య, ఎం శ్రీనివాస్, ఎంసీపీఐ(యూ) నాయకులు వనం సుధాకర్ పాల్గొన్నారు.

కూతురు మృతి తట్టుకోలేకపోయిన తండ్రి

- రైలు కింద పడి ఆత్మహత్య



నవతెలంగాణ - బంజారాహిల్స్

అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు దూరమైతే తట్టుకోలేకపోయాడు ఓ తండ్రి. అనారోగ్యంతో ఐదేండ్ల కూతురు చనిపోతే.. అది తట్టుకోలేని ఆ తండ్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.. ఈ ఘటన హైదరాబాద్ ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

సికింద్రాబాద్ ఆర్పీ రోడ్డులో నివసిస్తున్న కిషోర్(39) కార్మికునిగా పనిచేస్తున్నాడు. అతని ఐదేండ్ల కూతురు ఆరాధ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. దాంతో తీవ్ర మనస్తాపం చెందిన కిషోర్ సోమవారం ఉదయం ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ రైల్వే ట్రాక్‌పై దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఏం చేద్దాం...?



(మొదటిపేజీ తరువాయి)

అందడంతో హైదరాబాద్ వెళ్లారు. ఆరోజు సీఎంకు వీలుకాకపోవడంతో ఆదివారం సాయంత్రం భేటీ అయ్యారు. అయితే కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు మాత్రం సమాచారం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొత్తగూడెం నియోజకవర్గంలో బలమైన అభ్యర్థిగా భావించే వనమా వెంకటేశ్వరరావు పేరు ప్రకటించారని, ఆయనకు టిక్కెట్ రాని పక్షంలో పార్టీ వీడితే 'కారు' ఫలితం తారుమారు అవుతుందనే ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేగా అనర్హత కేసు ఎలాగూ ఉంది కాబట్టి ఒకవేళ కోర్టు వనమాకు వ్యతిరేకంగా తీర్పు ఇస్తే ఆ నెపంతో మరొకరికి టిక్కెట్ కేటాయించవచ్చనే ఎత్తుగడతోనే కేసీఆర్ టిక్కెట్ ఇచ్చారనే చర్చ కూడా వైరల్ అవుతోంది. అదే జరిగితే తన చేతికి మట్టి అంటకుండా వనమాను తప్పించొచ్చనే వ్యూహంతో కేసీఆర్ ఉన్నారనే మాట వినిపిస్తోంది. కానీ వనమా అనుచరులు మాత్రం ఈ భేటీకి సమాచారం లేకపోవడానికి వేరే కారణాన్ని చూపుతున్నారు. నలుగురు అభ్యర్థుల మీటింగ్‌కు రెండురోజుల ముందుగానే వనమా ప్రత్యేకంగా సీఎంను కలిశారని, అందుకే ఈ సమావేశానికి సమాచారం అందలేదని చెబుతున్నారు. నిజానిజాలు ఎలా ఉన్నా వనమా బీఆర్‌ఎస్ అభ్యర్థిత్వంపై బీఫామ్ వచ్చేంత వరకు నిర్ధారణకు రాలేమన్నది బీఆర్‌ఎస్‌లోనే కొందరు నేతల మాట. ఇదిలా ఉండగా.. ఏ క్షణానైనా వనమా అభ్యర్థిత్వం గల్లంతయ్యే ఛాన్స్ ఉందనే విశ్వాసంతో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ ఉన్నారు. అలాగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కూడా కొత్తగూడెం నుంచి పోటీపై ఆసక్తి చూపుతున్నారు. జలగం సైతం ఇదే దిశగా అచితూచి అడుగులు వేస్తున్నారు.

ఉపాధ్యాయ పోస్టులు మాయం?

(మొదటిపేజీ తరువాయి)

అసిస్టెంట్ కలిపి 9,979 పోస్టులకు త్వరలో పదోన్నతులు కల్పిస్తారు. ఆ లెక్కన చూసినా మిగిలిన 9,064 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. కానీ 6,612 పోస్టులతోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామన్న ప్రకటనపై లక్షలాది అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయ పోస్టులు మాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

పదోన్నతులకు అడ్డంకి ఏంటీ?

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఒకేసారి చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందులో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు విద్యాశాఖ షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే బదిలీలకు సంబంధించిన అంశం హైకోర్టు విచారణలో ఉన్నది. అది వాయిదా పడుతూ వస్తున్నది. కానీ ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టేందుకు ఎలాంటి అడ్డంకుల్లేవు. అయినా విద్యాశాఖ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి. 9,979 పోస్టులకు పదోన్నతులు కల్పించాల్సి ఉంటుంది. అందులో 5,870 స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు, 2,162 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులకు ఎస్జీటీలకు పదోన్నతులు లభిస్తాయి. అంటే 8,032 ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉంటాయి. ఇంకోవైపు 1,947 గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టులను స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పిస్తారు.

అయితే 1,947 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ అవుతాయి. కానీ అందులో 70 శాతం అంటే 1,363 ఉపాధ్యాయ పోస్టులకు ఎస్జీటీలకు పదోన్నతులివ్వాలి. మిగిలిన 30 శాతం అంటే 584 పోస్టులనే నేరుగా భర్తీ చేయాలి. అంటే పదోన్నతుల ద్వారా 8,616 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అవుతాయి. ప్రస్తుతం భర్తీ చేసే 6,612 పోస్టులకు అదనంగా 8,616 పోస్టులు కలుస్తాయి. దీంతో 15,228 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటించాలి. కానీ 5,089 ఉపాధ్యాయ, 1,523 ప్రత్యేక టీచర్ పోస్టుల భర్తీకి మాత్రమే ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. దీన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు, అభ్యర్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

అటకెక్కిన 5,571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు

రాష్ట్రంలో 26,065 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 18,240 ప్రాథమిక, 3,164 ప్రాథమికోన్నత, 4,661 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అయితే 10 వేల ప్రాథమిక పాఠశాలలకు హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేస్తామంటూ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఇంత వరకూ అది అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం 4,429 లో ఫీమేల్ లిటరసీ (ఎల్‌ఎఫ్‌ఎల్) హెచ్‌ఎం పోస్టులున్నాయి.

ఇంకా 5,571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉన్నా అది అటకెక్కిందని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇంకోవైపు 8,630 భాషా పండితులు, 1,849 పీఈటీలు కలిపి 10,479 మందికి స్కూల్ అసిసెంట్లుగా పదోన్నతులు లభించే అంశం కూడా కోర్టు పరిధిలోనే ఉన్నది. ఏకీకృత సర్వీసు నిబంధనల అంశం సైతం కోర్టులో ఉన్నందున ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్ లెక్చరర్, బీఈడీ లెక్చరర్ వంటి పోస్టులకు పదోన్నతులు లభించడం లేదు.

సీఎం ప్రకటించిన 13 వేల పోస్టులైనా భర్తీ చేయాలి : రామ్మోహన్‌రెడ్డి, డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు

ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు ప్రకటించిన విధంగా 13,086 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను వేయాల్సిందే. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మంగళవారం పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నాం. ఆరేండ్లుగా నాలుగు లక్షల మంది అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం కేవలం 5,089 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామనడం సరైంది కాదు. దీంతో అభ్యర్థులంతా ఆందోళనలో ఉన్నారు.

దళితుల భూములు తిరిగివ్వాలి

- కిసాన్ కాంగ్రెస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళితుల భూములను తిరిగివ్వాలనీ, ధరణితో హక్కులు పొందలేని వారికి హక్కు పత్రాలివ్వాలనీ, పంటలకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గాంధీభవన్‌లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు గోస కార్యక్రమంలో తీర్మానించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మెన్ కోదండరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామా దళిత రైతులు భూములు కోల్పోయామనీ, ఆరుట్ల ప్రాంతానికి చెందిన తండ వాసులు ధరణితో భూమి హక్కులు రాలేదనీ, గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలంలో భూములు లాక్కున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్ట్ కింద వున్నా రైతులు శాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించకపోవడంతో భూములు కోతకు గురై ఇసుకమేటలు పెట్టి సాగుకు పనికి రాకుండా పోయినట్టు తెలిపారు. బాల్కొండ వేములవాడ మంథని నియోజకవర్గాలకు చెందిన రైతులు తమకు నష్టపరిహారం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, ఎస్సీ సెల్ చైర్మెన్ నగరి ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

దళిత - గిరిజనుల్లో వెలుగులు నింపేందుకే చేవెళ్ల డిక్లరేషన్

(మొదటిపేజీ తరువాయి)

14కు 14 సీట్లు గెలిపిస్తే రాష్ట్రంలో 100 సీట్లు గెలిపించే బాధ్యత తమదేనన్నారు. బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, ఫైలేరియా డయాలిసిస్ పేషంట్లకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని తెలిపారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని మరోసారి హామీనిచ్చారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయడంతోపాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5 లక్షల సాయం అందిస్తామని వెల్లడించారు.

కేసీఆర్ ఖేల్ ఖతం - బీఆర్‌ఎస్ దుఖాన్ బంద్ : రేవంత్ ట్వీట్

యావత్ తెలంగాణ గుండె చప్పుడు ఒక్కటేనని, "కేసీఆర్ ఖేల్ ఖతం - బీఆర్‌ఎస్ దుఖాన్ బంద్" అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మంత్రి కేటీఆర్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డిక్లరేషన్‌పై కేటీఆర్ విమర్శలు చేసిన నేపథ్యంలోనే మంత్రిని ట్యాగ్ చేస్తూ రేవంత్‌రెడ్డి కౌంటర్ ట్వీట్ పోస్ట్ చేశారు. తమ డిక్లరేషన్ దళిత - గిరిజన జీవితాలలో గుణాత్మక మార్పునకు కన్ఫర్మేషన్ అని తెలిపారు. దళితుడ్ని సీఎం చేస్తాననీ. దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తామని, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని మోసం చేయడం లాంటిది కాదంటూ పరోక్షంగా బీఆర్‌ఎస్ మోసం చేసిందని గుర్తుచేశారు.

మద్దతు ధర అడిగిన గిరిజన రైతులకు బేడీలు వేయడం, నేరెళ్ల ఇసుక దోపిడీని ప్రశ్నించిన దళిత, బీసీలపై థర్ డిగ్రీ ప్రయోగించడం, కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన అసైన్డ్ భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ మాఫియాకు అమ్ముకోవడం, దళిత మరియమ్మ లాకప్‌డెత్, ఒక్క మాదిగకు మంత్రి పదవి ఇవ్వకపోవడం, ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం. దళిత బంధు పథకంలో 30 శాతం కమీషన్లు తీసుకోవడం వంటి డిక్లరేషన్ కాదు మాదని స్పష్టం చేశారు.

జనరేటివ్ ఏఐతో పరిశ్రమల్లో విప్లవాత్మక మార్పులు, సాంకేతిక వృద్ధి


- ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పరిశ్రమల్లో విప్లవాత్మక మార్పులు, రాష్ట్ర సాంకేతిక వృద్ధిని నడిపించే సామర్థ్యాన్ని జనరేటివ్ ఏఐకి ఉందని విశ్వసిస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ తెలిపారు. ఈ వర్క్‌షాప్ ఆవిష్కరణ, సహకారాన్ని పెంపొందించడంలో తమ నిబద్ధతను సూచిస్తుందన్నారు. నిపుణులతో కలిసి పని చేస్తామని, భవిష్యత్తులో ఉత్పాదక ఏఐ పురోగమనాల్లో రాష్ట్రం ముందుంటుందని ధీమా వ్యక్తంచేశారు. టీ-ఏఐఎం, జెనరేటివ్ ఏఐ స్టార్టప్‌లను అభివృద్ధి చేయడానికి, స్కేల్ చేయడానికి మద్దతు ఇచ్చే మార్గాలను అన్వేషించడానికి భాగస్వామ్యాలను చురుకుగా రూపొందిస్తోందన్నారు.తెలంగాణ ఏఐ మిషన్(టీ-ఏఐఎం) ఇటీవల రాష్ట్రం కోసం జనరేటివ్ ఏఐపై ప్రారంభ వ్యూహాత్మక వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించింది. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, విద్యా నిపుణులను కలిసి రాష్ట్రాన్ని జనరేటివ్ ఏఐ హబ్‌గా మార్చేందుకు వ్యూహరచన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారిని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్, కామర్స్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవిలంక స్వాగతించారు. నాస్కామ్ ద్వారా రూపొందించిన వర్క్‌షాప్ డిజైన్-థింకింగ్ సెషన్‌లోకి ప్రవేశించిందని తెలిపారు.

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల సర్వీసులను రెగ్యులర్ చేయాలి

రిజ్వీకి టీయుఎంహెచ్‌ఇయూ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్‌ఇయూ-సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు సోమవారం టీయుఎంహెచ్‌ఇయూ గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బలరాం, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ ఫసియొద్దీన్, కె.యాదానాయక్, కోశాధికారి ఎ.కవిత వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వీకి వినతిపత్రం సమర్పించారు. తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి ఎంపీహెచ్‌ఏ (ఎఫ్)లు తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆగస్టు 15 నుంచి సమ్మె చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా రాత పరీక్ష నిర్వహించి కాంట్రాక్ట్ ఉద్యోగులకు సర్వీసు వెయిటేజీ ఇస్తామని నిర్ణయించిందని చెప్పారు. దీన్ని కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న 4,115 మంది 2వ ఏఎన్‌ఎంలు, దాదాపు 700 మంది అర్బన్ హెల్త్ సెంటర్ల ఏఎన్‌ఎంలు, 733 మంది ఈసీ ఏఎన్‌ఎంలు, 47 మంది హెచ్‌ఆర్ డీ, 20 మంది 104 ఏఎన్‌ఎంలు, ఆర్‌బీఎస్‌కే ఏఎన్‌ఎం తదితరులు రాత పరీక్ష విధానానికి అంగీకరించడం లేదని తెలిపారు. రాత పరీక్ష రద్దు చేసి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ సర్వీసులను యధావిధిగా రెగ్యులర్ చేయాలని కోరారు. ఉద్యోగుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని రెగ్యులర్ చేసేందుకు చర్యలు తీసుకుని సమ్మె నివారణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

సానుకూలంగా పరిశీలిస్తా...

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నోడల్ ఆఫీసర్‌గా ఉన్నారనీ, ఆయన ద్వారా ప్రతిపాదనలు వస్తే పరిశీలించిన తగిన చర్యలు తీసుకుంటామని రిజ్వీ తెలిపారు. దీంతో యూనియన్ నాయకులు, ఇప్పటికే రెండు సార్లు చర్చించామనీ, మంత్రిని కూడా కలిసినట్టు చెప్పారు. దీంతో రిజ్వీ వినతిని సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం.344, తట్టేపల్లి విలేజ్, పెద్దముల్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, వద్ద గల లెటరైట్ మైన్‌ను శ్రీ మహ్మద్ ఖాధీర్ హుస్సేన్‌చే విస్తీర్ణం 4.05 హెక్టార్లలో మైన్‌ను అభివృద్ధి చేయబడుచున్నది. జిల్లా ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (DEIAA) ఆర్డర్ నెం.6271/DEIAA/TS/VKB-6.06/2017 తేది 01.03.2018 చే పర్యావరణ క్లియరెన్స్ ఇవ్వబడినది.
సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ తెలంగాణ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.
సం/- శ్రీ మహ్మద్ ఖాధీర్ హుస్సేన్

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం.330/D, 334/1/2, 335/2, తట్టేపల్లి విలేజ్, పెద్దముల్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, వద్ద గల లెటరైట్ మైన్‌ను శ్రీ మహ్మద్ హుస్సేన్‌చే విస్తీర్ణం 4.067 హెక్టార్లలో మైన్‌ను అభివృద్ధి చేయబడుచున్నది. జిల్లా ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (DEIAA) ఆర్డర్ నెం.7744/DEIAA/TS/VKB-07/2016 తేది 08.02.2017 చే పర్యావరణ క్లియరెన్స్ ఇవ్వబడినది.
సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ తెలంగాణ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.
సం/- శ్రీ మహ్మద్ హుస్సేన్

హైదరాబాద్ వద్ద ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి సమక్షంలో

కంపెనీస్ (కాంప్రమైసెస్, అరేంజిమెంట్స్& అమాల్గమేషన్) రూల్స్, 2016తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్లు 230& 232 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క ఇతర వర్తించు నియమాల విషయంలో
మరియు
వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వారి సదరు వాటాదారులు & రుణధాతలుతో వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్కీమ్ విషయంలో
సి.ఎ.(సిఎఎ) సం.38/230/హెచ్‌డిబి/2023
ఐఎ(సిఎ)/170/2023 ఇన్ సిఎ(సిఎఎ) నం.38/230/హెచ్‌డిబి/2023

వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: యు72300టిజి2005పిటిసి32325
రిజిస్టర్డు ఆఫీసు: 1263/ఎ, పూజ్లీ హిల్స్, జూబ్లీ హిల్స్ చెక్ పోస్టు దగ్గర, హైదరాబాద్, టిఎస్-500033 ఇండియా
...దరఖాస్తుదారు కంపెనీ నం.1 /ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ
వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: యు72200టిజి2006పిటిసి051001
రిజిస్టర్డు ఆఫీసు: వెల్స్ ఫార్గో సెంటర్, బిల్డింగ్ 1ఎ, దివ్యశ్రీ ఎన్ఎస్ఎల్ సెజ్, సర్వే నం.66/1, రాయిదుర్గ గ్రామం, శేరిలింగంపల్లి, హైదరాబాద్, టిఎస్-500032 ఇండియా.
...దరఖాస్తుదారు కంపెనీ నం.2/ ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

దరఖాస్తుదారైన కంపెనీ నం.1&2 యొక్క ఈక్విటీ వాటాదారుల & దరఖాస్తుదారైన కంపెనీ నం.2 యొక్క అన్‌సెక్యూర్డ్ క్రెడిటర్స్ యొక్క సమావేశపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క హైదరాబాద్ బెంచ్ వారి తేది 31.05.2023 నాటి ఉత్తర్వు ద్వారా వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ మార్పుచేర్పులతో లేదా లేకుండా ఆమోదించుతూ పరిగణించు నిమిత్తం దరఖాస్తుదారైన కంపెనీ నం.1&2 యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు దరఖాస్తుదారైన కంపెనీ నం.2 యొక్క అన్‌సెక్యూర్డ్ రుణధాతలు యొక్క సమావేశం ఇవ్వవలసిందిగా ఆదేశించారు.
తదుపరి, దరఖాస్తుదారైన కంపెనీ నం.1 మరియు దరఖాస్తుదారైన కంపెనీ నం.2 వారు 28 జులై 2023 నుండి 28 సెప్టెంబర్ 2023 వరకు సమావేశం పొడిగింపు ఆశిస్తు ట్రిబ్యునల్ తో ఐఎ (సిఎ) నం.170/2023 దరఖాస్తును దాఖలుచేశారు.
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి హైదరాబాద్ బెంచ్-2 చేత సిఎ(సిఎఎ) నం.38/230/హెచ్‌డిబి/2023 తేది: 31వ.05.2023 లో చేసిన ఆదేశం మరియు ఐఎ (సిఎ) నం.170/2023 తేది: 09.08.2023లో చేసిన ఆదేశం అనుసరించి, ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, దరఖాస్తుదారైన కంపెనీ నం.1&2 యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు దరఖాస్తుదారైన కంపెనీ నం.2 యొక్క అన్‌సెక్యూర్డ్ రుణధాతల సమావేశం 28 సెప్టెంబర్ 2023న వరుసగా, ఉ॥ 10:00గం.లు (భా.కా.ప్ర), ఉ॥ 11:00గం.లు (భా.కా.ప్ర) మరియు మ॥ 12:00గం. (భా.కా.ప్ర) నిర్వహించబడుతుంది.
సెక్షన్ 230 క్రింద సదరు స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ మరియు నివేదిక కాపీలు ఉచితంగా కంపెనీస్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు లేదా అధీకృత ప్రతినిధి శ్రీ సైజి పి.జాన్, దరఖాస్తుదారు తరపున అడ్వకేట్, ఎస్‌పిజె లీగల్ అడ్వకేట్స్, యూనిట్ నం.306, 3వ అంతస్తు, ప్రెస్టీజ్ మెరిడియన్-2, ఎం.జి.రోడ్, బెంగళూరు-560 001 వద్ద పొందవచ్చును. ఈక్విటీ వాటాదారుల సమావేశానికి హాజరై మరియు ఓటువేయదలచిన వ్యక్తులు వారంతట వారుగా ఇ-ఓటింగ్ ద్వారా లేదా అధీకృత ప్రతినిధులు ద్వారా ఓటువేయవచ్చును, అథొరైజేషన్స్ అన్నింటిని స్క్రూటినైజర్ లేదా దరఖాస్తుదారైన కంపెనీకి డిపాజిట్‌చేయవలెను/మెయిల్‌చేయవచ్చును.
దరఖాస్తుదారైన కంపెనీ నం.1 యొక్క ఈక్విటీ వాటాదారులు సమావేశం నిర్వహించుట కొరకు చైర్మన్‌గా శ్రీ విక్రయం సి. పుట్టపాగ మరియు స్క్రూటినైజర్‌గా మిస్ హంసిని దుర్వాసులను ట్రిబ్యునల్ నియమించింది. తదుపరి ఈ ట్రిబ్యునల్ వారు దరఖాస్తుదారైన కంపెనీ నం.2 యొక్క ఈక్విటీ వాటాదారులు మరియు అన్‌సెక్యూర్డ్ రుణధాతల సమావేశాలు నిర్వహించుట కొరకు చైర్మన్‌గా శ్రీ ఎం. పరమేశ్వర రెడ్డి, అడ్వకేట్‌ను మరియు స్క్రూటినైజర్‌గా శ్రీ మహ్మద్ అలి, అడ్వకేట్‌ను నియమించారు. పై పేర్కొన్న స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ సమావేశంలో ఆమోదించినట్లైతే, అది ట్రిబ్యునల్ ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.
తేది: 25 ఆగస్టు, 2023, హైదరాబాద్ వద్ద.

సం/-
అజిత్ సుందరేశ్
డైరెక్టర్
డిఐఎన్: 02602666,
వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

సం/-
అరిందం బెనర్జీ
డైరెక్టర్
డిఐఎన్: 00091726.
వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్

అక్రమంగా నల్లా కనెక్షన్లు.. 26 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అక్రమ నల్లా కనెక్షన్ దారులపై జలమండలి విజిలెన్స్ అధికారులు కొరడా ఝళిపించారు. జలమండలి సరఫరా చేస్తున్న పైపులైను నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ పొందిన 26 మందిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం.19, పీర్జాదిగూడ సెక్షన్ పరిధిలో ఉన్న సుమతి టవర్స్ అపార్టుమెంట్‌లో నివాసముంటున్న నర్సింగ్ రావుతో మరో 26 మంది అధికారుల అనుమతి లేకుండా రెండు 25 ఎంఎం, ఒక 20 ఎంఎం పరిమాణం గల పైపు లైను కనెక్షన్లు తీసుకుని నీటిని వాడుకుంటున్నారు. విజిలెన్స్ అధికారుల తనిఖీలో భాగంగా ఈ విషయం బయట పడింది. దీంతో వారిపై మేడిపల్లి పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు హెచ్చరించారు. ఎవరైనా అక్రమ నల్లా కనెక్షన్లు గుర్తించినా, డొమెస్టిక్ కనెక్షన్ తీసుకుని కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నా వారి వివరాలను విజిలెన్స్ బందానికి 9989998100, 9989992268 ఫోన్ నెంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని జలమండలి అధికారులు కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ టీఎస్‌ఆర్టిసి డిపోలో బస్సుల ఆపరేషన్ల పై అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకొని వాటిని మెరుగు పరుచుట కోసం మంగళవారం డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు డిపో మేనేజర్ ఎన్. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు గంటపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొన దలచిన వారు 9959224058 నెంబర్‌కు కాల్ చేసి బండ్లగూడ డిపో బస్సుల ఆపరేషన్ల పై తమ అభిప్రాయాలు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. మీరు ఇచ్చిన సలహాలు, సూచనలను ,అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సౌకర్యాలను మెరుగు పరుచుటకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని డీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేసి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

హైదరాబాద్ గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు

- ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తాం
- చెరువులు, పాండ్స్‌లల్లో విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు
- ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రి తలసాని



నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యపాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు. సోమవారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై హోంమంత్రి మహమూద్ అలీ, మంత్రి మల్లారెడ్డిలతో కలిసి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా పరిధిలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు దేశంలోనే హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రధానంగా ఖైరతాబాద్ లో నిర్వహించే అతిపెద్ద విగ్రహ నిమజ్జనాన్ని లక్షలాది మంది ప్రత్యేకంగా వీక్షిస్తారని చెప్పారు. బాలాపూర్ వినాయకుడి శోభాయాత్ర అనంతరమే మిగతా మండపాల నుండి శోభాయాత్ర ప్రారంభం అవుతూ వస్తుందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గడిచిన 9 సంవత్సరాలలో ప్రతి ఏటా గణేష్ నవరాత్రులతో పాటు బోనాలు, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బతుకమ్మ, రంజాన్, బక్రీద్, క్రిస్మస్, వంటి అన్ని పండుగలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ అన్ని వర్గాల ప్రజా ఆచారాలు, సాంప్రదాయాలను గౌరవిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇవే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారి ఆచారాలను కూడా తెలంగాణ ప్రభుత్వం గౌరవిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం కోసం వివిధ చెరువులు, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాండ్స్‌ల వద్ద కూడా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని చెప్పారు. విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే అన్ని రహదారులను అభివృద్ధి, మరమ్మతులు చేపట్టడం, లైటింగ్ ఏర్పాటు, చెట్ల కొమ్మలు ఎక్కడా అడ్డుగా లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తారని తెలిపారు. వివిధ జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందిని సైతం రప్పిస్తున్నారన్నారు. నవరాత్రులు ముగిసే వరకు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలుంటాయన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేకంగా ట్రాన్స్ ఫార్మర్‌లను అందుబాటులో ఉంచుతారన్నారు. నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర నిర్వహించే ప్రాంతాలలో భక్తులకు తాగునీటిని అందించేందుకు వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ కోసం జీహెచ్ఎంసీ అదనపు సిబ్బందిని నియమించి రౌండ్ ద క్లాక్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు. నిమజ్జనం చివరి రోజు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఏర్పాట్ల విషయంలో ఉత్సవాల నిర్వహకులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విగ్రహాలను నిమజ్జనం కోసం తీసుకెళ్ళే వాహనాలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రభాకర్ రావు, సురభి వాణీదేవి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సీఎస్ అరవింద్ కుమార్, ట్రాన్స్ పోర్ట్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, వాటర్ వర్క్స్ ఎండీ దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్,టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ రఘుమారెడ్డి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ సంజయ్ జైన్, హెల్త్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్ లు అనుదీప్ దురిశెట్టి, హరీష్, అమయ్ కుమార్, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ సీఇ ధర్మా, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి భగవంతరావు, బాలాపూర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వైఎంసీఏ గణేష్ ఉత్సవ కమిటీలతో పాటు వివిధ గణేష్ ఉత్సవ మండపాల కమిటీల సభ్యులు రామరాజు, ప్రభాకర్, హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ లు సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, కల్చరల్ డైరెక్టర్ హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర సంపదను పెంచుతూ, పెరిగిన సంపదను పేదలకు పంచుతూ ముందుకెళ్తున్నారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వికలాంగుల పెన్షన్లు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ దేనని తెలిపారు. మూడు వేల నుండి 4 వేల వరకు పెంచిన వికలాంగుల పెన్షన్ పత్రాలను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలోని పలు డివిజన్లలలో లబ్దిదారులకు మంజూరు పత్రాలను సోమవారం మంత్రి పంపిణీ చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచిస్తూ వికలాంగులకు పెన్షన్‌ను వేయి రూపాయలు పెంచారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఆసరా పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు అందిస్తున్న ప్రభుత్వాలు ఎక్కడ లేవన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి,డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, వికలాంగులు, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

రైతన్న సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. సోమవారం మలక్‌పేట్ హైదరాబాద్ మార్కెట్ లో కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనిత నాయక్, వైస్ చైర్మెన్ భూమేష్, సెక్రెటరీ ఉపేందర్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రయినేజీ గేట్ 2ను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైపుద్దీన్ షఫీ హాజరై ప్రారంభించారు. రైతులకు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, నాయకులు అభిమానులతో కలిసి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అభివద్ధి సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. రైతన్నను రాజు చేయడమే లక్ష్యమన్నారు. చైర్ పర్సన్ అనిత నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కషి చేస్తున్నారన్నారు. మార్కెట్ లో రైతులు, కొనుగోలుదారులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారులుదని అన్నారు. యోజకవర్గంలో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు. సీనియర్ నాయకులు,పలు విభాగాల కమిటీ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

హాట్ కిచెన్ అండ్ చికెన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభం

యువత ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలలా అన్నారు. మలక్ పేట డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన హాట్ కిచెన్ అండ్ చికెన్ ఫాస్ట్ ఫుడ్‌ను డివిజన్ కార్పొరేటర్ ఎండి సైపుద్దీన్, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల భోజన భండారాలు ప్రత్యేకత ఉండాలని సూచించారు.



మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు రుచికరమైన భోజనాలను అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివద్ధి చెందాలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియోగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎంఐఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఎల్బీనగర్ ప్రజానీకానికి కేసీఆర్ ఇచ్చిన వరం టిమ్స్

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్‌బీనగర్

ఎల్బీనగర్ ప్రజానీకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మరో వరం టిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్‌లో నిర్మిస్తున్న టిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనుల్లో భాగంగా సెల్లార్ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 1200 వందల కోట్లతో 1000 పడకల ఆస్పత్రిని కానుకగా సీఎం కేసీఆర్ ఇచ్చారని అన్నారు. ఇది భారత దేశంలో ఎత్తైన బిల్డింగ్ అని, గ్రౌండ్ ప్లస్ 26 అంతస్తులు అన్నారు.ఇప్పటివరకు మన దేశంలో ఇంత పెద్ద హాస్పిటల్ లేదన్నారు. అలాగే ఈ హాస్పిటల్ నందు పేషెంట్లను చూడడానికి వచ్చే కుటుంబసభ్యులు సేద తిరడానికి మూడు అంతస్థుల భవనం నిర్మించి, వారికి మూడు పూటలా భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే చైతన్య పూరి మెట్రో స్టేషన్ నుంచి నేరుగా హాస్పిటల్ లోపలికి రావడానికి అదనంగా లిఫ్ట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఆస్పత్రి నిర్మాణం కోసం టెండర్లు పిలిచి, ఎస్టిమేషన్ వేసి, కాంట్రాక్టర్‌లను ఎంపిక చేయడంలో దాదాపుగా ఆరు నెలల నుంచి ఎనిమిది నెలలు కాలం సమయం పట్టిందన్నారు. ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు కావాలని ప్రజలను ఎమ్మెల్యే మోసం చేస్తున్నాడని తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీజేపీ,కాంగ్రెస్ నాయకులకు చేతనైతే తాను ఏం చేయలేక పోయాను,మీరు ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. కానీ, తనపై వ్యక్తిగత ఆరోపణలకు దిగడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. ఎవరు ఎన్ని ఆరోపణలు చేసిన నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తు,ప్రజల మధ్యన తిరుగుతూ వారి కష్టసుఖాలను పంచుకుంటాను అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు గుర్తెరిగి ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఉండాలని హితవు పలికారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,శరత్ చంద్ర,జగదీష్ యాదవ్, శ్రీకాంత్, అధికారులు భాస్కర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు నివాళ్లర్పించిన టీడీపీ నేతలు



నవతెలంగాణ-వనస్థలిపురం

నందమూరి తారక రామారావు ముఖచిత్రంతో వంద రూపాయల నాణెన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ నుంచి టీడీపీ నేతలు ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆ యుగపురుషుడికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పొగాకు జయరాం చందర్, తెలుగు యువత అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, గద్దె విజయ్ నేత, అవినాష్ రెడ్డి, రమేష్ ఆర్కె, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు



నవతెలంగాణ-వనస్థలిపురం

రక్షాబంధన్ పురస్కరించుకొని వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌ను సోమవారం పోదర్ ఇంటర్నేషనల్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విధుల్లో ఉన్న పోలీసులకు రక్షాబంధన్‌ను అందజేశారు. అనంతరం వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి విద్యార్థులకు పోలీసుల విధివిధానాల గురించి విపులంగా తెలియజేశారు. రక్షాబంధన్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు సీఐ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జగన్, నర్సింగ్ రాథోడ్, కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్, స్కూలు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'వికలాంగుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు'



నవతెలంగాణ-హాయత్ నగర్

వికలాంగుల హక్కుల కోసం నిరంతరం తమ పోరాటం ఆగదని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలిమండ్ల గోవర్ధన్ డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్ 16వ ఆవిర్భావం సందర్భంగా హాయత్ నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఎగురవేశారు. మీడియాతో మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్లు 4000 పెన్షన్ అయ్యిందంటే అది వీహెచ్‌పీఎస్ పోరాట ఫలితమేనని గోవర్ధన్ అన్నారు.రైతుబంధు, దళిత, బంధు తో పాటు.. వికలాంగుల బంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దివ్యాంగులకున్న రిజర్వేషన్ 5 శాతం ప్రకారంగా డబుల్ బెడ్ రూమ్ పథకంలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని గోవర్ధన్ అన్నారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు వికలాంగులకు రాజకీయ హోదా కల్పించాలని అన్నారు. తమ ఓట్లు మాత్రం కావాలంటారు.. తమకు సీట్లు ఎమాత్రం ఇవ్వరా అని ప్రశ్నించారు. ఉద్యోగ బ్యాక్ లాక్ పోస్టులు గత మూడు సంవత్సరాలుగా ఇవ్వడంలేదని తక్షణమే బ్యాక్ లాక్ లు రిలీజ్ చేయాలని అన్నారు.గహలక్ష్మి పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక హోదా కల్పించాలని అన్నారు .లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులను కలుపుకొని ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి మల్లేష్, దేవిశ్రీప్రసాద్, ప్రణీత్, దుర్గాప్రసాద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్‌లోని సీత ఏవెన్యూ, సీత అనేఎక్స్ కాలనీవాసులతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మేయర్ మాట్లాడుతూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమవంతు కృషి చేస్తానని తెలిపారు. పలు కాలనీలలో ఉన్న పలు సమస్యలు డ్రయినేజీ,తాగునీటి సరఫరా,వీధి దీపాలు,రోడ్ల సమస్య, ఎలక్ట్రికల్ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, గోరిగే శ్రీశైలం, తూళ్ల నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేద ఆడబిడ్డ పెండ్లీలకు అండగా నిలిచిన 'ఉప్పల' దంపతులు



నవతెలంగాణ-నాగోల్

సిద్దిపేట జిల్లా కేసీఆర్ నగర్‌కు చెందిన ఆకాంక్ష, యాదాద్రి భువనగిరి జిల్లా రాఘవ పురం గ్రామానికి చెందిన లావణ్యల వివాహం కోసం వారి తల్లిదండ్రులు ఆర్థిక సహాయం చేయాలని నాగోల్‌లోని రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్తా క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి కోరారు. దీంతో స్పందించిన ఉప్పల శ్రీనివాస గుప్తా వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని ఆయన సతీమణి ఉప్పల స్వప్నతో కలిసి వారి చేతుల మీదుగా మంగళసూత్రం, మెట్టెలు, గాజులతో పాటు చీరలను అందించి ఆదుకున్నారు.

పేద విద్యార్థులకు నర్రా ఫౌండేషన్ చేయూత





నవతెలంగాణ-హైదరాబాద్

సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఆర్థికంగా వెనుకబడి ఉన్న పేద విద్యార్థులకు సహాయం చేయాలని భావించేవారు అతి కొద్దిమందే ఉంటారు. ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం కాకూడదని నర్రా ఫౌండేషన్ చైర్మెన్ సుఖేందర్ రెడ్డి అన్నారు. పేద విద్యార్థులైన గుండ్రాన్ పల్లి మండలం, ఏపూర్ కు చెందిన బండి మహేష్ కుమార్తె బండ విన్నూత్నను రామన్న పేట మండలం, జనం పల్లి గురుకుల పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. అదే విధంగా నాగారం మున్సిపాల్టీ, కీసరకు చెందిన విజయ్ కుమార్ కుమా రుడు వర్షిత్ ను కీసర గుట్ట గురుకుల పాఠశా లలో 6వ తరగతిలో చేర్పించారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ -చైతన్యపురి

యూనిమోని సంస్థ నిర్వహిస్తున్న స్టూడెంట్ స్టార్స్ 2023 స్కాలర్ షిప్ కార్యక్రమంలో భాగంగా మే నెల -2023 లక్కీ డ్రాలో గెలిచిన విద్యార్థికి దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో జోనల్ మేనేజర్ టి. శ్రీనివాస్ రెడ్డి సోమవారం బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎర్లీ కాంటెస్ట్ ద్వారా ఆరు లక్షల రూపాయలను ఐదుగురు విద్యార్థులకు, ప్రతినెలా లక్కీ డ్రా ద్వారా మొదటి బహుమతిగా హెచ్ పీ క్రోమ్ బుక్‌ను, రెండో బహుమతిగా ట్రాలీ బ్యాగ్ ను అందజేస్తున్నట్టు తెలిపారు. మే నెల మొదటి బహుమతిని వేముల అరవింద్ గెలుచుకున్నట్టు తెలిపారు. ఈ సంస్థ ద్వారా కస్టమర్లకు ఫారన్ ఎక్స్చేంజ్, ట్రావెల్స్ అండ్ టూర్స్, గోల్డ్ లోన్స్ అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కే శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ చింతల నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈఈఎఫ్ అవార్డు ఎండీకి అందజేత

- సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ అవార్డును జలమండలి గెలుచుకుంది. ఈ అవార్డులను ఎండీ దానకిశోర్‌కు అధికారులు అందజేశారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన్ను కలిసి అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో ఎండీ దానకిశోర్ ఈఈఎఫ్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఇందుకు కృషి చేసిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణలో జలమండలి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికత విధానాలు అమలు చేస్తున్నందుకు ది ఎనర్జీ అండ్ ఎన్విరాన్ మెంట్ ఫౌండేషన్ (ఈఈఎఫ్) వారి "గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ అవార్డు-2023" ని దక్కించుకుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు ఈ నెల 1 వ తేదీన ఎండీకి లేఖ రాశారు. ఈ అవార్డును ఢిల్లీలో జరిగే గ్లోబల్ వాటర్ సమ్మిట్‌లో అందుకోవాల్సిందిగా ఆహ్వానం పలికారు. కేంద్ర జల్ శక్తి, పునరుత్పాదక ఇంధన, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలు, నీతి ఆయోగ్ సంయుక్త సహకారంతో ది ఎనర్జీ అండ్ ఎన్విరాన్ మెంట్ ఫౌండేషన్ (ఈఈఎఫ్) సంస్థ నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ఈ నెల 27న ఢిల్లీలో జరిగింది. ఇందులో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిశోర్‌తో కలిసి ఈఈఎఫ్ సీఈవో డా.అనిల్ గార్గ్ ప్రదానం చేశారు. ఎండీ దానకిశోర్ తరఫున జల మండలి రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్ ఈ అవార్డు అందుకున్నారు. జలమండలి ఇప్పటికే తాగునీటి, మురుగు నీటి నిర్వహణ పద్ధతుల్లో నాణ్యతా యాప్, సేఫ్టీ ప్రొటోకాల్ టీమ్, లోరవాన్, నీటి కాలుష్య నివారణ యంత్రాలు (క్విప్స్) మినీ సివర్ జెట్టింగ్ మిషన్లు లాంటి ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దీన్ని గుర్తించిన ఈఈఎఫ్ జ్యూరీ సభ్యులు జలమండలిని గ్లోబల్ ఇన్నోవేషన్ అవార్డు - 2023కు ఎంపిక చేశారు. ఓఎస్డీలు మనోహరా చారి, టి.వి. శ్రీధర్‌లు పాల్గొన్నారు.

వాటర్ వర్క్స్ ఎండీని కలిసిన కార్పొరేటర్‌లు



నవతెలంగాణ-హాయత్ నగర్

ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్, హాయత్ నగర్, బీ ఎస్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం సోమవారం వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్ట్ దాన కిషోర్‌కు డివిజన్‌లో పలు,కాలనీలలో భూగర్భ డ్రైనేజీ సదుపాయం కోసం వినతిపత్రం అందజేశారు. హాయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, బీఎన్ రెడ్డికార్పొరేటర్ లచ్చి రెడ్డి పాల్గొన్నారు.

సాయి చంద్ కుటుంబానికి అండగా ఉంటాం

- మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి, డాక్టర్ దాసోజు శ్రవణ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దివంగత బీఆర్ఎస్ నేత సాయి చంద్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి, డాక్టర్ దాసోజు శ్రవణ్, కట్టెల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సాయిచంద్ కుటుంబానికి పార్టీ ఫండ్ నుంచి ముఖ్యమంత్రి ప్రకటించిన కోటిన్నర రూపాయిలలో కోటి రూపాయిల ఆర్థిక సహాయాన్ని రజిని సాయచంద్, కూతురు మినాల్, కొడుకు చరిష్ కు గుర్రంగూడాలోని వారి నివాసంలో సోమవారం వారు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచిన దివంగత బీఆర్ఎస్ నేత సాయి చంద్ తన పాటతో తెలంగాణ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న మహా కళాకారుడు అన్నారు. తన ఆట పాటతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ అడుగులో అడుగుగా ప్రతీ బహిరంగ సభల్లో తన ఆటాపాటతో బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమయ్యారన్నారు. దురదృష్టవశాత్తు కాలం చేశాని..ఎ. ఈ నేపథ్యంలో బాధ్యత గల తండ్రి స్థానంలో సాయి చంద్ కుటుంబాన్ని ఆదుకున్నారు కేసీఆర్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో సాయి చంద్ తండ్రి, చెల్లమ్మకు ఎమ్మెల్యే సుమన్ వెళ్లి రూ. 50 లక్షల చెక్ ఇవ్వడం జరిగిందని.. ఇక్కడ కేసీఆర్ ఆదేశాల మేరకు కోటి రూపాయిల చెక్ ని సాయి చంద్ సతీమణి రజనీకి అందజేశామన్నారు. భవిష్యత్‌లో కూడా సాయి చంద్ కుటుంబానికి ఏ లోటు కేసీఆర్ కన్నతండ్రిలా ఉంటారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు కూడ సాయి చంద్ కుటుంబానికి అండగా ఉంటారన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-శామీర్‌పేట
మూడుచింతలపల్లి మండల పరిధిలోని అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన భాను మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి సోమవారం మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు. మంత్రి తరఫున బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు భూపాల్ మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితానర్సింహా ముదిరాజ్, ఉపసర్పంచ్ జహంగీర్, వార్డు సభ్యులు రాజు, నాయకులు నర్సింహా, మలేష్, రమేష్, బాలయ్య, నాగేష్, పోచయ్య, మలేష్, శ్రీపతి శ్రీశైలం, కిష్టయ్య, భిక్షపతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ మందులతో ప్రజలకు ఎంతో ఉపయోగం



నవతెలంగాణ-ఘట్కేసర్
జనరిక్ మందులతో ప్రజలకు ఎంతో ఉపయోగం అని జనరిక్ మెడికల్ షాప్ యజమాని సాయికుమార్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శ్రీమాతా జనరిక్ మెడికల్ మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక తగ్గింపును ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జనరిక్ మందులతో పేద ప్రజలకు మంచి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. తన జనరిక్ షాపు వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక తగ్గింపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వినియోగదారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

'బీఎన్‌రెడ్డి నగర్ సమస్యలను పరిష్కరిస్తా'



నవతెలంగాణ-కాప్రా
చర్లపల్లి డివిజన్‌లోని బీఎన్‌రెడ్డి నగర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ అన్నారు. బీఎన్‌రెడ్డి కాలనీ కమిటీ సభ్యులు సోమవారం పలు సమస్యలపై కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచారు. కార్యక్రమంలో జాన్ రెడ్డి, శంకర్, రాజు నాయకులు పాల్గొన్నారు.

'లక్ష్మీనగర్ సమస్యలను పరిష్కరిస్తా'



నవతెలంగాణ-కాప్రా
చర్లపల్లి డివిజన్‌లోని లక్ష్మీనగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. కాలనీ కమిటీ సభ్యులు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, శివ చరణ్, శేఖర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కొండల్ రెడ్డి, రంజిత్ కాలనీ కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.10 వేల సాయం



నవతెలంగాణ-కాప్రా
మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన నడపి ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో జంపాల్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మధు, మనీష్ పాల్గొన్నారు.

మైసమ్మ కుటుంబ సభ్యులకు రూ.10వేలు సాయం

ఏఎస్‌రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డకు చెందిన మైసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బండారి లక్ష్మారెడ్డి బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో లితున్, వంగ మనోహర్, అజిత్ బాబు, నాయుడు, భాస్కర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు 'దస్ దీన్ కా యాక్షన్ ప్లాన్'



నవతెలంగాణ-బోడుప్పల్
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కమిషనర్ ఇస్లావత్ నమ్మ ఆధ్వర్యంలో వార్డు ఆఫీసర్లు శానిటేషన్ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజల అభ్యర్థన మేరకు రెండో దఫా ప్రతి ఇంటికీ వెళ్లి 26 వార్డుల్లో ప్రతి రోజు 100 ఇండ్లకు చొప్పున 10 రోజుల్లో నగరంలోని అన్ని గృహాలకు డోర్ టూ డోర్ దోమలు మందులు పిచికారి చేయాలన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, నువన్ స్ప్రే, చెరువు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి, వీధుల్లో స్ప్రేయింగ్ మిషన్లతో పిచికారీ చేసి దోమలను నియంత్రించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులకు దోమలే కారణమని, వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అర్వో శ్రీనివాస్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

అరోరాలో ఇన్స్టిట్యూట్‌లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-బోడుప్పల్
అరోరా గ్రూప్ సంస్థల చైర్మెన్ నిమ్మటూరి రాజాబాబు జయంతి సందర్భంగా పర్వతాపూర్‌లోని అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కాలేజీలోని ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, అభయ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని అరోరా గ్రూపు సంస్థల వైస్ చైర్మెన్ నిమ్మటూరి అనుదీప్ ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యారంగంలో రాజబాబు ప్రవేశపెట్టిన ప్రణాళికలను, మార్గదర్శకాలను ప్రతిబింబంప చేస్తామన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూ.. రక్తదానం చేయటంతో ప్రమాదంలో గాయపడినా, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వేణుగోపాల్ రెడ్డి, అభయ బ్లడ్ సెంటర్ ప్రతినిధి హరిదాస్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేస్తాం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకలు, తెలంగాణకు హరితహారం, ఆసరా ఫించన్, గొర్రెల పంపిణీ, బీసీ, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళిత బంధు, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, కారుణ్య నియామకాలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు, సలహాలను పాటిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అమలు పరుస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు జిల్లాలో 100 శాతం లక్ష్యం సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణకు హరిత హారంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటినట్టు తెలిపారు. రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సైతం విజయవంతం చేసినట్టు చెప్పారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు గొర్రెలు సేకరించి పంపిణీని చేస్తామన్నారు. బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాలు జిల్లాలో లబ్దిదారులను గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే లక్ష్యం మేరకు పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీ చేశామన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో కారుణ్య నియామకాలను పూర్తి చేసినట్టు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో విద్యార్థికి గోల్డ్ మెడల్



నవతెలంగాణ-ఉప్పల్
ఫినకోషి శోటోకరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27తేదీల్లో సినీ హీరో సుమన్ తల్వార్ ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ ముంబైలోని ప్రియదర్శిని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో 17 రాష్ట్రాల నుంచి 1400 క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు సుమన్ తల్వార్, జపాన్ నుంచి గ్రాండ్ మాస్టర్ కెవిన్ పునుకోసి మెడల్స్ అందజేశారు. ఇందులో భాగంగా తెలంగాణ నుండి సబ్ జూనియర్స్ కేటగిరిలో హైదబాద్‌లోని ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్‌కు చెందిన మాస్టర్ కొయ్యడ ప్రసాద్ గౌడ్ స్టూడెంట్ ఈ అభిలాష్ గోల్డ్ మెడల్‌తో పాటు కట్ట భాగంలో కాంస్యం పతకం సాధించాడు. ఈ సందర్భంగా కోచ్ కొయ్యడ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. తమ స్టూడెంట్ రెండు ఈవెంట్లో ఫస్ట్ సెకండ్ ప్లేస్ వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.సినీ హీరో సుమన్ చేతుల మీదుగా మెడల్స్ బహూకరించడం ఆనందం ఉందన్నారు. విక్టరీ చోట ఖాన్ కరాటే అసోసియేషన్ ఇండియా వ్యవస్థాపకులు కరాటే మల్లికార్జున్ గౌడ్ తో పాటు తెలంగాణ నుంచి కరాటే మాస్టర్లు విక్టరీ షటర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పునకోషి కోఆర్డినేటర్ ఈ. విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి సంతోష్, మాస్టర్ సాయికిరణ్ అభినందించారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

- మంత్రి మల్లారెడ్డి
- మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ
- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట
ప్రజల కష్టం తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. శామీర్‌పేట్ మండలం బాబాగూడ గ్రామంలో సోమవారం శివాలయం నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎస్సీకాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి కుట్టు మిషన్ శిక్షణ పొందిన 30మంది మహిళలకు ఎన్‌పీసీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

కేసీఆర్ అభివృద్ధిని చూసి బాబాగూడకు చెందిన బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ చేరారు. వారికి మంత్రి మల్లారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో శ్రీనివాస్, మహేందర్, బాలరాజు, ముఖేష్, మురళితో పాటు 50మంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లుబాయిబాబు, జడ్పీటీసీ అనితలాలి, స్థానిక సర్పంచ్ లతారవి, ఎంపీటీసీ అశోక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు సుదర్శన్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి, తాళ్ల జగదీష్ గౌడ్, చాంద్ పాషా, వంగ వెంకట్ రెడ్డి ఉన్నారు.

ఎల్లంపేటకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి



నవతెలంగాణ- మేడ్చల్
మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం గ్రామస్థులు డిపో మేనేజర్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎల్లంపేటకు ఉదయం 8.30 గంటలకు ప్రత్యేక బస్సు సౌకర్యం ఉండేదని చెప్పారు. అట్టి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. సోమారం గ్రామానికి చెందిన బస్సులో మోతాదుకు మించి ప్రయాణికులు వెళ్తున్నారని అన్నారు. దాంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి సమస్యను పరిష్కరించాలని డీఎంను కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోప గణేష్ యాదవ్, వార్డు సభ్యులు నీరుకంటి రమేష్ యాదవ్, సుధాకర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాజిరెడ్డి, తలారి ఎల్లయ్య ముదిరాజ్, తలారి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

'దశల వారీగా అభివృద్ధి పనులు చేస్తాం'



నవతెలంగాణ-కీసర
దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి విలేజ్ గోకుల్ నగర్ కాలనీలో మున్సిపల్ నిధులు రూ. 4 లక్షలతో చేపట్టనున్న డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నాగారం మున్సిపాలిటీలో దశల వారీగా అభివృద్ధి పనులు సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ కళావతి యాదగిరి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పట్టింపు లేని పాలకులను సాగనంపాలి

- కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్
ప్రజా సమస్యలను పట్టించుకోని పాలకులను ఇంటికి సాగనంపాలని కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం బస్తీ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్తీనిద్ర కార్యక్రమంలో భాగంగా రామంతపూర్‌లోని నెహ్రూనగర్, ఇంద్రానగర్, రాజేంద్రనగర్, శ్రీరామ కాలనీ, పాత రామంతపూర్‌లో పర్యటించారు. అనంతరం రాగిడి మాట్లాడుతూ..రామంతపూర్ డివిజన్‌లో అభివృద్ధి శూన్యంగా కనిపిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి పాలకులను ఇంటికి పంపాలన్నారు. నెహ్రూనగర్‌లో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, డ్రయినేజీ సమస్య, మంచినీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని హెచ్చరించారు. మొద్దు నిద్రపోతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు డివిజన్‌లోని ఏ కాలనీలో చూసినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని చెప్పారు. సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ విఫలమయ్యారని రాగిడి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, మహ్మద్ రఫీక్, వినోద్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, పత్తి కుమార్, సంజయ్ జైన్, అబ్దుల్ రషీద్, గణేష్ నాయక్, కుమార్, రవీందర్ రెడ్డి, అశోక్ యాదవ్, ఈశ్వర్, విజయకుమార్, జాంగిర్ బాబా, సురేష్, కరాటే రాఘవ, పెద్దిరెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్ నాయక్, మంజుల, రమారెడ్డి, మున్నీబేగం, భారతమ్మ, సుజాత నాయక్, లక్ష్మీ తదితరులున్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్
చిల్కానగర్ డివిజన్ నార్త్ కల్యాణ్ పురి పార్కులో రూ.19 లక్షలతో చేస్తు న్న అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఏఈ నరసింహారావు, జీహెచ్‌ఎంసీ డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్‌లతో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని అన్ని పార్కులను అత్యాధునిక హంగు లతో అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. కాలనీ అధ్యక్షులు పార్కులో పూర్తిగా ఫెన్సింగ్ లేదని, ఆకతాయిలు రాత్రి వేళలోనికి వచ్చి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే ప్రమాదం ఉందని పూర్తి ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలని కార్పొరేటర్‌కు విన్నవించారు. దీంతో కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ అధికారుల ను పూర్తి ఫెన్సింగ్ త్వరగా నిర్మించాలని ఆదేశించారు. అదేవిధంగా పోలీస్ బీట్ ఏర్పాటు చేయిస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరా జ్, ఎదుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, ముద్దం శ్రీనివాస్, ఫోటో బాలు , కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోగులకు సేవలు అందుబాటులో ఉండాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో
పీహెచ్‌సీలో 24 గంటలు గర్భిణులు, రోగులకు అన్ని అత్యవసర, ఆరోగ్య సేవలను అందుబాటులో ఉండాలని పీహెచ్‌సీ సిబ్బందిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. జవహర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంఅండ్‌హెచ్‌ఓ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు, ఓపీ, ఐపీ, స్టాక్, జెఎస్వై, జెఎస్ఎస్కె, ఏఎన్సీ ఇమ్యునైజేషన్ రిజిస్టర్‌లను, పీహెచ్‌సీలో పారిశుధ్యం, ఫార్మసీ స్టోర్ రూం, ల్యాబ్, డెలివరీ రూం, ఇన్‌పేషెంట్ వార్డులను ముమ్మరంగా తనిఖీ చేశారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాముకాటు, తేలుకాటు వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి వైద్య సేవలను సద్వినియోగం చేసుకునేలా చైతన్యపర్చాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశాలిచ్చారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఘనంగా ఆకుల మహేందర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఉప్పల్
బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ ఆకుల మహేందర్ జన్మదినాన్ని బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల పని చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

మ్యాన్ హెూల్ సమస్యకు సత్వర పరిష్కారం



నవతెలంగాణ-బోడుప్పల్
బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఇక నుండి మ్యాన్ హెూల్ సమస్యకు 24 గంటల్లోనే పరిష్కారం చేస్తామని కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో మ్యాన్ హెూల్ సమస్యను 24 గంటల్లోనే పరిష్కారం చేసే వినూత్న కార్యక్రమాన్ని నగర మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి ప్రారంభించారు. దీనికి ఫ్రీడం ఫర్ మెషిన్ అనే పేరును పెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బోడుప్పల్ నగర పరిధిలో మ్యాన్ హెూల్ సమస్య వస్తే వెంటనే కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేయాలన్నారు.

అలా వచ్చిన ఫిర్యాదుకు 24 గంటల్లోనే పరిష్కారం చేస్తారని అన్నారు. ఫిర్యాదును కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 040-27215959, లేదా బోడుప్పల్ ప్రజా ఫిర్యాదుల విభాగమునకు అంది ంచాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డీఈఈ శారదా, డీఈఈ బాల మురళి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పోరాట అమరులకు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో-కాప్రా
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ కమలానగర్ జిల్లా ఆఫీసులో నివాళి సభ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, కేసీఆర్‌దాసు అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోమటి రవి మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు విద్యుత్తు సంస్థలను ప్రయివేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి విద్యుత్ చార్జీలు భారీగా పెంచారని గుర్తు చేశారు. దానికి వ్యతిరేకంగా ఎందరో పోరాడారని తెలిపారు. ఆ పోరాటంలో తుపాకి తూటాలకు బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శులకు సభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఆ పోరాటంలో అనేకమంది క్షత గాత్రులయ్యా రని పేర్కొన్నారు. హనుమంతు, భాషలు తుపాకి గుండ్లకు గురయ్యారని చెప్పారు. నేడు మోడీ ప్రభుత్వం తిరిగి ఆ విధానాలు ప్రవేశపెట్టిందన్నారు. మతం ముసుగులో ఆదానీ, అంబానీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు, విద్యార్థి సంఘం నాయకులు సంతోష్, శ్రీనివాస్ ప్రసంగించి అమరులకు జోహార్లు అర్పించారు. సభకు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పీబీచారి, వెంకటేశ్వరరావు, శివ నారాయణ, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్, ఎం శ్రీనివాస్, ఉన్ని కృష్ణన్, ప్రసాద్ బాబు, విద్యార్థి నాయకుడు అరుణ్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ..



విద్యుత్ చార్జీలను తగ్గించాలని చేసిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కార్తీక్, జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ..2000 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ ఎంతో మంది గాయపడ్డారని, కొంత మంది తుపాకీ తూటాలకు బలయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రవణ్, అనిల్, బన్నీ, నిఖిల్, శివ, పూజిత, కల్పన, కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య గ్రూప్‌లతో సమావేశమైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం కూకట్‌పల్లి బాలాజీ నగర్, కే పీహెచ్‌బీ, మూసాపేట్, కూకట్‌పల్లి అల్లాపూర్ మహిళా సమాఖ్య గ్రూప్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరు పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను అసలైన లబ్దిదారులకు అందేలా చూడాలన్నారు. అలాగే 10 వేల ఫించన్లు ఉంటే ఈ 9 ఏండ్ల కాలంలో ఇంకో రూ.32 పెంచి మొత్తం 42 వేల మందికి అందిస్తున్నాం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారుల తనిఖీ జరుగుతుందని ఇవి విడతల వారీగా అర్హులైన వారికి అందరికీ అందిస్తామన్నారు.

'ప్రజావాణి' అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజావాణిలో వచ్చే అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన 96 అర్జీలను స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంత్రితో ఎమ్మెల్సీ భేటీ

- ఎమ్మెల్యే టికెట్ కోసమా..?
  వివేకానందతో సంధి కోసమా..?
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా చర్చ
- ఎన్నికల నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు సోమవారం భేటీ అయ్యారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. శంభీపూర్ రాజు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తుండటంతోపాటు ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కొంత కాలంగా పొసగడం లేదు. ఆకస్మికంగా సమావేశం కావడంతో జిల్లాలో చర్చ జరుగుతోంది. మల్కాజిగిరి ఎమ్మెల్యే టికెట్ కోసం అని కొందరు అంటుంటే.. కాదు.. కాదు.. ఎమ్మెల్యే కేపీ వివేకానందతో సంధి కోసం అని మరికొందరు చర్చించుకుంటున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఆశావహుల్లో ఒకరు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఆయన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్‌ను ఆశించి భంగపడ్డారు. 2001లో సీఎం కేసీఆర్ స్ఫూర్తితో బీఆర్ఎస్‌లో చేరిన ఆయన అప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ హోదాల్లో పని చేస్తూ వస్తున్నారు. 2016లో జరిగిన శాసన మండలి ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2022లో మేడ్చల్-మల్కాజిగిరి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మంత్రి కేటీఆర్‌కు సన్నిహితుడిగా కూడా పేరుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ టికెట్ ఆశించగా నిరాశే మిగిలింది. ఇప్పుడు కూడా టికెట్ వస్తుందని ప్రచారం చేస్తున్న సమయంలో మళ్లీ టికెట్ దక్కకపోవడంతో అంతర్మథనంలో పడ్డారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన కొడుక్కి మెదక్ టికెట్ దక్కకపోవడంతో ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. దీంతో మైనంపల్లిని తప్పిస్తారన్న ఊహాగానాలు వచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేరు తెరమీదకు వచ్చింది. అధిష్టానం సైతం పేరును పరిశీలిస్తున్న సమయంలో ఒక్కసారిగా మంత్రి హరీశ్‌రావుతో భేటీ కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది.



ఎమ్మెల్యే వివేకానందతో విభేదాలు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మధ్య కొంత కాలంగా గ్యాప్ ఉంది. ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నట్టు సమాచారం. గతంలో పలు విషయాల్లో ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో దూరం పెరిగింది. అప్పటి నుంచి ఇద్దరూ విడివిడిగా ఎవరి రాజకీయం వారు చేస్తూ వస్తున్నారు. ఎప్పటి నుంచో శంభీపూర్ రాజు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నారు. ఈసారి కూడా అధిష్టానం ఆ టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే వివేకాంద్‌కు కేటాయించడంతో ఎమ్మెల్సీ కొంత అసంతృప్తికి లోనయ్యారు. ఈ నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. వీరిద్దరూ కలిసి ముందుకు వెళ్తారా..? లేదా..? అనే అంశంపై జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

సంధి కోసమా..? టికెట్ కోసమా..?

మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమావేశం చర్చనీయాంశమైంది. మల్కాజిగిరి అభ్యర్థిని మారుస్తారనే సంకేతాలు అందుతుండంతో ఈ టికెట్‌ను తనకు కేటాయించాలని ఎమ్మెల్సీ మంత్రిని కలిసినట్టు గుసగుస వినిపిస్తుంది. ఎలాగైనా టికెట్ వచ్చేలా చూడాలని కోరినట్టు ఒక వినికిడి వస్తుండగా.. ఎమ్మెల్యే కేపీ వివేకానందతో పొసగడం లేదని, టికెట్ రాలేదని నిరాశ చెందొద్దని, కేపీతో కలిసి పని చేసి బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని మంత్రి హరీశ్‌రావు ఎమ్మెల్సీకి సూచించినట్టు మరో కరమైన వినికిడి.

మర్యాదపూర్వక భేటీ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

మల్కాజిగిరి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నట్టు కొన్ని మీడియా, సోషల్ మీడియా సంస్థలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. నేను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పనుల మీదనే మంత్రి హరీశ్‌రావును కలిశాను. మంత్రితో భేటీ సందర్భంగా వేరే విషయాలు ఏమీ చర్చకు రాలేదు. మీడియా తక్షణమే దుష్ప్రచారాన్ని ఆపాలి.

కార్మిక రాజ్యంతోనే పేదల సమస్యలు తీరుతాయి



ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏం.డి యూసుఫ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా ఏఐటీయూసీ కార్మిక నాయకుల 28,29 రెండు రోజుల పాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులను సోమవారం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్‌లో ఎమ్. డి.యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు సూచనల ప్రకారం నడుస్తూ అన్ని ప్రభుత్వ రంగాలను ప్రయివేటు పరం చేస్తూ ప్రజల పైన ఆర్థిక భారం మోపుతున్నారన్నారు. ఇలా ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తుంటే, మరోపక్క పెట్టుబడిదారులు కార్మికులను దోపిడీ చేస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా పెట్టుబడిదారులు లాభం పొందుతూ ప్రజలు మాత్రం నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో ఉన్న కార్మిక చట్టాలను తీసివేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, ప్రజలు తమపై జరుగుతున్న దోపిడీని ఆలోచించకుండా చెయ్యడానికి నేటి రాజకీయ పార్టీలు మతం, కులం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ప్రజల అవసరాలైన విద్య, వైద్యం, ఉద్యోగ భద్రత గురించి మాట్లాడట్లేదని కావున ఏఐటీయూసీ, కమ్యూనిస్టులుగా సమాజ పరిణామాలను తెలుసుకొని ప్రజలకు నిజం చెప్పాల్సిన బాధ్యత ఉందని దానికోసం రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతా యని అన్నారు. కార్మికులు కూడా రాజకీయ అవగాహన పొంది రాజకీయాల్లో పాల్గొని తమ హక్కుల రక్షణ కోసం పాటుపడాలని అన్నారు. ఆర్థిక పరిణామాలు-కోల్పోతున్న కార్మిక హక్కుల పై ప్రముఖ శాస్త్రవేత్త డా. సోమసుందర్, సమాజ పరిణామం పైన ఏఐటీయూసీ కార్యదర్శి బాలరాజ్ బోధించారు. ఈ శిక్షణ తరగతులకు ఉమామహేష్ సమన్వయ చెయ్యగా శిక్షణ తరగతులకు ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు రవిచందర్, జిల్లా అధ్యక్షుడు స్వామి,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్, మున్సిపల్ అధ్యక్షుడు రాములు,డి ఎన్ శేఖర్, వివిధ ప్రాంతాల కార్మిక నాయకులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మల్కాజిగిరి

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ ముందుగా వీహెచ్‌పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారం అనే మూడు ప్రధాన డిమాండ్లను లక్ష్యంగా చేసుకొని ఆగస్టు 28న వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.ఎచ్.పి.ఎస్) స్థాపించి వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల సంక్షేమం కోసం మాత్రమే కాకుండా వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఎన్నో పోరాటాలు చేసింది చేస్తుంది చేస్తూనే ఉంటుందన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి 16వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. వికలాంగుల పెన్షన్ రూ. 6000, 5శాతం జి.ఓ ప్రకారం డబుల్ బెడ్ ఇండ్లు ఇచ్చేంత వరకు ఉద్యమం కొనసాగుతునే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య జాతీయ కోఆర్డినేటర్ షణ్ముఖా రావు, తెలం గాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళ అధ్యక్షురాలు ఏ.మంగమ్మ అజరు అయి జెండా ఆవిష్క రించి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బి. లక్ష్మీ, ఎం.విజయలక్ష్మి, ఆర్.మల్లేశ్, జి.నాగయ్య, జి.నర్సింహ రహిముద్దీన్, లక్ష్మీ కుమారి, సువర్ణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతాం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట/ కేపీహెచ్‌బీ

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతామని సీపీఐ, సీపీఐ(ఎం) వామపక్ష నాయకులు కీలుకాని లక్ష్మణ్, ఈ. ఉమామహేష్‌లు అన్నారు. కుత్బుల్లాపూర్ మం డల సీపీఐ, సీపీఐ(ఎం) కమిటీల ఆధ్వర్యంలో చింతల్ డివిజన్ ఐడీపీఎల్ చౌరస్తాలో ఉన్న విద్యుత్ పోరాట అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగ స్టు 28న రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించా లని వామపక్షాల ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం పై ఆందోళనలు నిర్వహించారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక నియంత లాగా వ్యవహరిస్తుంటే విద్యుత్ ఉద్యమం మరింత ఉధృతంగా మారి చలో అసెంబ్లీ వైపు ర్యాలీగా వెళుతున్న కార్యకర్తలపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆందోళన కారులపై బషీర్ బాగ్ చౌరస్తాలో విచక్ష ణారహితంగా పోలీసులచే కాల్పులు జరిపి ముగ్గురి ప్రాణా లను బలి తీసుకొని వందలాదిమంది కార్యకర్తలు బుల్లెట్ గాయాలతో నెలల తరబడి హాస్పిటల్‌లో వైద్యం చేయిం చుకుని ఆనాడు జరిగిన దురహంకార దమన కాండను గు ర్తు చేసుకుంటూ కాలం గడుపుతున్నారన్నారు. ఆ మహత్తర విద్యుత్ పోరాటంతో ఏ ప్రభుత్వం వచ్చినా విద్యుత్ బిల్లుల జోలికి వెళితే షాక్ కొడుతుందనే భయంతో విద్యుత్ చార్జీలు పెంచడానికి వెనకడుగు వేసాయని తెలిపారు. విద్యుత్తు పోరాట అమరవీరుల సాక్షిగా మతోన్మాద బీజేపీకి బీటీంల వ్యవహరిస్తున్న టీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఏసురత్నం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్ , సీపీఐ(ఎం) చింతల్ డివిజన్ కార్యదర్శి బి.సత్యం, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు అంజ య్య, బీరప్ప, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సెయింట్ పీటర్స్ కళాశాలలో ఓరియంటేషన్ డే



- ఎమ్మెల్యే కె .పి. వివేకానంద్

నవతెలంగాణ-మేడ్చల్

బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను మెరుగు పరచడం ద్వారానే వారి స్వలంభాన సాధపడుతుందని డిప్యూటీ స్పీకర్ తీగుల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీసీ బంధు స్కీంను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సోమవారం సితాఫల మండీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీసీకులాలకు చెందిన వారికీ ఆర్థికంగా ఉపకరించి, స్వయం ఉపాధిని కల్పించేందుకు వీలుగా రూ.లక్ష రూపాయల మేరకు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నామని, గృహ లక్ష్మి పథకంలో భాగంగా సొంత స్థలం కలిగి, పక్కా ఇండ్ల కట్టుకోలేని నిరుపేదలకు రూ.మూడు లక్షల మేరకు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతీ ఇంటికీ వివిధ సంక్షేమ పథకాలను చేర్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. ఈ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, ఆర్.సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి, బీ ఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, ఆర్ డీ ఓ రవికుమార్, జిల్లా బీ సీ సంక్షేమ అధికారి ఆశన్న, సికింద్రాబాద్ నోడల్ అధికారి మైత్రేయి, అధికారులు శ్రీనాథ్, శివ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మంది లబ్దిదారులకు రూ. లక్ష మేరకు ఆర్థిక సాయం చెక్కులను అందించారు.

దళితులకు తలసాని క్షమాపణ చెప్పాలి

డాక్టర్ టీపీసీసీ కార్యదర్శి కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

దళితులకు ప్రభుత్వ పథకాల కేటాయింపులో వివక్ష చూపిస్తున్న సనత్ నగర్ ఎమ్మెల్యే, స్థానిక మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోటనీలిమ డిమాండ్ చేశా రు. పర్సిలాల్‌పేటలో మాజీ కార్పొరేటర్ జె.దేవానంద్, టీపీసీసీ మాజీ జాయింట్ సెక్రెటరీ మల్లం రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చిరంజీవి, నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ జి ఎల్ రమేష్ బాబు, పి చంద్రశేఖర్‌తో కలిసి నిర్వహించిన పార్టీ సమావేశంలో డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.. దళిత బంధు కేటాయింపు కేవలం బీఆర్ఎస్ నాయకులకే జరిగిందని అన్నారు.స్థానికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమ య్యారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో కూడా దళిత గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నియోజక'వర్గంలోని దళిత పిల్లల ఉన్నత చదువుల కోసం రాజీవ్ గాంధీ దళిత స్కాలర్‌షిప్‌ను తన సొంత నిధులతో ప్రకటిస్తున్నటు ఆమె తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్ లోని చుట్టాల్ బస్తీలో మంత్రి శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తమ బస్తీలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, సమస్యను పరిష్కరించాలని మంత్రిని స్థానికులు కోరారు. అదనపు పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని, వారం రోజులలో అదనపు పైప్ లైన్ ఏర్పాటు పనులను ప్రారంభిస్తామని ప్రకటించారు. అదేవిధంగా బస్తీలో సీవరేజ్ లీకేజీ సమస్య పరిష్కరించాలని కోరగా, పూర్తిస్థాయిలో డీ సిల్టింగ్ చేయాల్సి ఉందని అధికారులు మంత్రికి వివరించగా, అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తున్నామని, పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం బస్తీలో సీసీ కెమెరాలు, అవస రమైన ప్రాంతాలలో స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. నాలాలో చెత్త, చెదారం వేయవ ద్దన్నారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఆర్‌డీఓ రవి, డీసీ శంకర్, ఈఈ సుదర్శన్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిష్టోఫర్, ఎలెక్ట్రికల్ ఏడీఈ కృష, వాటర్ వర్క్స్ జీఎం సురేష్, బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రాకేష్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ నగరంలో పెట్టుబడి పెట్టాలని ఉంది

బాలీవుడ్ నటి సోనాల్ చౌహాన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధి చూస్తుంటే తనకు కూడా ఇక్కడ పెట్టుబడి పెట్టాలనే ఆశ పుడుతుందని బాలీవుట్ నటి సోనాల్ చౌహాన్ అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ ఫిల్మ్ నగర్‌లోని మిస్టేక్ సినిమా హీరో అభినవ్ సర్ధార్, శ్రీశైలంహైవేలో నూతనంగా ప్రారంభించిన సర్ధార్ క్షేత్ర డెవలపర్స్ లగ్జరీ విల్లా ప్లాట్స్‌కు సంబంధించిన వెంచర్ బ్రోచర్ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ చాలా అద్భుతంగా ఉందని, ఎత్తైన భవనాలు చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కంపెనీలు సిటీకి వస్తున్నాయన్నారు. ఎయిర్‌పోర్ట్‌కు దిగినప్పటి నుంచి సిటీని చూస్తుంటే విదేశాల్లో ఉన్నట్లే తనకు అనిపించిందని, పెట్టుబడులు పెట్టడానికి హైదరాబాద్ ది బెస్ట్ నగరంగా తనకు అనిపిస్తుందని ఆమె తెలిపారు. నిర్వాహకులు హీరో అభినవ్ సర్ధార్ మాట్లాడుతూ నగరంలో రోజురోజుకు లగ్జరీ ప్లాట్లకు మంచి డిమాండ్ ఉండటంతో తాము కడ్తాల్ సమీపంలో ఈ వెంచర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరెకరాల విస్తీర్ణంలో అన్ని వసతులతో లగ్జరీ విల్లాలను ఇక్కడ నిర్మిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు సమీర్, నిర్మాత లగడపాటి శ్రీధర్, డైరెక్టర్ సన్ని పాల్గొన్నారు.

ప్రయివేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నియంత్రణ చట్టం 2005ను అమలు చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రావు

నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రయివేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నియంత్రణ చట్టం 2005ని అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రావు అన్నారు.ఈ మేరకు సోమవారం ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ అనుబంధ కార్మికుల సమస్యలపై చిక్కడపల్లి లోని అంజయ భవన్ కార్మికశాఖ కార్యాలయంలో లేబర్ కమిషనర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం సెక్యూరిటీ కార్మికులు, వాచ్‌మేన్‌ల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, సెక్యురిటీ సర్వీస్‌లో పనిచేసే గార్డుల మొదలు సెక్యూరిటీ ఆఫీసర్ వరకూ వెల్ఫేర్ బోర్డులో భాగస్వాముల్ని చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నియంత్రణ చట్టం 2005ని వెంటనే అమలు చేసి ఏకాభిప్రాయంతో నిర్ణయించిన సిఫార్సు లైన నైపుణ్యం ఆధారంగా కనీస వేతనాలను సెక్యూరిటీ హౌసింగ్ కార్మికులకు అమలు చేయాలన్నారు. అపోలో యూనియన్ సెక్యూరిటీ యూనియన్ జనరల్ సెక్రెటరీ హెచ్ దామోదర్, బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు సెక్యూరిటీ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ ఆరోగ్యమ్మ, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

'రాబోయే ఎన్నికల్లో మహిళా ఉద్యోగుల సత్తా చూపుతాం

- మహిళ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం
- రెండవ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికై రాస్తారోకో
- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్ పావని



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రెండవ ఏఎన్ఎంలు గత 13 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకుండా వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళ ఉద్యోగుల సత్తా ఏంటో బీఆర్ఎస్ ప్రభుత్వానికి చూపిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని హెచ్చరించారు.రెండవ ఏఎన్ఎంల యూని యన్ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారానికై సోమవారం హిమాయత్ నగర్ ప్రధాన రోడ్డుపై వందలాది మంది ఏఎన్ఎంలు బైఠాయించి రాస్తారోకో, నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పి.ప్రేమ్ పావని మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు గత 13 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు, నిరసనలు చేస్తున్న ఏం పట్టనట్టుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు.రెండవ ఏఎన్ఎంల సర్వీసుల క్రమబద్ధీకరణకు ఎలాంటి చొరవ చూపనందుకు ఈ నెల 16వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు పిలుపునివ్వటం జరిగిందన్నారు.రాష్ట్రంలో అన్ని రకాల వైద్య సేవలు పేద ప్రజలకు అందకుండా ఉంటూ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా రాష్ట్ర ప్రజలను, రెండవ ఏఎన్ఎంలను లెక్క చేయకుండా కేవలం ఎన్నికలు, అభ్యర్థుల ప్రకటన, ఓట్లు సాధించడం అనే అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అదే ఆలోచనతో తిరగడం సిగ్గుచేటని విమర్శించారు.అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అసెంబ్లీ రద్దు కాకముందే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల ప్రచారం చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ మహిళ ఉద్యోగుల సమస్యలపై లేదని విమర్శించారు. సెప్టెంబర్ 5వ తేదీ లోగా రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, యూనియన్ నాయకురాళ్లు గుణవతి, తిరుపతమ్మ, పి.ఆండాలు, మంజుల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం నిలిపివేయాలి

ప్రభుత్వానికి బాధిత కుటుంబం విజ్ఞప్తి



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం నిలిపివేయాలని బాధిత కుటుంబ సభ్యులు సునీల్ శర్మ, సరోజ్ శర్మ, జ్యోతి శర్మలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 13 ఏళ్ల క్రితం బేగం బజార్ జెన్సీచోరైలో తాము నిర్మించుకున్న ఇంటి నెం.(14-9-6/9/ఎ) పక్కన ఉన్న 23 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా తమ ఇంటికి వెంటిలేషన్ రాకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్న ఇంద్రపాల్ సింగ్, ఎల్.సోనావతిలపై ప్రభుత్వం చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు కోరారు. 35 గజాలకు జీహెచ్ ఎంసి పర్మిషన్ తీసుకొని 65 గజాల్లో రెండు అంతస్తుల నిర్మాణం చేపట్టారన్నారు. ఈ మేరకు సోమవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్రమ ఇంటి నిర్మాణం ఆపాలని జూనియర్ సివిల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని, అక్రమ నిర్మాణం అడ్డుకుంటున్న తమపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు పెట్టి వేధిం పులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జీహెచ్ఎంసి అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుప్పటికి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడం లేదని వాపోయారు. కబ్జాదారులతో జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కు అయ్యి అక్రమ నిర్మాణానికి ఒడిగట్టారన్నారు.గత ఏప్రిల్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ 15రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఇప్పటివరకు పట్టించుకోవడంలేదన్నారు. ఈ విషయంలో సిఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్‌లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సొంత పార్టీ ఎమ్మెల్యే ఆరోపణలను ఖండించరేం?

-మాజీ ఎంపీ రవీంద్ర నాయక్



నవతెలంగాణ-బంజారాహిల్స్

సొంత పార్టీ సీనియర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి హరీష్ రావుపై చేస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు ఖండించడం లేదని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సోమవారం సమావేశంలో ముఖ్యమంత్రి ఆయన కుటుంబ సభ్యులు మోస పూరితమైన చర్యలపై తీవ్రంగా మండిపడ్డారు. నమ్మిన వాళ్లను నట్టేట ముంచే మనస్తత్వం సీఎం కేసీఆర్ అని, సాధారణ జీవితం నుంచి వేల కోట్లకు ఎలా ఎదిగారని ప్రశ్నించారు. సాక్షాత్తు అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే బాహాటంగా ట్రంకు పెట్టె, రబ్బర్ చెప్పులతో వచ్చిన హరీష్‌కు కోట్లాది రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తుంటే మిన్నకుండిపోవడం ఏమిటని అన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ జరిపించి నిజాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళ నాయకుల పట్ల కేసీఆర్ వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరమన్నారు. గిరిజన మహిళపై పోలీసులు చేసిన దాడి విచారకరమని, అర్ధరాత్రి మహిళను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి చితకబాదిన వారిపై ఇప్పటికి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.

ఈనెల 31 నుంచి గ్రాండ్ నర్సరీ మేళా



- ఆరు రోజుల పాటు ఆల్ ఇండియా హార్టీకల్చర్, అగ్రికల్చర్ షో
- నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ప్రదర్శన బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-అంబర్‌పేట

నేడు మొక్కలు నాటడం అంటే రాబోయే తరాలకు మం చి భవిష్యత్తు ఇవ్వడమేనని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం మంత్రి హరీష్ రావు 14వ గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్ ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో అల్ ఇండియా హార్టీకల్చర్, అగ్రికల్చర్ షో 31నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆరురోజులపాటు నిర్వహించే ఈషోలో హార్టీకల్చర్ ఉత్పత్తులు, పండ్లు, కూరగాయల తోటలు, ఎరువులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, అగ్రికల్చర్ ఎనర్జీ సేవింగ్ టెక్నా లజీ, అగ్రికల్చర్ సైన్స్, ఎడ్యుకేషన్, ఫుడ్‌ఇండస్ట్రీ ఉత్పత్తులు ప్రదర్శిస్తారని, హాట్ క్లైమెట్ యాపిల్, డ్రాగన్ ఫ్రూట్, న్యూవెరైటీ ప్లాంట్స్, హైడ్రోఫోనిక్, టెర్రస్ గార్డెనింగ్, వర్టీకల్ గార్డెనింగ్ వంటి నూతన టెక్నాలజీ ఈ షోలో ప్రదర్శిస్తారని చెప్పారు. దేశ వ్యాప్తంగా 150కు పైగా నర్సరీ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా వెస్ట్ బెంగాల్‌లోని డార్జిలింగ్, కోల్ కతా, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, మహారాష్ట్రలోని ముంబయి, పూణే, షిర్డీ, కర్ణాటకలోని బెంగుళూరు, తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూర్, ఆంధ్ర ప్రదేశ్‌లోని కడియం ఇతర ప్రాంతాలతో పాటు రాష్ట్రం నుంచి వచ్చిన ప్లాంట్స్ ప్రదర్శిస్తారన్నారు. ఈ మేళా ఇన్‌చార్జి ఖాలీద్ అహ్మద్ మాట్లాడు తూ నెక్లెస్‌రోడ్‌లో 31 నుంచి సెప్టెంబరు 5వ తేదీ వరకు ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, టిష్యకల్చర్ వెరైటీ డేట్ ఫామ్ ప్రత్యేక అందుబాటులో ఉంటుందని వివరించారు.

ఆసరా పింఛన్ల మంజూరు పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ- సిటీ బ్యూరో

వారం రోజులలో ఆసరా పింఛన్ల మంజూరును పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సాంఘిక సంక్షేమ శాఖ ఇండ్ల స్థలాల పంపిణీ, గృహ లక్ష్మి, జిఓ 59 , నోటరీ డాక్యు మెంట్స్, రెగ్యూలరైజేషన్, కంపాసినెట్, అపాయింట్మె ంట్స్, బిసి, మైనారిటీ, దళిత బంధు, ఇతర అంశాల పై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిఓ 59నకు సం బంధించిన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ విలువ కలిగిన స్థలాలను ఆక్రమించిన వాటి రిజిస్ట్రేషన్ లు త్వరగా పూర్తి చేయాలనన్నారు. దళిత బంధు, మైనారిటీ బంధు, బిసి బంధులో లబ్దిదారులను ఎంపిక కొరకు త్వరగా పరిశీలన పూర్తి చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆసరా పెన్షన్లు లబ్దిదారుల ఎంపిక ను త్వరగా పూర్తి చేయాలనన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, బీసీ వెల్ఫేర్ అధికారి ఆశన్న, ఎస్సి కార్పొరేషన్ ఈ డి రమేష్, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ఇలియాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజలు సమర్పించే దరఖాస్తులపై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీ కరించాలని, ఎప్పటి ఫిర్యాదు అప్పుడే పరిష్కరించాలనన్నారు. ప్రజావాణిలో మొత్తం 451 దరఖాస్తులు వచ్చాయని, అందులో హౌజింగ్‌కు సంబంధించి 410 ఉండగా, ఇతర శాఖలవి 41 దరఖాస్తులు వచ్చాయన్నారు. హైదరాబాద్ ఆర్‌డిఓ సూర్యప్రకాష్, జిల్లా ప్రణాళిక అధికారి సురేందర్, బీసీ వెల్ఫేర్ అధికారి ఆశన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముజీబ్ ఆధ్వర్యంలో ఎంఎన్ జె క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ- సిటీబ్యూరో

టీఎన్జీయూస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థా పకులు డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం ఎం.ఎన్.జే.క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో 500 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరుమీద ప్రతి నెల నాలుగుసార్లు క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం చేయడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. దానంలో అతి ముఖ్యమైనది అన్నదానము అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర యూనియన్ నాయకులు పర్వతాలు, జిల్లా సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, ఖాలీద్ అహ్మద్, ముఖీం ఖురేషి, ఆసుపత్రి సభ్యులు శేఖర్, నాలుగో తరగతి యూనియన్ నాయకులు ఎం.ఏ.ముజీబ్, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, మొహమ్మద్ హబీబ్ చావుష్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మద్యం మత్తులో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్

అందులో ఇద్దరు యువతులు



నవ తెలంగాణ - ముషీరాబాద్

మద్యం మత్తులో దురుసుగా ప్రవర్తిస్తూ రోడ్డుపై హల్‌చల్ చేసిన ఏడుగురు విద్యార్థుల ను ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ శ్రీనివాస్ టెక్స్ టైల్స్ సమీపంలో మోతాదుకు మించి మద్యం సేవించిన ఐదుగురు యువకులు ఇద్దరు యువతులు మద్యం మత్తులో అటువైపుగా వెళ్తున్న వారితో దురుసుగా ప్రవర్తిస్తూ కట్టెలు రాళ్లతో దాడికి పాల్పడుతూ భయానక వాతావరణం సృష్టించారు. బస్తీ వాసులు గమనించి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకొనే ప్రయత్నం చేయగా మద్యం మత్తులో ఉన్న యువకులు పోలీసు వారితో కూడా దురుసుగా ప్రవర్తించారు. పోలీసులు వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, వారికి రెండు రోజుల జైలు శిక్ష యువతులకు ఒక రోజు జైలు శిక్ష విధించారు.

నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం పురుషులకే పరిమితమైన అనేక రంగాల్లో దూసుకెళుతున్నారు. ఇటీవలె చంద్రయాన్ 3లో శక్తిమేర శ్రమించి ఆ విజయంలో భాగస్వాములయ్యారు. ఎదురవుతున్న అడ్డంకులు దాటుకుంటూ తమ సత్తా చాటుకుంటున్నారు. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని ఆసరా చేసుకుని తామేంటో నిరూపించుకుంటున్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అలాగే క్రీడల్లోనూ నిలదొక్కుకుంటున్నారు. ఈ రోజు **జాతీయ క్రీడా దినోత్సవం** సందర్భంగా క్రీడా రంగంలో రాణిస్తున్న మన తెలంగాణ అమ్మాయిల గురించి తెలుసుకుందాం...



క్రీడల్లో రాణులు మన బిడ్డలు



శ్రీజ ఆకుల... మన రాష్ట్రానికి చెందిన ప్రఖ్యాత టేబుల్ టెన్నిస్ క్రీడా కారిణి. ఈమె 2022 ఏప్రిల్‌లో జరిగిన 83వ సీనియర్ జాతీ య, అంత ర్రాష్ట్రీయ టేబుల్ టెన్నిస్ పోటీల లో మహిళల సింగిల్స్, మహిళల డబుల్స్‌లో విజేతగా నిలిచింది. అదే ఏడాదిలో జరి గిన కామన్వెల్త్ క్రీడలలో ఆచంట శరత్ కమల్తో మిక్స్ డ్ డబుల్స్‌లో స్వర్ణాన్ని సాధించింది. హైదరాబాద్ క్రీడాకారులు టేబుల్ టెన్నిస్‌లో జాతీయ ఛాంపియన్‌గా అవతరించి ఆరు దశాబ్దాలు అవుతుంది. మీర్ ఖాసింఅలీ 1964లో మొదటి సారిగా జాతీయ టైటిల్‌ను గెలుచుకున్నాడు. అప్పటి నుండి అతను ఒక్కడే. 58 ఏండ్ల తర్వాత మరో హైదరాబాదీ జాతీయ ఛాంపియన్‌గా అవతరించింది. 23 ఏండ్ల ఆకుల శ్రీజ మౌమా దాస్‌ను ఓడించి మహిళల టైటిల్‌ను గెలుచుకుంది. తెలుగు మాట్లాడే రెండు రాష్ట్రాల నుంచి ఈ ఘనత సాధించిన ఏకైక మహిళగా చరిత్రలో ఆమె పేరు నిలిచిపోయింది. కోచ్ సోమనాథ్ ఘోష్‌తో కలిసి పదేండ్లపాటు కష్టపడి పనిచేసిన శ్రీజ తన విజయాన్ని తన కోచ్‌లకు అంకితం చేసింది.

జరీన్ నిఖత్... 1996 జూన్ 14న తెలంగాణలోని నిజామాబాద్‌లో ఎండి జమీల్ అహ్మద్, పర్వీన్ సుల్తానా దంపతులకు జన్మించింది. 13 ఏండ్ల వయసులో బాక్సింగ్ ప్రారంభించింది. ఈమెకు తండ్రి పూర్తి సహకారం అందించారు. మేరీకోమ్‌ను స్పూర్తి ప్రదాతగా భావించేది. హైదరాబాద్‌లోని ఏవీ డిగ్రీ కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో జలంధర్‌లో జరిగిన అఖిల భారత అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో ఆమె బెస్ట్ బాక్సర్ ఛాంపియన్ షిప్ సాధించింది. 2009లో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐవీ రావు ఆధ్వర్యంలో వైజాగ్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందేందుకు ఈమెకు అవకాశం లభించింది. 2010లో ఈరోడ్‌లో జరిగిన నేషనల్స్‌లో 'గోల్డెన్ బెస్ట్ బాక్సర్‌గా' గుర్తింపు తెచ్చుకుంది.

2010లో నేషనల్ సబ్ జూనియర్ మీట్‌లో జరీన్ తొలి బంగారు పతకాన్ని గెలుచుకుంది. 2011 టర్కీలో జరిగిన మహిళల జూనియర్, యూత్ వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో, ఫ్లై వెయిట్ విభాగంలో తొలి అంతర్జాతీయ బంగారు పతకాన్ని సాధిం చింది. టర్కిష్ బాక్సర్ ఉల్కు డెమిర్‌తో పోరాడి మూడు రౌండ్ల తరువాత 27:16 తేడాతో ఆమెపై గెలిచింది. 2014లో సెర్బియా లోని నోవి సాడ్‌లో జరిగిన మూడవ నేషన్స్ కప్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో బంగారు పతకం సాధించింది. 51 కిలోల విభాగంలో రష్యాకు చెందిన పాల్టేవా ఎకాటెరినాను ఓడించింది. అలాగే 2015లో అస్సాంలో జరిగిన 16వ సీనియర్ ఉమెన్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధిచింది. కొన్నేండ్ల విరామం తర్వాత 2019లో బ్యాంకాక్లో జరిగిన థాయిలాండ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో రజతం సాధించి మరో అంతర్జాతీయ పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది.



గొంగడి త్రిష... భద్రాచలం ప్రాంతానికి చెందిన ఈ 17 ఏళ్ల అమ్మాయి అండర్ -19 టీ20 వరల్డ్ కప్‌లో అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. బ్యాటింగ్‌తో పాటు అవసరమైన సందర్భాల్లో బౌలింగ్‌లోనూ రాణించి టీమిండియా వరల్డ్‌కప్ విజయంలో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 24 పరుగులు చేసి టాప్‌స్కోరర్‌గా నిలిచింది. లక్ష్యం తేలికే అయినా ఓపెనర్లు త్వరగా ఔట్ కావడం, దీనికి తోడు విపరీతమైన ఒత్తిడి మధ్య పిచ్‌ను అర్థం చేసుకుని, పరిస్థితులకు తగినట్లుగా నిలకడగా ఆడి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ పోటీలో తుదికంటా క్రీజులో ఉండి జట్టును విజయతీరాలకు చేర్చింది. అంతకుముందు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన ఇంగ్లండ్ కెప్టెన్‌ను చురుకైన క్యాచ్‌తో ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపుతిప్పింది. ఈ టోర్నీలో మొత్తం 7 మ్యాచ్‌ల్లో 116 పరుగులు చేసింది త్రిష. అందులో స్కాట్లాండ్‌పై మెరుపు అర్ధశతకమూ ఉంది. కాగా టీమిండియా ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడంలో కీ రోల్ పోషించిన త్రిషపై అందరి నుండి ప్రశంసలు అందుకుంది. రోజూ తండ్రితో కలిసి జిమ్‌కు వెళ్లేది త్రిష. అక్కడే క్రికెట్ ప్రాక్టీస్ చేసేదట. గొంగడి రామిరెడ్డి స్వతహాగా హాకీ క్రీడాకారుడు. అయితే కొన్ని కారణాలతో దేశానికి ప్రాతినిథ్యం వహించాలన్న ఆయన కల సాకారం కాలేదు. అందుకే కూతురు రూపంలో తన కలను నెరవేర్చుకోవాలనుకున్నాడు. కూతురుకు మెరుగైన క్రికెట్ శిక్షణను అందించాలని కుటుంబ సభ్యులతో కలిసి సికింద్రాబాద్‌కు వచ్చి స్థిరపడ్డాడు. ఇందుకోసం భద్రాచలంలో తన పేరిట ఉన్న జిమ్‌ను సగం ధరకు అమ్మేశాడు. ఇక ట్రైనింగ్ ఖర్చులకోసం భూమిని కూడా అమ్ముకున్నాడు. తన కోసం హైదరాబాద్‌కు వచ్చిన తల్లిదండ్రుల త్యాగాన్ని త్రిష వృథా చేయకూడదనుకుంది. తన వంతు కష్టపడింది.

గూగులోత్ మమత... నిజామాబాద్‌కు చెందిన సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి. కోచ్ డాక్టర్ కృష్ణ ప్రత్యేక శిక్షణలో 23 సెప్టెంబర్ నుండి 08 అక్టోబర్ 2023 వరకు చైనాలో జరగనున్న ఏషియన్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ ఛాంపి యన్షిప్ పోటీ లకు ఎంపి కయ్యింది. 2016 నుండి సాఫ్ట్‌బాల్ జాతీయ క్రీడలో పాల్గొంటుంది. ఇప్పటి వరకు 20 సార్లు జాతీయ పోటీలలో పాల్గొని పలుమార్లు ఉత్తమ క్యాచర్‌గా ప్రత్యేక బహు మతిని అందుకొని జట్టు విజ యానికి కృషి చేసింది.



నిజామాబాద్ జిల్లా సుద్ద పల్లిలోని సాంఘిక సంక్షేమ స్పోర్ట్స్ అకాడమీలో నీరజ రెడ్డి ఆధ్వర్యంలో సాఫ్ట్‌బాల్ క్రీడలో స్పెషల్ ట్రైనింగ్ తీసుకుంది. మమత గత 8 ఏండ్లుగా జాతీయస్థాయిలో క్రీడా కారిణిగా రాణిస్తోంది. వివిధ కేటగిరీల్లో ఇప్పటి వరకు మొత్తం 18 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సొంతం చేసుకుంది. అదే విధంగా ఉత్తమ క్యాచర్‌గా అవార్డులను దక్కించుకుంది. 2022 గుజరాత్‌లో జరిగిన 36వ నేషనల్ గేమ్స్‌లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచింది. చైనాలో జరిగిన జూనియర్ ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత జట్టు తరఫున పాల్గొంది. ప్రస్తుతం భువనగిరి సాంఘిక సంక్షేమ ఆర్మీ ఫోర్స్ ప్రిపరేటరీ డిగ్రీ కళాశాలలో బి.ఏ చదువుతుంది.

బుద్ధా అరుణా రెడ్డి... ప్రముఖ జిమ్నాస్టర్ క్రీడాకారిణి. 2018 మెల్బోర్న్‌లో జరిగిన ప్రపంచ జిమ్నాస్టిక్స్ పోటీలో భారతదేశం తరపున మెదటి సారిగా కాంస్య పతకం గెలచు కొని చరిత్ర సృష్టించింది.



ఈమె 1995, డిసెంబర్ 25న సుభద్ర, నారాయణ రెడ్డి దంపతులకు హైద్రాబాద్లో జన్మించారు. తండ్రి వృత్తి రీత్యా అకౌంటెంట్. తల్లి గృహిణి. తన ఇంటర్ విద్యని 2013లో బషీర్‌బాగ్‌లోని సెయిట్ మేరీస్ జూనియర్ కాలేజీలో పూర్తి చేసింది. ఇదే కాలేజ్‌లో తన డిగ్రీ విద్యను కూడా పూర్తీ చేసింది. తండ్రి అరుణను ఐదేండ్ల వయసులోనే కరాటేలో చేర్పించాడు. అందులో ప్రతిభ చాటిన తను రెండేండ్ల లోపే బ్లాక్‌బెల్ట్ సాధించింది. అయితే అరుణ శరీరం జిమ్నాస్టిక్స్‌కు సరిపో తుందన్న సలహా మేరకు తర్వాత అందులో చేర్చాడు తండ్రి. నిజానికి మొదట్లో జిమ్నాస్టిక్స్ అంటే అంత ఆసక్తి లేకున్నా తండ్రి మాట ప్రకారం అందులోనే సాధన చేసింది. వయసు పెరిగే కొద్దీ ఆటపై ఆసక్తి పెరిగి పదేండ్ల వయసులోనే జాతీయ స్థాయి పోటీల్లో సత్తా కనబరిచి 12 ఏండ్ల వయసులోనే 2007 జాతీయ క్రీడల్లో వాల్ట్ విభాగంలో పతకం గెలిచుకొని తన సత్తాను నిరూపించుకుంది.2013, 2014, 2017లో ప్రపంచ జిమ్నాస్టిక్ పోటీలో పాల్గొంది. అయితే ఈ పోటీలో అరుణ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2018లో నిర్వహించిన ప్రపంచ జిమ్నాస్టిక్ పోటీలో భారతదేశం తరఫున పాల్గొని కాంస్య పతకం సాధించి ఈ పోటీలో గెలిచిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది.

అగసర నందిని... నందిని నాలుగేండ్ల క్రితమే అథ్లెటిక్స్‌లో శిక్షణ ప్రారంభించింది. ఏప్రిల్ 2018లో గచ్చిబౌలి స్టేడియంలో ప్రాక్టీస్ కోసం వెళ్ళినప్పుడు అసిస్టెంట్ కోచ్‌లలో ఒకరు ఆమె ప్రదర్శనకు ముగ్దులయ్యారు. అతను ఆమెను ప్రధాన కోచ్ నాగపురి రమేష్ వద్దకు తీసుకెళ్లాడు. అతను వెంటనే ఆమెను తన అకాడమీలో చేరమని అడిగాడు. అథ్లెటిక్స్- హర్డిల్స్, లాంగ్ జంప్‌లలో ఆమె ప్రయాణం ప్రారంభమైంది. అప్పటి నుంచి ప్రతి ఏటా 10-12 పతకాలు సాధిస్తూనే ఉంది. అకాడమీలో చేరిన మూడు నెలల్లోనే తొలి జాతీయ పతకం సాధించింది నందిని. ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికవ్వ డమే కాకుండా 75శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది.



సాంఘిక సంక్షేమ పాఠశాలలో చేరక ముందు నందిని కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేది. ఆమె తండ్రి టీ దుకాణం నడిపేవాడు. తల్లి గృహిణి. ఆ రోజుల్లో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. సాంఘిక సంక్షేమ పాఠశాలకు మారిన తర్వాత ఆమెకు మంచి ప్రోత్సాహం లభించింది. "నా తల్లిదండ్రులు పెద్దగా చదువుకోలేదు. అందుకే మొదట్లో నా ప్రపంచ ఛాంపియన్‌షిప్ గురించి వారు అర్థం చేసుకోలేకపోయారు. తర్వాత దీని గురించి నా అన్నలు వారికి వివరించి, సంతోషించారు" అని నందిని చెప్పింది. జూనియర్ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో నందినికి ఇది రెండోసారి.

ఇషా సింగ్... హైదరాబాద్‌కు చెందిన షూటర్. సచిన్ ర్యాలీ డ్రైవర్. షూటింగ్ కన్నా ముందు ఇషాకు గో కార్టింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్, స్కేటింగ్‌లో క్రీడల్లో కూడా ప్రవేశం ఉంది. గచ్చిబౌలీ స్టేడియంలోని షూటింగ్ రేంజ్‌ను చూసిన తర్వాత షూటింగ్ పట్ల ఎక్కడ లేని ఆసక్తిని ప్రదర్శించిన ఆమె దాన్నే కెరియర్‌గా ఎంచుకుంది. స్టేడియంకి వెళ్లాలంటే గంటల కొద్దీ ప్రయాణం చెయ్యాలి. మరో దారి లేకపోవడంతో రైల్లో వెళ్ళేది. అయితే ఇంటి వద్ద ప్రాక్టీస్ కోసం ఆమె తండ్రి పేపర్ టార్గెట్ రేంజ్‌ను సిద్ధం చేశాడు. ఆ తర్వాత ఆమె మహారాష్ట్రలోని పూణెలో ఒలింపిక్ మాజీ విజేత గగన్ నారంగ్ నిర్వహిస్తున్న గ్లోరీ అకాడమీకి శిక్షణ కోసం వెళ్ళింది. బిడ్డ వెన్నంటి ఉంటూ ప్రోత్సహిస్తున్న ఆమె తండ్రి మెటార్ స్పోర్ట్స్ దుకాణాన్ని నడుపుతున్నాడు. తండ్రి, కూతుళ్లు ఇద్దరూ పోటీల కోసం వెళ్లినప్పుడు క్రీడా సామాగ్రి దుకాణాన్ని తల్లి శ్రీలత చూసుకుంటుంది. దేశంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే 18 ఏండ్లలోపు పిల్లలకు ఇచ్చే అత్యుత్తమ పుర స్కారం ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌ను కూడా ఇషా అందుకుంది. 2014లో షూటింగ్ కెరియర్‌ను ప్రారంభిం చిన ఇషా కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌గా నిలి చింది. అయితే జాతీయ స్థాయిలో మాత్రం రాణిం చేందుకు మరో మూడేండ్లు పట్టింది. కేరళలోని తిరువ నంతపురంలో జరిగిన 62వ జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో 10మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కామన్ వెల్త్ గేమ్స్, యూత్ ఒలంపిక్స్‌లో స్వర్ణ పతక విజేత మను భకర్, షూటర్ హీనా సిద్ధు కన్నా మెరుగైన ప్రదర్శన చేసి స్వర్ణపతకం సాధించింది. అలా 13 ఏండ్ల వయసులోనే సీనియర్ విభాగంలో ఛాంపియన్‌గా నిలిచింది. అటు జూనియర్ ఇటు సీనియర్ విభాగంలో మొత్తం ఐదు పతకాలు పొందింది. ఆ ప్రదర్శనతో మరింత కష్టపడితే దేశానికి పతకాలు సాధించగలనన్న విశ్వాసం ఆమెలో ఏర్పడింది.



ఎన్టీఆర్ స్మారక నాణెం

(మొదటిపేజి తరువాయి)

వ్యక్తం చేశారని ఆమె పేర్కొన్నారు. 'మనుషులంతా ఒక్కటే' అంటే మనుషులంతా సమానమే అనే సినిమాతో సామాజిక న్యాయం, సమానత్వమనే సందేశాన్ని వినిపించారు. ప్రజాసేవకుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్‌కు ఉన్న ఆదరణ అంతే స్థాయిలో ఉందని రాష్ట్రపతి అన్నారు. ఆయన తన అసాధారణ వ్యక్తిత్వం, కృషితో దేశ రాజకీయాల్లో అద్వితీయమైన అధ్యాయాన్ని సృష్టించారు. ఆయన ప్రారంభించిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నేటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఎన్టీఆర్ స్మారక నాణెం తీసుకొచ్చినందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖను రాష్ట్రపతి అభినందించారు. ఆయన అద్వితీయమైన వ్యక్తిత్వం ప్రజల హృదయాల్లో, ముఖ్యంగా తెలుగు ప్రజల హృదయాల్లో ఎప్పుడూ ముద్రితమై ఉంటుందని ఆమె అన్నారు. ఎన్టీఆర్ తెలుగు సినిమాలతో భారతీయ సినిమా, సంస్కృతిని సుసంపన్నం చేశారన్నారు. ఆయన తన నటనతో రామాయణం, మహాభారతాలలోని ప్రముఖ పాత్రలకు ప్రాణం పోశారు. ఆయన పోషించిన రాముడు, కృష్ణుడు పాత్రలు ఎంత సజీవంగా మారాయంటే జనాలు ఎన్టీఆర్‌ను ఆరాధించడం మొదలుపెట్టారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీలు రఘురామ కృష్ణరాజు, కనకమేడల రవీంద్ర కుమార్, గల్లా జయదేవ్, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు హాజరయ్యారు. యువగళం పాదయాత్రలో ఉన్నందున లోకేష్, అలాగే ఇతర కారణాలతో ఆయన భార్యా బ్రహ్మణి, సినీ నటులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ తదితరులు గైర్హజరు అయ్యారు.

ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నాణెం

స్వర్గీయ ఎన్‌టి రామారావు స్మారక నాణెం ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో లభిస్తుందని కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ విఎన్ఆర్ నాయుడు ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేసిన ఎన్టీఆర్ స్మారక నాణెం హైదరాబాదులోని మింట్ కార్యాలయంలో కూడా దొరుకుతుందన్నారు. ఎన్టీఆర్ స్మారక నాణేం 12 వేల కాయిన్స్ ఇప్పటి వరకు ముద్రణ వేశామని చెప్పారు. రూ.100 నాణేంలో 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్‌తో తయారుచేసినట్టు వెల్లడించారు. రూ.100 తయారు చేసేందుకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందన్నారు. హైదరాబాద్ మింట్‌లో మొదటిసారిగా ఎన్టీఆర్ స్మారక నాణాన్ని తయారు చేసినట్టు విఎన్ఆర్ నాయుడు తెలిపారు.

నోటరీ స్థలాల క్రమబద్ధీకరణ

- దరఖాస్తుల స్వీకరణకు విస్తృత ప్రచారం నిర్వహించాలి
- కారుణ్య నియామకాలను చేపట్టాలి: కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నోటరీ స్థలాల క్రమబద్దీకరణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించిన మేరకు జీఓనెంబర్ 84ను విడుదల చేశామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని కోరారు. వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన విచారించి క్రమబద్ధీకరణ చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆమె ఆదేశించారు. జీఓ నెంబర్ 59 కింద ఇప్పటికే నోటీసులు అందుకున్న వారి నుంచి రెగ్యులరైజేషన్‌కు నిర్ణయించిన మొత్తాన్ని జమ చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చేనెల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలుచేస్తున్న పలు సంక్షేమ పథకాల పురోగతిని సీఎస్ సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలు, తెలంగాణకు హరితహారం, దశాబ్ది సంపద వనాలు, గొర్రెల పంపిణీ, బీసీ, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళిత బంధు, భూ పట్టాల పంపిణీ, సామాజిక భద్రతా పెన్షన్లు, కారుణ్య నియామకాలు, నోటరీ భూముల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై కలెక్టర్లతో ఆమె సమీక్షించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఇటీవల చేపట్టిన కోటి మొక్కల నాటే కార్యక్రమంలో లక్ష్యానికి మించి మొక్కలను నాటామని తెలిపారు.

స్వాతంత్ర్య సమరయోధులపైనా వివక్షే

- వారి త్యాగాలు ప్రజలకు తెలియాలి
- కార్పొరేట్ మీడియా వాస్తవాలు దాచేస్తోంది : 'ఆఖరి యోధులు' పుస్తకావిష్కరణలో పాలగుమ్మి సాయినాథ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

స్వాతంత్ర్య సమరయోధులపైనా చరిత్ర వివక్షనే ప్రదర్శించిందని మెగసెసే అవార్డు గ్రహీత, ప్రముఖ జర్నలిస్ట్ పాలగుమ్మి సాయినాథ్ అభిప్రాయపడ్డారు. గ్రామ, తండా, పట్టణ స్థాయిల్లో బ్రిటీషర్లకు వ్యతిరేకంగా స్థానిక పోరాటాలు చేసిన యోధుల జీవిత చరిత్రల్ని ప్రజలకు పరిచయం చేసేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా లేవన్నారు. పాలగుమ్మి సాయినాథ్ ఆంగ్లంలో 'లాస్ట్ హీరోస్' శీర్షికతో రాసిన పుస్తకాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ 'ఆఖరి యోధులు' పేరుతో తెలుగులోకి అనువాదం చేశారు. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన ఈ పుస్తకాన్ని సోమవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆవిష్కరించి, తొలి ప్రతిని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పాలగుమ్మి సాయినాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండేండ్ల క్రితం ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ పేరుతో రూ.110 కోట్లను కేటాయించిందని తెలిపారు. అదే పేరుతో కేంద్ర ప్రభుత్వం ఓ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసిందనీ, దానిలో స్వాతంత్ర్య పోరాట యోధుల కథలు, ఫోటోలు, ఫీచర్లు వంటివి ఏవీ లేవన్నారు. కేవలం ఆ వెబ్‌సైట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ విభిన్న వేషాల్లో ఉన్న ఫోటోలు మాత్రమే ఉన్నాయని ఆక్షేపించారు. ప్రస్తుతం బ్రతికున్న స్వాతంత్ర్య పోరాట యోధుల ఫోటోలు సైతం ఆ వెబ్‌సైట్‌లో లేకపోవడం దురదృష్టకరమన్నారు. మరో ఐదేండ్లు దాటితే ఆనాటి యోధులు ఎవరూ బ్రతికుండే అవకాశం కూడా లేదన్నారు. స్వాతంత్ర్య పోరాటం అనగానే గాంధీ, నెహ్రూ, పటేల్, భగత్‌సింగ్ వంటి కొందరి పేర్లు మాత్రమే ప్రముఖంగా వినిపిస్తున్నాయనీ, ఇప్పుడు ఆ చరిత్రల్ని కూడా మరుగున పడేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యపోరాటం అసలు దేనికోసం జరిగిందనే మౌలిక ప్రశ్నతో కూడిన త్యాగాల వివరాలేవీ పాఠ్యాంశాల్లో లేవని విశ్లేషించారు. బ్రిటీష్ పాలనను ప్రజలు ఎందుకు వ్యతిరేకించారో భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆ విషయాల్ని ప్రజా బాహుళ్యంలో ప్రచారం చేయాల్సిన మీడియా కార్పొరేట్ గుప్పిట్లోకి వెళ్లిపోయిందనీ, అదానీ, అంబానీలు వాటిని స్వాధీనం చేసుకుని, 'విశ్వగురు' ఏది చెప్తే అదే నిజమని ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కెప్టెన్ భావ్, మల్లు స్వరాజ్యం, ఎస్ శంకరయ్య వంటి అనేకమంది సమరయోధులు క్షేత్రస్థాయిలో రైతులు, కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పోరాటాలు చేస్తూ, నాయకుల్ని తయారు చేశారని చెప్పారు.

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు అందర్నీ ఒకేరకంగా గుర్తించట్లేదని అన్నారు. ప్రజా సమరయోధుల్ని ప్రజలే గుర్తుంచుకొని, కాపాడుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఆవిర్భవించిన చిన్న ఉద్యమాలే ఆ తర్వాత మహెూద్యమాలుగా నిర్మాణమయ్యాయని ఉదహరించారు. భిన్న రూపాల్లో పోరాటాలు జరిగినా బ్రిటీష్ వలసవాద పాలన వారందర్నీ ఏకం చేసిందని విశ్లేషించారు. ఇప్పుడూ ప్రతి గ్రామంలోనూ కులవివక్ష, ఆత్మగౌరవం, గృహహింస, దురహంకారానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలు కనిపిస్తాయనీ, వాటన్నింటినీ సమ్మిళితం చేస్తూ మహెూద్యమాల నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. కేంద్రంలోని పాలకులు, ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులు జాతీయోద్యమాన్ని వక్రీకరిస్తున్నాయనీ, గాంధీ, నెహ్రూల పాత్రే లేదని వాదించేవారు ఇక సామాన్య ప్రజల పాత్రను ఎలా అంగీకరించే పరిస్థితులు లేవనీ, పైగా సావర్కార్ వంటి లొంగుబాటుదారుడి పాత్రను గొప్పగా చిత్రీకరిస్తూ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. చరిత్రను తిరగరాయడం సాధ్యం కాక, అసలు చరిత్రనే చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ ప్రజాపోరాటాల చరిత్రల్ని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉన్నదని అన్నారు. అనువాదకులు ఎస్ వినయకుమార్ 'ఆఖరి యోధులు' పుస్తక పరిచయం చేశారు. నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు కే ఆనందాచారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఆర్ వాసు ఆహూతుల్ని ఆహ్వానించారు. మేనేజర్ డీ కృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు.

ఇండియా కూటమిలోకి మరికొన్ని పార్టీలు..!

(మొదటిపేజి తరువాయి)

సైతం పలు రాజకీయ పార్టీలతో చర్చలు సాగిస్తున్నట్టు తెలుస్తున్నది. కొత్త భాగస్వాములను చేర్చుకోవడంపై రాహుల్ గాంధీతో ప్రాథమిక చర్చలు జరిగినట్టు సమాచారం.

ముంబయి ఎజెండా..

ఇండియా కూటమి ముంబయి సమావేశంలో పలు అంశాలపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోనున్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశంలో చిహ్నం (లోగో), రాష్ట్రాల వారీగా ఎన్నికల సర్దుబాట్లు, పొత్తులు, అవగాహనలు సహా పలు వ్యూహాత్మక, కీలక అంశాల మీద అవగాహనకు రానున్నాయి. కూటమికి సమన్వయ కమిటీ నియామకం, కన్వీనర్ ఎన్నిక కూడా జరగనుంది. ఆయా పార్టీలకు చెందిన అగ్రనేతలు దేశంలోని వివిధ ప్రధాన ప్రాంతాల్లో సంయుక్తంగా ర్యాలీలు నిర్వహించడంపై కూడా సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. 11 మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి, గాంధీ జయంతి (అక్టోబర్ 2) తరువాత దేశవ్యాప్తంగా సంయుక్త ప్రతిపక్ష పార్టీల ర్యాలీలను గణనీయంగా నిర్వహించనున్నారు.

కన్వీనర్ ఎవరు?

ముంబాయి సమావేశంలో 'ఇండియా' కూటమి కన్వీనర్‌గా ఎవరిని ఎంపిక చేస్తారన్న అంశంపై కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కన్వీనర్ బాధ్యత జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు అప్పగించే అవకాశాలున్నాయని బలంగా వినిపిస్తుండగా, తాను ఏ పదవి కోరుకోవడం లేదని నితీష్ సోమవారం ప్రకటించారు. వేరే నేతకు ఆ బాధ్యత అప్పగించాలని కూడా సూచించారు. 'ఇండియా' కూటమి భవిష్యత్ వ్యూహంపై చర్చించేందుకే తామంతా ముంబయిలో సమావేశమవుతున్నట్టు చెప్పారు. ముంబాయి సమావేశంలో మరికొన్ని పార్టీలు కూడా చేరే అవకాశం ఉందని ఇప్పటికే నితీష్ వెల్లడించారు.

ఆయితే ఆ పార్టీల పేర్లు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. కాగా, లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ 1977లో తీసుకువచ్చిన రివల్యూషన్ తరువాతే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని బీహార్ బీజేపీ చీఫ్ సమ్రాట్ చౌదరి చేసిన వ్యాఖ్యలపై నితీష్ స్పందిస్తూ, భారతదేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో ప్రతి ఒక్కరికీ తెలుసునని, స్వాతంత్ర్యం వచ్చిన రోజు తెలియకపోవడం చట్టవిరుద్ధమని అన్నారు. బీజేపీ నేతలు ఏమి మాట్లాడారనే విషయాన్ని తాను పట్టించుకోనని అన్నారు.

ప్రమాదాన్ని తప్పించుకున్న 'ప్రజ్ఞాన్'

(మొదటిపేజి తరువాయి)


రెండో ఫొటోలో రోవర్ పయనించిన కొత్త మార్గం కన్పిస్తోంది. ఇదిలావుండగా సూర్యునిపై ప్రయోగాల కోసం సెప్టెంబర్ 2వ తేదీన 'ఆదిత్య ఎల్1'ను ప్రయోగించేందుకు ఇస్రో అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం 11.50 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ఈ ప్రయోగం జరుగుతుంది.

కాశ్మీర్ అధ్యాపకుడిని ఎందుకు సస్పెండ్ చేశారు?

న్యూఢిల్లీ : రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో వాదనలు విన్పించిన ఓ అధ్యాపకుడిని జమ్మూకాశ్మీర్ విద్యా శాఖ సస్పెండ్ చేయడాన్ని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయనను ఎందుకు సస్పెండ్ చేయాల్సి వచ్చిందో చెప్పాలని కేంద్రాన్ని నిలదీసింది. జమ్మూకాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హోదాను రద్దు చేస్తూ దాఖలైన పిటిషన్లకు సంబంధించి రాజకీయ శాస్త్ర సీనియర్ లెక్చరర్ అయిన జహూర్ అహ్మద్ భట్ స్వయంగా సుప్రీంకోర్టుకు హాజరై వాదనలు వినిపించారు. ఇది జరిగిన నాలుగు రోజులకే భట్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలలో భట్‌ను 'అపరాధి అయిన అధికారి'గా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి అలోక్ కుమార్ అభివర్ణించారు. భట్ సర్వీసు నిబంధనలను ఉల్లంఘించారని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుపై దాఖలైన పిటిషన్లపై విచారణను ప్రారంభించిన సందర్భంగా సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, రాజీవ్ ధావన్‌లు భట్ సస్పెన్షన్ ఉత్తర్వులను కోర్టు దృష్టికి తెచ్చారు. సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు భట్ రెండు రోజులు సెలవు తీసుకున్నారని, ఆయన తిరిగి రాగానే సస్పెండ్ చేశారని సిబల్ తెలిపారు. దీనిపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ భట్ సస్పెన్షన్‌కు వేరే కారణాలు కూడా ఉన్నాయని, ఆయన ఇతర కోర్టులకు కూడా వివిధ అంశాలపై హాజరయ్యారని, ఆ వివరాలు కోర్టు ముందు ఉంచుతామని చెప్పారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దుకు వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తే తప్పేంటని, అసలు ఏం జరుగుతోందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిని, తుషార్ మెహతాను ప్రశ్నించారు.

మణిపూర్‌లో ఆగని హింస

ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండ చల్లారడం లేదు. రాజధాని ఇంఫాల్‌లో ఆదివారం జరిగిన వేర్వేరు సంఘటనల్లో మూడు ఇళ్లకు దుండగులు నిప్పు పెట్టారు. సెక్యూరిటీ సిబ్బంది నుండి ఆయుధాలు అపహరిం చారు. ఆ ఇళ్లలో ప్రస్తుతం ఎవరూ నివసించకపోవ డంతో ప్రాణనష్టం తప్పింది. ఇళ్లు తగలబడి పోతున్న దృశ్యాలు చూసి స్థానికులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. ఆ ప్రాంతంలో వెంటనే రాష్ట్ర, కేంద్ర దళాలను మోహరించాలని డిమాండ్ చేశారు. ప్రజలను చెదరగొట్టేందుకు భద్రతా దళాలు భాష్పవాయు గోళాలను ప్రయోగించాయి.



మరో ఘటనలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మాజీ డైరెక్టర్ కె.రాజో ఇంటికి కాపలా కాస్తున్న భద్రతా సిబ్బంది నుండి గుర్తు తెలియని వ్యక్తులు మూడు ఆయుధాలు అపహరించారు. ఇంఫాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సగోల్‌బంద్ బిజోయ్ గోవింద ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఈ ఆయుధాలలో రెండు ఏకే సిరీస్ తుపాకులు, ఒక కార్బైన్ ఉన్నాయి. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని అధికారులు తెలిపారు. నిందితులను పట్టుకొని, ఆయుధాలను స్వాధీనం చేసుకొనేందుకు పెద్ద ఎత్తున గాలింపు చేపట్టారు. తాజా ఘటనలపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మేఘచంద్ర స్పందిస్తూ ఘర్షణలు ప్రారంభమై నాలుగు నెలలు గడిచినా ఇప్పటి వరకూ హింసాకాండ చల్లారలేదని చెప్పారు.

అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి రెండు రోజుల ముందు రాజధాని ఇంఫాల్‌లో ఈ ఘటనలు జరిగాయని గుర్తు చేస్తూ ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఈ సంఘటనలు నిరూపించాయని ఆయన అన్నారు.

నవచిత్రం



నూపుర్ సనన్

టైగర్ లవ్ సారా..

ఇటీవల గ్లింప్స్ విడుదలైన తర్వాత అటు రవితేజ అభిమానులు, ఇటు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. రవితేజ నటిస్తున్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇది. వంశీ దర్శకుడు.

పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ 'ది కాశ్మీర్ ఫైల్స్', 'కార్తికేయ 2' చిత్రాలను రూపొందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ సినిమాలో రవితేజ సరసన బాలీవుడ్ నటి కృతి సనన్ చెల్లెలు నూపుర్ సనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సోమవారం మేకర్స్ 'టైగర్ లవ్' సారాగా నూపూర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ట్రైన్ విండో సీట్లో కూర్చున్న నూపూర్ తన లవర్‌ని కలుసుకోవడానికి ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్లు ఫస్ట్‌లుక్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రంలో గాయత్రి భరద్వాజ్ మరో హీరోయిన్. రవితేజ కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న చిత్రమిది. కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున మేకర్స్ దీన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు. దసరా కానుకగా ఈ చిత్రాన్ని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నారు' అని చిత్ర బృందం తెలిపింది.



సుభాస్కరన్, జాసన్ సంజయ్ విజయ్

దర్శకుడిగా విజయ్ తనయుడు

డిఫరెంట్ సినిమాలను అందించాల నుకునే యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో లైకా ప్రొడక్షన్ సుభాస్కరన్ ఎప్పుడూ ముందుం టారు. ఈ క్రమంలో కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ విజయ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ కొత్త సినిమాను చేయబోతున్నట్లు అధికారి కంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'సరికొత్త ఆలోచనలతో ఉన్న యంగ్ టాలెంటెడ్ పర్సన్స్ ఎప్పుడూ గేమ్ చేంజర్స్‌గా ఉంటారని లైకా ప్రొడక్షన్స్ నమ్ముతుంటుంది. జాసన్ సంజయ్ విజయ్ చెప్పిన యూనిక్ పాయింట్ నచ్చింది. తనతో కలిసి వర్క్ చేయటం ఓ వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియెన్స్ అవుతుందని భావిస్తున్నాం. ఇందులో ప్రముఖ నటీనటులు, సాంతికేతిక నిపుణులు పని చేయబోతున్నారు' అని అన్నారు.

'అగ్ర నిర్మాణ సంస్థ లైకాలో తొలి సినిమా చేయబోతుండటాన్ని గౌరవంగా భావిస్తున్నాను. నాకెంతో సపోర్ట్ అందించిన తమిళ్ కుమరన్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు' అని డైరెక్టర్ జాసన్ సంజయ్ విజయ్ చెప్పారు.

ఫ్యామిలీ ధమాకాతో ఓటీటీ ఎంట్రీ



విశ్వక్‌సేన్

వినోదానికి కేరాఫ్‌గా నిలిచిన ఆహా మాధ్యమం నుంచి మరో రియాలిటీ షో 'ఫ్యామిలీ ధమాకా' ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉంది. సెప్టెంబర్ 8 నుంచి ఆహాలో ఈ షో స్ట్రీమింగ్ కానుంది. ఈ షోతో యువ కథానాయకుడు విశ్వక్‌సేన్ హోస్ట్‌గా మారుతుండటం విశేషం.

ఆయన తనదైన హోస్టింగ్ నవ్వుల ప్రయాణంలో ప్రేక్షకులను కూడా భాగం చేయబోతున్నారు. ఈ షోను ఫ్రీమాంటిల్ ఇండియా నిర్మిస్తోంది.

తొలిసారి ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్న హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, 'ఈ షోతో నేను హోస్ట్‌గా మారటం మరచి పోలేని అనుభూతి. ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. ఈ షో ద్వారా ఎన్నో కుటుంబాలను కలిశాను. చాలా ఆనందంగా ఉంది. తిరుగులేని ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రేక్షకులకు అందించటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఇప్పటివరకు భిన్న సినిమాలతో అలరించాను. ఇకపై ఇలాంటి ఆసక్తికరమైన షోలతో ఓటీటీ ప్రేక్షకుల్ని సైతం అలరించేందుకు సిద్ధంగా ఉంటాను' అని అన్నారు.

'ప్రేక్షకులకు ఊహించని కొత్తదనంతో కూడిన ఎంటర్‌టైన్మెంట్‌ను అందించటంలో ఆహా ఎప్పుడూ ముందుంటుంది. అలాంటి వాటిలో ఈ షో ఒకటి' అని సీనియర్ వైస్ ప్రెసిడెంట్, నాన్ సబ్ స్క్రిప్షన్ రెవెన్యూ బిజినెస్, కంటెండ్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని చెప్పారు.ఫ్రీమాంటల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఆరాధన బోలా మాట్లాడుతూ,' 'ఆహాతో మా జర్నీ ఎప్పటి నుంచో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇండియన్ ఐడల్ రెండు సీజన్స్‌లో మేం కలిసి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేశాం. ఇప్పుడు ఈ షోతో మీ ముందుకు రాబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఫ్యామిలీ ఫ్యూడ్‌ను ఆధారంగా చేసుకుని ఈ షోని రూపొందించాం. హాస్యం, భావోద్వేగాలు వీటన్నింటినీ కలగలిపి ప్రశ్నలుగా చేసి విశ్వక్ సేన్ ప్రేక్షకులను అడుగుతారు. అది కూడా ఎంటర్‌టైన్‌మెంట్ పంథాలో. ఇది ప్రతీ ఒకరికీ నచ్చుతుంది' అని తెలిపారు.

ప్రతినిధి 2 షూటింగ్ షురూ..



నారా రోహిత్

హీరో నారా రోహిత్ పొలిటికల్ థ్రిల్లర్ 'ప్రతినిధి 2'తో గ్రాండ్‌గా కమ్ బ్యాక్ ఇస్తున్నారు. వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌కు ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. సక్సెస్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ 'ప్రతినిధి' సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీగా వస్తున్న ఈ చిత్రానికి 'ఒన్ మ్యాన్ స్టాండ్స్ ఎగైన్, ఎగనెస్ట్ ఆల్ ఆడ్స్' అనేది క్యాప్షన్. సోమవారం నుంచి ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో హీరో నారా రోహిత్ పై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమా కోసం బిగ్ స్పాన్ ఉన్నే కథను ఆయన ఎంచుకోవడం, అలాగే ఈ చిత్ర ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, కొండకళ్ల రాజేందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 25న రిపబ్లిక్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్, ఎడిటర్: రవితేజ గిరిజాల, డీవోపీ: నాని చమిడిశెట్టి, ఆర్ట్: కిరణ్ కుమార్ మన్నె, స్టంట్స్: శివరాజు.

సరికొత్త అనుభూతినిచ్చే కథ



రవితేజ నున్న, నేహ జురెల్

తన్విక అండ్ మొక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారలు రవితేజ నున్న హీరోగా, నేహ జురెల్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం 'రాజు గారి అమ్మాయి - నాయుడు గారి అబ్బాయి'. సత్య రాజ్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు రామిసెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు. తాజాగా ఈ చిత్రం నుండి 'ఐ లవ్ యు' అంటూ సాగే లిరికల్ సాంగ్ విడుదలైంది. 'మధురమైన సంగీతం, చక్కని సాహిత్యంతో ఈ పాట సంగీత ప్రియుల హృదయాలను అలరిస్తోంది. రెహమాన్ రచించిన ఈ గీతాన్ని యాజిన్ నిజర్, నూతన్ మోహన్ పాడారు. సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పాటతో పాటు చిత్ర కథాంశం ఈ తరం సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది. త్వరలోనే ట్రైలర్‌తోపాటు సినిమాని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

పక్కా మాస్ మసాలా సినిమా



రాజ్ తరుణ్

రాజ్ తరుణ్ హీరోగా, ఎఎస్.రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరసామీ'. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈచిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'ఏఎస్ రవికుమార్ చౌదరి 'పిల్లా నువ్వు లేని జీవితం' లాంటి హిట్ చిత్రాలను అందించిన దర్శకుడు. అలాగే రాజ్ తరుణ్ 'ఉయ్యాలా జంపాల, సినిమా చూపిస్తా మావా' వంటి ఎన్నో సూపర్ హిట్లు ఇచ్చారు. రాజ్ తరుణ్ ఎక్స్‌ట్రార్డినరీ ఆర్టిస్ట్. ఈ టీజర్ చూస్తుంటే అండర్ ప్లే పాత్ర చేసి ఫైనల్‌గా తిరగబడరసామీ అని క్లైమాక్స్‌లో ఇరగదీసినట్లు అర్థమౌతుంది. ఎంటర్‌టైమెంట్ సినిమా అనుకున్నాను. టీజర్ చూస్తుంటే ఫుల్ మాస్ సినిమాలా ఉంది. రాజ్ తరుణ్, రవి కుమార్‌కి ఇది కమ్ బ్యాక్ సినిమా అవుతుంది' అని తెలిపారు.

'దర్శకుడు రవికుమార్ చౌదరి ఈ సినిమాతో నాలో కొత్త కోణం చూపించారు. నేను చిన్నచిన్నగా తప్పితే యాక్షన్ పెద్దగా ఎపుడూ చేయలేదు. క్లైమాక్స్ షూట్ చేసినప్పుడు కూడా అడిగాను. ఇంతసేపు సైలెంట్‌గా ఉన్నావ్ కాబట్టి ఎప్పుడో ఒకసారి పేలాల్సిందే అని చెప్పారు(నవ్వుతూ). సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. త్వరలోనే విడుదల చేస్తాం. మీ అందరికీ నచ్చుతుంది' అని హీరో రాజ్ తరుణ్ అన్నారు. దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ,'కొన్ని సంవత్సరాల గ్యాప్ తర్వాత నాకు మళ్ళీ రీబర్త్ ఇస్తున్న నిర్మాత శివకుమార్‌కి ధన్యవాదాలు. ఈ సినిమా తర్వాత రాజ్‌తరుణ్ ఇండస్ట్రీలో మరో యాక్షన్ హీరో అవుతారు. ఇందులో సందేహం లేదు. తను డైరెక్టర్ ఆర్టిస్ట్. అలాగే మాల్వి మల్హోత్రా, మన్నారా చోప్రా మంచి పాత్రలు చేశారు. జెబీ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. డీవోపీ జవహర్ రెడ్డి ప్రాణం పెట్టి ఈ సినిమా తీశారు' అని తెలిపారు. 'దర్శకుడు రవి కుమార్ చౌదరి ఈ కథని ఎంత చక్కగా చెప్పారో దానికి వంద రెట్లు అద్భుతంగా సినిమాని తీశారు. ఈ సినిమాతో ఆయనకి రీలైఫ్ స్టార్ట్ అవుతుందని భావిస్తున్నాను' అని నిర్మాత చెప్పారు.

ఒకే ఒక్కడు

నీరజ్ చోప్రా మైదానంలోకి అడుగుపెట్టాడు. నీరజ్ చోప్రా ఈటను విసిరాడు. నీరజ్ చోప్రా విజేతగా నిలిచాడు. చరిత్ర పునరావృతం. ఒలింపిక్ చాంపియన్ నీరజ్ చోప్రా.. 2023 ప్రపంచ చాంపియన్‌షిప్స్ చాంపియన్‌గా అవతరించాడు. 2022 వరల్డ అథ్లెటిక్స్‌లో రజతం సాధించిన నీరజ్.. ఈసారి బుదాపెస్ట్‌లో బంగారు పతకం అందుకున్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం సాధించిన భారత తొలి అథ్లెట్‌గా నీరజ్ చోప్రా చరిత్ర నెలకొల్పాడు.

- ప్రపంచ చాంపియన్ నీరజ్ చోప్రా
- జావెలిన్ త్రోలో పసిడి పతకం సొంతం
- చరిత్ర సృష్టించిన భారత సూపర్‌స్టార్



ఆటలు



'నా కోసం అర్ధరాత్రి వరకు మేల్కొని ఉన్న భారతీయులు అందరికీ ధన్యవాదాలు. ఈ పసిడి పతకం యావత్ భారత దేశానికి అంకితం. నేను ఒలింపిక్ చాంపియన్‌గా నిలిచా, ఇప్పుడు ప్రపంచ చాంపియన్‌గా అవతరించాను. భారతీయులం ఏదైనా సాధించగలమని ఈ విజయాలు సూచిస్తున్నాయి. మీ అందరూ మీ రంగాల్లో కష్టపడండి, దేశం గర్వపడేలా చేయండి' - నీరజ్ చోప్రా

నవతెలంగాణ-బుదాపెస్ట్

మన నీరజ్ చోప్రా సాధించాడు. నాలుగు దశాబ్దాలుగా భారత్‌కు అందని ద్రాక్షగా మిగిలిన ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ బంగారు పతకాన్ని బల్లెం వీరుడు నీరజ్ చోప్రా అద్భుత ప్రదర్శనతో అందించాడు. అజర్‌బైజాన్‌లోని బుదాపెస్ట్‌లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన జావెలిన్ త్రో ఫైనల్లో ఒలింపిక్ చాంపియన్ నీరజ్ చోప్రా.. 88.17 మీటర్లతో స్వర్ణం సొంతం చేసుకున్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ఇది మూడో మెడల్ కాగా.. నీరజ్ చోప్రాకు ఇది రెండోది కావటం విశేషం. నీరజ్ చోప్రాతో పాటు ఫైనల్లో పోటీపడిన మరో ఇద్దరు భారత జావెలియన్ త్రో అథ్లెట్లు కిశోర్ జెనె, డిపి మనులు వరుసగా 5, 6 స్థానాల్లో నిలిచారు. టోక్యో ఒలింపిక్స్‌లో చారిత్రక పసిడి సాధించి ఒలింపిక్ చాంపియన్‌గా చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా.. ఇప్పుడు బుదాపెస్ట్‌లో బంగారు పతకం నెగ్గి ప్రపంచ చాంపియన్‌గా నిలిచాడు. ఇక ఆదివారం జరిగిన మరో రెండు ఈవెంట్లలో సైతం భారత అథ్లెట్లు ఆకట్టుకున్నారు. మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్‌లో పారుల్ చౌదరి 9:15.31 సెకండ్లలో రేసు ముగించి 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. మెన్స్ 4 (400) రిలే రేసులో అనాస్, అమోజ్, రాజేశ్, రమేశ్‌లు 2:59.92 సెకండ్లలో రేసు పూర్తి చేసి ఐదో స్థానంలో నిలిచారు. అమెరికా పసిడి నెగ్గగా.. ఫ్రాన్స్, గ్రేట్ బ్రిటన్ రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నాయి.

రెండో ప్రయత్నంలోనే..

అర్హత రౌండ్‌లో ఏకైక త్రోతోనే ఫైనల్స్‌కు అర్హతతో పాటు 2024 పారిస్ ఒలింపిక్స్‌కు బెర్త్ బుక్ చేసుకున్న నీరజ్ చోప్రా.. పతక వేటలో రెండో ప్రయత్నంలో పసిడి ఖాయం చేసుకున్నాడు. క్వాలిఫయింగ్‌లో 88.77 మీటర్లతో సీజన్ ఉత్తమ ప్రదర్శన చేసినా.. పతక పోరులో కాస్త జోరు తగ్గాడు. కానీ ఇతర జావెలియన్ త్రోయర్లు ఎవరూ నీరజ్‌కు దరిదాపుల్లోనూ లేరు. తొలి ప్రయత్నంలో సాంకేతికంగా ఫౌల్‌గా నిలిచిన నీరజ్ చోప్రా.. ఒత్తిడిలో కనిపించాడు. కానీ రెండో ప్రయత్నంలో ఏకంగా 88.17 మీటర్ల దూరం విసిరి విజయ సంబురాలు చేసుకున్నాడు. టోక్యో ఒలింపిక్స్ తరహాలోనే బల్లెం గాల్లో ఉండగానే నీరజ్ చోప్రా పసిడి ఖాయమైనట్టు గర్జించాడు. అత్యుత్తమ త్రో అదేనని అర్థమైందని నీరజ్ వెల్లడించాడు. ఆ తర్వాతి ప్రయత్నాల్లో వరుసగా 86.32 మీటర్లు, 84.64 మీటర్లు, 87.73 మీటర్లు, 83.98 మీటర్ల దూరం విసిరాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ 87.82 మీటర్లతో సిల్వర్ మెడల్ సాధించగా.. చెక్ రిపబ్లిక్ అథ్లెట్ జాకుబ్ 86.67 మీటర్లతో కాంస్య పతకం దక్కించుకున్నాడు. జర్మనీ స్టార్, మెడల్ ఫేవరేట్ జులియన్ వెబర్ (నాల్గో స్థానం) 85.79 మీటర్లతో పతకానికి అడుగు దూరంలో నిలిచాడు.

నవ చరిత్ర

ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు పెద్దగా చెప్పుకునే చరిత్ర లేదు. అమెరికా, రష్యా, యూరోపియన్ దేశాలు ప్రధానంగా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఆధిపత్యం చెలాయిస్తాయి. మనోళ్లు అప్పుడప్పుడు మెరిసినా.. పతకాలు సాధించిన దాఖలాలు పెద్దగా లేవు (గతంలో అంజు బాబి జార్జ్, నీరజ్ చోప్రా మాత్రమే మెడల్స్ నెగ్గారు) అటువంటిది, ఓ ఈవెంట్ పతక పోరులో ఏకంగా ముగ్గురు భారత అథ్లెట్లు నిలువటం సరికొత్త చరిత్రే. ఇక ఫైనల్స్ అనంతరం టాప్-6లో ముగ్గురు భారతీయులు నిలువటం సైతం గొప్ప విషయమే. నీరజ్ చోప్రాతో పాటు జావెలిన్ త్రో ఫైనల్లో పోటీపడిన కిశోర్ జెనా, డిపి మనులు వరుసగా 5, 6 స్థానాల్లో నిలిచారు. కిశోర్ జెనా 84.77 మీటర్లతో కెరీర్ వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. డిపి మను 84.14 మీటర్లతో ఆకట్టుకున్నాడు.

ఇబ్బంది పడుతూనే..!

ఆదివారం అర్ధరాత్రి జరిగిన జావెలిన్ త్రో ఫైనల్స్‌లో నీరజ్ చోప్రా కాస్త ఇబ్బంది పడుతూనే పోటీ పడ్డాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్‌కు గాయానికి సంబంధించిన ఒత్తిడే కారణమని నీరజ్ వెల్లడించాడు. 'తొలి త్రోతోనే బాగా దూరం విసరాలని ఆలోచించాను. కానీ తొలి ప్రయత్నంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయి. నేను నా గాయం గురించి ఆలోచించసాగాను. పరుగులో వేగం తగ్గింది, జాగ్రత్తపడుతూ వెళ్లాను, స్పీడ్ 100 శాతం లేదు, ఎక్కడో కాస్త తడబడ్డాను. నేను ఇప్పుడు మెరుగు పడాల్సింది అక్కడే. 100 శాతం ఫిట్‌నెస్‌తో బల్లెంను మరింత దూరం విసిరేందుకు కష్టపడతాను' అని నీరోజ్ చోప్రా అన్నాడు. ఇక కెరీర్‌లో అన్ని విజయాలు అందుకున్నప్పటికీ.. మరింత మెరుగ్గా, అవే విజయాలు సాధించాలనే లక్ష్యమనే ప్రేరణ అని నీరజ్ చోప్రా అన్నాడు. 'త్రోయర్స్‌కు ముగింపు గీత ఉండదు అని అంటారు. ఎన్ని మెడల్స్ సాధించింది లెక్క కాదు, ప్రతిసారి మెరుగైన ప్రదర్శన చేయాలనే స్ఫూర్తి ఎప్పుడూ ఉంటుంది. పతకం సాధించటం అంటే అన్ని నెగ్గినట్టు కాదు. ఎంతో మంది అథ్లెట్లు ఒకే మెడల్‌ను ఎన్నోసార్లు సాధించారు. ఈ పతకాలు మళ్లీ మళ్లీ నెగ్గేందుకు ప్రయత్నం చేస్తానని' నీరజ్ తెలిపాడు.

ఆల్ టైమ్ గ్రేట్!

పాతికేళ్ల వయసులోనే జావెలిన్ త్రోలో పతకాలన్నీ సొంతం చేసుకున్నాడు నీరజ్ చోప్రా. 2016 ప్రపంచ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌గా నిలిచిన నీరజ్ చోప్రా.. అదే ఏడాది దక్షిణ ఆసియా క్రీడల్లోనూ విజేతగా నిలిచి తొలిసారి అందరి దృష్టిని ఆకర్షించాడు. 2017 ఆసియా చాంపియన్స్, 2018 ఆసియా గేమ్స్, 2018 కామన్‌వెల్త్ గేమ్స్‌లో పసిడి పతకాలు కొల్లగొట్టాడు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ చరిత్ర లిఖించిన నీరజ్ చోప్రా..భారత అథ్లెటిక్స్ చరిత్రలో తొలిసారి ఒలింపిక్ పసిడి పతకం సాధించాడు. 2022 డైమండ్ లీగ్ చాంపియన్‌గా నిలిచిన నీరజ్ చోప్రా.. 2022 ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు. రజతంతో సంతృప్తి చెందని నీరజ్ చోప్రా.. ఈ ఏడాది బుదాపెస్ట్‌లో బల్లెంను బంగారు పతకంపై ఎక్కు పెట్టాడు. ఓ అథ్లెట్ జీవిత కాలంలో సాధించలేని అసమాన విజయాలు 25 ఏండ్లలోనే అందుకున్న నీరజ్ చోప్రా.. భారత అథ్లెటిక్స్‌లోనే కాదు, ప్రపంచ జావెలిన్ త్రో 'ఆల్ టైమ్ గ్రేట్'గా నిలిచేందుకు అన్ని అర్హతలు సాధించాడు.

'ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో నీరజ్ చోప్రా విజయ ప్రదర్శన చూడటం గొప్ప గర్వంగా ఉంది. నీరజ్ అంకితభావం, కష్టపడే తత్వం అందరికీ ఆదర్శం. నీరజ్ చోప్రాకు అభినందనలు. నీ వంటి స్టార్స్‌తో భారత్ వెలిగిపోతుంది.
- అభినవ్ బింద్రా

'ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు తొలి పసిడి. భారత క్రీడలకు ఇదో చారిత్రక మైలురాయి. ప్రతి టోర్నీలోనూ నీ హార్డ్‌వర్క్ నీరజ్ చోప్రాను విజేతగా నిలపాలి.
- సచిన్ టెండూల్కర్

'నీరజ్ చోప్రాకు శుభాకాంక్షలు. ఎంతటి అద్భుతమైన ఘనత. నీ విజయం పట్ల ఎంతో గర్వపడుతున్నాం'
- మీరాబాయి చాను

'ప్రపంచ చాంపియన్ నీరజ్ చోప్రాకు అభినందనలు. చరిత్ర లిఖిస్తూ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో పసిడి సాధించిన నీ చారిత్రక విజయం పట్ల యావత్ దేశం గర్వపడుతోంది'
- రాణి రాంపాల్

'ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సాధించిన నీరజ్ చోప్రాకు అభినందనలు. బంగారు జైత్రయాత్రను కొనసాగిస్తూ.. భారత్‌కు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను'
- పి.టి ఉష



ఆల్ ది బెస్ట్ భారత్!

రోహిత్‌సేనకు మద్దతుగా భారత్ ఆర్మీ

హైదరాబాద్: ఆగస్టు 30న ఆరంభం కానున్న ఆసియా కప్‌లో భారత క్రికెట్ జట్టు అంచనాలకు తగ్గట్టు రాణించాలని ఆకాంక్షిస్తూ భారత్ ఆర్మీ, ఆరెంజ్ ఆర్మీ క్రికెట్ అభిమాన సంఘాలు శుభాకాంక్షలు తెలిపాయి. జూబ్లీహిల్స్‌లోని బీ-డబ్స్‌లో సమావేశమైన ఈ రెండు అభిమాన సంఘాలు.. ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో టీమ్ ఇండియాకు మెగా ఈవెంట్ సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించాయి. బ్యాండ్‌తో మార్చ్‌ఫాస్ట్ చేస్తూ.. ఆల్ ద బెస్ట్ టీమ్ ఇండియా అంటూ అభిమానులు నినదించారు. దాదాపు 10 లక్షల సభ్యులు గత భారత్ ఆర్మీ 1990 నుంచి టీమ్ ఇండియాకు అభిమాన సంఘంగా కొనసాగుతుండగా, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన ఆరెంజ్ ఆర్మీ 2015 నుంచి భారత జట్టుకు మద్దతుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ క్లబ్ ఫౌండర్ ధర్మ రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బీమా రంగంలోకి రిలయన్స్

- జియో ఫైనాన్సీయల్‌తో నిర్వహణ
- బ్లాక్‌రాక్‌తో కలిసి ఎంఎఫ్ విభాగం
- ఎజీఎంలో ముకేశ్ అంబానీ వెల్లడి
- బోర్డులోకి వారసులు



ముంబయి: రిలయన్స్ కంపెనీ కొత్తగా బీమా రంగంలోకి ప్రవేశించనున్నట్టు ప్రకటించింది. ఈ సేవలను ఆ గ్రూపు అనుబంధ సంస్థ జియో ఫైనాన్సీయల్ సర్వీసెస్ (జేఎఫ్ఎస్) అందుబాటులోకి తేనుందని వెల్లడించింది. అదే విధంగా బ్లాక్‌రాక్‌తో కలిసి మ్యూచువల్ ఫండ్స్ రంగంలోకి అడుగుపెడుతున్నట్టు తెలిపింది. అమెరికాకు చెందిన బ్లాక్‌రాక్‌తో ఏర్పాటు చేస్తున్న జియోబ్లాక్‌రాక్‌లో ఇరు సంస్థలు సమాన వాటాను కలిగి ఉండనున్నాయన్నారు. బ్లాక్‌రాక్ 11 లక్షల కోట్ల డాలర్ల పైగా ఆస్తులను కలిగి ఉందన్నారు. సోమవారం జరిగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ 46వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజీఎం)లో ఆ సంస్థ ఛైర్మెన్ ముకేశ్ అంబానీ పలు కీలక ప్రకటనలు చేశారు. జెఎఫ్ఎస్‌తో సాధారణ, జీవిత, ఆరోగ్య బీమా రంగ ఉత్పత్తుల్లోకి ప్రవేశిస్తున్నామన్నారు. చౌక ధరలో బీమా పథకాలను అందుబాటులోకి తేనున్నామని ముకేశ్ వెల్లడించారు. ఇందుకోసం గ్లోబల్ ఇన్సూరెన్స్ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని చెప్పారు. జెఎఫ్ఎస్‌లో రిలయన్స్ రూ.1.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టిందన్నారు. గడిచిన పదేళ్లలో రిలయన్స్ సంస్థ 150 బిలియన్ల డాలర్లు పెట్టుబడుల వ్యయం చేసిందన్నారు.

తప్పుకున్న నీతా అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ బోర్డుకు నీతా అంబానీ రాజీనామా చేస్తున్నారని ముకేశ్ అంబానీ తెలిపారు. నీతా వైదొలిగినప్పటికీ ఆమె అన్ని బోర్డు సమావేశాలకు శాశ్వత అహ్వానితురాలుగా ఉంటారన్నారు. తమ వారసులు ఈషా అంబానీ, ఆకాశ్ అంబానీ, అనంత్ అంబానీలను రిలయన్స్ బోర్డులోకి కొత్తగా తీసుకుంటున్నామని తెలిపారు. దీనికి కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారన్నారు. మరో ఐదేళ్లు బోర్డు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ముకేశ్ కొనసాగనున్నారు. రిలయన్స్‌లో ప్రస్తుతం న్యూ ఎనర్జీ రంగాన్ని చిన్న కుమారుడు అనంత్ అంబానీ, టెలికం విభాగాన్ని ఆకాష్‌కు, రిటైల్ వ్యాపారాన్ని ఇషా అంబానీ చూస్తున్నారు.

19న జియో ఎయిర్ ఫైబర్

వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 19న జియో ఎయిర్ ఫైబర్ సేవలను ప్రారంభించనున్నట్టు ముకేశ్ అంబానీ తెలిపారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రోజు 15వేల కనెక్షన్లు ఇవ్వగలమని, కానీ జియో ఎయిర్‌ఫైబర్ ద్వారా ఈ సంఖ్యను లక్షా 50 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో ప్రారంభించిన 5జీ సేవలను ప్రస్తుతం దేశంలోని 96 శాతం పట్టణాల్లో అందుబాటులోకి తెచ్చామన్నారు.

త్వరలో పాశమైలారం, చేర్యాల ప్లాంట్‌లో ఉత్పత్తి

- కలర్ బ్యాంక్స్ టెక్నాలజీలోకి టెక్నో పెయింట్స్
- ఫార్చ్యూన్ గ్రూప్ ఫౌండర్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్: పెయింట్స్ తయారీ, విక్రయంలో ఉన్న టెక్నో పెయింట్స్ తాజాగా కలర్ బ్యాంక్స్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. భారత్‌లో ఐదారు కంపెనీలు మాత్రమే ఈ సాంకేతికతను వినియోగిస్తున్నాయని ఆ సంస్థ తెలిపింది. దిగ్గజాల సరసన చేరడంతో కంపెనీ ప్రయాణంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని టెక్నో పెయింట్స్‌ను ప్రమోటు చేస్తోన్న ఫార్చ్యున్ గ్రూప్ ఫౌండర్ ఆకూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కలర్ బ్యాంక్స్‌తో 3,000 పైచిలుకు రంగులను నిముషాల్లో కస్టమర్లకు అందించేందుకు వీలవుతుం దన్నారు. స్మార్ట్‌ఫోన్‌తో సైతం కలర్ బ్యాంక్స్‌ను ఆపరేట్ చేయగలిగేలా యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. తొలుత 1,000 మంది డీలర్ల వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. బ్రాండ్ అంబాసిడర్‌గా సినీ నటుడు మహేశ్ బాబు చేరికతో మారుమూల పల్లెలకూ కంపెనీ పాకిందన్నారు. కంపెనీ ఉత్పత్తులకు డీలర్ల నుంచి మంచి స్పందన ఉందని చెప్పారు. పలు రాష్ట్రాల్లో తమకు 1,000 మంది డీలర్లు ఉన్నారన్నారు. 2024 మార్చికల్లా డీలర్ నెట్‌వర్క్ 3,000లకు చేరుతుందని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. కంపెనీ రూ.100 కోట్లతో కొత్తగా మూడు ప్లాంట్లను నిర్మిస్తోందన్నారు. తెలంగాణలో హైదరాబాద్ సమీపంలోని పాశమైలారం, చేర్యాల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని నడికుడి వద్ద వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబరుకల్లా కొత్త కేంద్రాల్లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు

ఎఫ్‌డీఐల్లో 34 శాతం పతనం

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) రాక 34 శాతం క్షీణించాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, టెలికాం, ఆటో, ఫార్మా రంగాల పెట్టుబడుల్లో పతనం చోటు చేసుకుందని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. గడిచిన జూన్ త్రైమాసికంలో భారత్‌లోకి 10.94 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు వచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 16.58 బిలియన్ డాలర్ల పెట్టుబడులు నమోదయ్యాయి. అదే విధంగా 2023 జనవరి నుండి మార్చి మధ్య కాలంలో ఎఫ్‌డీఐ ప్రవాహంలో 40.55 శాతం తగ్గి 9.28 బిలియన్ డాలర్లకు పతనమయ్యాయి. గడిచిన ఏప్రిల్‌లో 5.1 బిలియన్లు, మేలో 2.67 బిలియన్లు, జూన్‌లో 3.16 బిలియన్ల చొప్పున ఎఫ్‌డీఐలు వచ్చాయి. గతేడాది ఇదే మాసాల్లో వరుసగా 6.46 బిలియన్లు, 6.15 బిలియన్లు, 3.98 బిలియన్ల చొప్పున పెట్టుబడులు నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో సింగపూర్, యూఎస్, యూకే, యూఏఈ, మారిషస్ వంటి ప్రముఖ దేశాల నుంచి ఎఫ్‌డీఐ ఈక్విటీ రాబడుల్లో తగ్గుదల చోటు చేసుకుంది.

టయోటా నూతన రూమియన్ బుకింగ్స్ షురూ..

బెంగళూరు : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తన నూతన రూమియన్ కోసం బుకింగ్‌లను తెరుస్తున్నట్టు వెల్లడించింది. ఇటీవల ఆవిష్కరించిన ఈ కారు ఎక్స్‌షోరూం ధరను రూ.10.29 లక్షల నుంచి రూ.13.68 లక్షలుగా నిర్ణయించింది. ఆరు గ్రేడ్‌లలో అందుబాటులో ఉన్న ఈ అసాధారణమైన కొత్త కాంపాక్ట్ బి-ఎంపివి అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్ ఫీచర్లతో తీసుకొచ్చినట్లు ఆ కంపెనీ తెలిపింది. సెప్టెంబర్ 8 నుండి డెలివరీలు ప్రారంభమవుతాయని అంచనా. సరికొత్త టొయోటా రూమియన్‌ను రూ.11,000 టోకెన్ మొత్తానికి తమ సమీప డీలర్ అవుట్‌లెట్ లేదా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది.

నగరంలో పర్పుల్ టర్టిల్స్ స్టోర్ ప్రారంభం



హైదరాబాద్ : కాన్సెప్ట్ లైటింగ్, ఫర్నిచర్ స్టోర్ పర్పుల్ టర్టిల్స్ హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించినట్లు తెలిపింది. సోమవారం జూబ్లీహిల్స్‌లో నూతన స్టోర్‌ను తెరిచింది. 2009లో రదీష్ రత్నాకర్ శెట్టి, గౌరవ్ రాయ్ స్థాపించిన ది పర్పుల్ టర్టిల్స్ భారతీయ డిజైనర్లు, వైవిధ్యమైన భాండాగారంలపై దృష్టి సారించిందని తెలిపింది. ఈ స్టోర్‌లో నిష్ణాతులైన అంతర్గత డిజైనర్‌లు ఉన్నారని రదీష్ శెట్టి పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్తలు సుబ్బరాజు పెన్మత్స, విధాత అన్నమనేని, గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ శ్రీహర్ష వడ్లమూడి భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేశారు.

31న వికాస్ లైఫ్‌కేర్ బోర్డు భేటీ

VIKAS ECOTECH LTD.

హైదరాబాద్ : పాలిమర్, రబ్బరు వ్యాపారాల్లో ఉన్న వికాస్ లైఫ్‌కేర్ లిమిటెడ్ బోర్డు ఆగస్టు 31న భేటీ కానుంది. ఈ సమావేశంలో సెక్యూరిటీల జారీకి ఆమోదం తెలిపే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను పెంచడం, విస్తరణ వంటి లక్ష్యంతో మరింత ముందుకు సాగుతున్నట్లు ఇటీవల ఆ సంస్థ తెలిపింది.

ఏమిటో ఈ అనుబంధం ?

- చెట్టపట్టాలు వేసుకుంటున్న ఉదారవాదం, హిందూత్వం
- మాయలో పడుతున్న మధ్య తరగతి ప్రజానీకం



న్యూఢిల్లీ: దేశంలో ప్రస్తుతం రాజకీయంగా, సాంస్కృతికంగా పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, హిందూత్వ భావనలు చెట్టపట్టాలు వేసుకొని దేశ గమనాన్నే మార్చేస్తున్నాయి. ఓ వైపు హిందూత్వ భావనలు ప్రజా జీవనంపై పెత్తనం చలాయిస్తుంటే మరోవైపు నయా ఉదారవాద విధానాలు ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ పాత్రను హరించి వేస్తున్నాయి. ఈ మార్పులన్నీ సంపన్నులు, సంపన్నులుగా మారుతున్న మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం కలిగిస్తుంటే కార్మిక వర్గానికి పెను ప్రమాదంగా పరిణమిస్తున్నాయి.

ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనుసరించిన 'గుజరాత్ తరహా అభివృద్ధి' విధానాలనే ఇప్పుడు దేశమంతటికీ వర్తింపజేయాలని భావిస్తున్నారు. 2001-2014 మధ్యకాలంలో తాను గుజరాత్ సీఎంగా పనిచేసిన సమయంలో రాష్ట్రం వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని సాధించిందని మోడీ చెబుతుంటారు. అయితే ఆయన చెప్పుకునే అభివృద్ధిలో సామాజిక బాధ్యతలు కన్పించవు. ఆ అభివృద్ధికి సంపన్నులు మాత్రమే జేజేలు పలుకుతారు.

లక్ష్యం నుండి దూరంగా...

స్వాతంత్ర్యానంతరం మన దేశం రాజ్యాంగబద్ధమైన లౌకిక దేశంగా ప్రయాణాన్ని ప్రారంభించింది. ఉదారవాద ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలన్నదే దాని లక్ష్యం. అయితే ఇప్పుడు దాని నుండి వేరుపడినట్లు కన్పిస్తోంది. దేశాన్ని నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థ వైపు నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన సంస్థలు మనుగడలో ఉన్నా సరే... ఈ ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి.

మన దేశం 1990వ దశకంలోనే తన ఆర్థిక వ్యవస్థను నయా ఉదారవాద విధానాల దిశగా నడిపే యత్నాలకు శ్రీకారం చుట్టింది. దీనివల్ల భారతీయ సమాజంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. నయా ఉదారవాద ఆర్థిక విధానాల కారణంగా మన ఆర్థిక కార్యకలాపాలన్నీ మార్కెట్‌తో ముడిపడి పోయాయి. ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో శాశ్వత ఏర్పాట్ల స్థానంలో తాత్కాలిక, మార్కెట్ ఆధారిత కాంట్రాక్టులు చోటుచేసుకుంటున్నాయి.

నయా ఉదారవాద ఆర్థిక విధానాలు సంఘటిత రంగంలోని కార్మికులకు నష్టం కలిగిస్తున్నాయి. పారిశ్రామిక యూనిట్లు మూతపడుతున్నాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకునే విధానాలు జోరందుకున్నాయి. గతంలో బలంగా ఉన్న కార్మిక సంఘాలు ఇప్పుడు నామమాత్రంగా మిగిలిపోయాయి. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో పరిశ్రమలలో కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడమే కష్టంగా మారింది. ఎక్కడ చూసినా కాంట్రాక్ట్, దినసరి కార్మికులే కన్పిస్తున్నారు. అయితే మధ్య తరగతి ప్రజలు మెట్రోపాలిటన్ నగరాలకు విస్తరించి, తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించగలుగుతున్నారు. సేవల రంగంలో ఉద్యోగాలు లభించడం సులభమైంది.



వారి పైనే వల

ఇది ఒక పార్శ్వమైతే నయా ఉదారవాద విధానాలు హిందూత్వ రాజకీయాలకు మరింత చోటు ఇచ్చాయి. మోడీ సారథ్యంలోని బీజేపీ మధ్య తరగతి ప్రజలపై కన్నేసి, వారిని బుట్టలో వేసుకునేందుకు పథకాలు రూపొందిస్తోంది. వారు కూడా సహజంగానే ఆ మాయ లో పడిపోతున్నారు. ముఖ్యంగా ప్రైవేటీకరణ చర్యలు వారిని అమితంగా ఆకర్షిస్తున్నాయి. పెట్టుబడిదారులకు ప్రభుత్వా లు అందజేస్తున్న సబ్సిడీలకు మధ్య తరగతి ప్రజలు ఆమోదం తెలుపుతున్నారు. ఇదో కొత్త పోకడ. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ విధాన పరమైన నిర్ణ యాలు తీసుకునే ముందు ప్రభుత్వాలు విస్తృత సంప్ర దింపులు జరిపేవి. ఇప్పుడు అలాంటివేమీ జరగడం లేదు. అంతా ఇష్టారాజ్యంగా నడుస్తోంది. అధికార యంత్రాంగమే అన్ని నిర్ణయాలూ తీసుకుంటోంది. ప్రతిపక్షాలతో చర్చలు జరిపే సంప్రదాయానికి ఏనాడో తిలోదకాలు ఇచ్చారు. ఉదాహరణకు ఐపీసీ, సీఆర్‌పీసీ సెక్షన్లలో మార్పులపై ఎవరినీ సంప్రది ంచకుండానే పార్లమెంట్ సమావేశాల చివరి రోజున బిల్లులు ప్రవేశపెట్టారు. సం ప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి, ప్రభుత్వ సంస్థల లో హిందూత్వ భావాలను చొప్పించేందుకు చేస్తున్న ప్రయ త్నాలలో భాగంగానే ఈ తంతు జరుగుతోంది. ఇందు కోసం మతపరమైన, జాతిపరమైన మైనారిటీల ప్రాథమిక హక్కులను ఫణంగా పెట్టడమే ఆందోళన కలిగించే విషయం.

విద్యుత్‌రంగ ప్రయివేటీకరణను ఆపాలి

నూతన విద్యుత్ బిల్లును రద్దు చేయాలి : వామపక్షాల రాష్ట్ర సదస్సులో వక్తల డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విద్యుత్ రంగ ప్రయివేటీకరణను వెంటనే ఆపాలని పలువురు వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ అమరవీరుల వర్ధంతి సందర్భంగా ఎంసీపీఐ(యు), సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎస్‌యూసీఐ(సీ), ఆర్ఎస్‌పీ, సీపీఐ(ఎంఎల్), ఏఐఎఫ్‌బీ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో "కేంద్ర ప్రభుత్వ 2020 విద్యుత్ సవరణ బిల్లును వ్యతిరేకిద్దాం-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను ఎండగడదాం" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సులో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చలపతిరావు మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో కార్పొరేట్ వర్గాలను చేర్చే లక్ష్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కరోనా సమయంలో విద్యుత్ సవరణల బిల్లును తీసుకొచ్చిందని చెప్పారు. రైతాంగ ఉద్యమ ప్రతిఘటనతో తాత్కాలికంగా వెనక్కి తగ్గిన కేంద్ర ప్రభుత్వం.. తిరిగి అమలు చేసేందుకు యత్నిస్తోందన్నారు. విద్యుత్ రంగాన్ని రాష్ట్రాల చేతిలో నుంచి లాగేసుకునేందుకు కుట్ర చేస్తోందని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా జరుపుతున్న ఈ సదస్సు స్ఫూర్తితో భవిష్యత్‌లో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ.. విద్యుత్ రంగం ప్రయివేటీకరణ ఆపాలని, ప్రీపెయిడ్ మీటర్లు పెట్టే యోచన మానుకోవాలని డిమాండ్ చేశారు. 100 యూనిట్స్ వరకు అందరికీ ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగఫలం నాడు కాంగ్రెస్ ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిందని, ఆ తర్వాత ముదిగొండలో జానెడు జాగా కోసం పోరాడితే ఆరుగురిని పొట్టనపెట్టుకుందని విమర్శించారు. ఈ దోపిడీ పాలక వర్గాలు తమ అధికారం, అవకాశం కోసం ఎదురు చూస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాల నిర్మాణం చేయడమే ఏకైక మార్గం అన్నారు.

ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, ఎస్ యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, ఆర్ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అధ్యక్షులు ప్రసాద్, విష్ణువర్ధన్, బాలస్వామి, రామకృష్ణ తదితరులు మాట్లాడారు. విద్యుత్‌ను ఒక నిత్యావసర వస్తువుగా కాకుండా అత్యవసర ఉపయోగకారిగా పరిగణించాలని, ప్రజావ్యతిరేక విద్యుత్ సవరణ బిల్లు-2022ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రీపెయిడ్ మీటర్లు పెట్టే యోచనను వెంటనే విరమించుకోవాలని కోరారు. అలాగే 100 యూనిట్ల లోపు గృహ వినియోగ దారులకు ఉచితంగా విద్యుత్ అందించాలని, ప్రస్తుతం ఉనికిలో ఉన్న రాయితీలను కొనసాగించాలని, విద్యుత్ రంగంలో అవినీతిని నిర్మూలించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు కుంభం సుకన్య, తేజ, భరత్, హేమలత, ఆఫీఫ్, వల్లబ్ దాస్ కుమార్, వి.తుకారం నాయక్, బి.పురుషోత్తం, ఎర్ర రాజేష్, గాదె మల్లేష్, తాండ్ర కళావతి తదితరులు పాల్గొన్నారు.

అలేరులో డీఆర్‌ఆర్ గ్రూపు కొత్త వెంచర్

బ్రోచర్‌ను ఆవిష్కరించిన యాజమాన్యం



హైదరాబాద్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ డిఆర్‌ఆర్ గ్రూపు అలేర్‌లో కొత్త వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం హైదరాబాద్‌లో గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ ఛైర్మన్ మిర్యాల రాఘవరావు, డిఆర్‌ఆర్ గ్రూపు ఛైర్మన్ దాసరి రంగారావు, వి సుభద్ర రావు, చీటి మధుసుధన్ రావు లాంచనంగా ఆవిష్కరించారు. ఆ సంస్థ ఉన్నతికి తోడ్పాటునందిస్తున్న మార్కెటింగ్ హెడ్స్‌ను రంగా రావు సత్కరించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ.. "హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విషయం జగమెరిన సత్యం. నగరం అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ కీలక పాత్ర పోశిస్తోంది. అలాంటి రంగంలో కొనుగోలుదారుల పెట్టుబడికి డిఆర్‌ఆర్ గ్రూపు సరైన వేదిక. తమ వెంచర్లలో తక్కువ ధరల్లో ప్లాట్లు లభిస్తాయి." అని పేర్కొన్నారు. అలేరు టౌన్‌లో నూతన వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నామని సుభద్ర నరేంద్ర రావు పేర్కొన్నారు. ఇది ఇళ్లు నిర్మించుకోవడానికి అనువైన ప్రాంత మన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ జీఎం కె రమేష్, తోట పాండు, మార్కెటింగ్ డైరెక్టర్లు వివి సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాస రావు, పి నాగ కిషోర్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల సమీపంలోని రెస్టారెంట్‌లో షార్ట్ సర్క్యూట్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి/ఆదిభట్ల

ఆదిభట్ల సమీపంలోని ద ఫుడ్ ట్రైన్ రెస్టారెంట్‌లో షార్ట్ సర్క్యూట్ చోటుచేసుకోవడంతో ఏసీలు, ఫర్నిచర్స్, విద్యుత్ పరికరాలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.20లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్టు నిర్వాహకులు వాసుదేవన్, అఖిల్ తెలిపారు. పోలీసులు, నిర్వహకులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల టీసీఎస్ సమీపంలో ఉన్న దా ఫుడ్ ట్రైన్ రెస్టారెంట్ లోపలి నుంచి ఉదయం 7 గంటల సమయంలో తీవ్రమైన పొగ బయటకు వచ్చింది. గమనించిన స్థానికులు రెస్టారెంట్ యజమాని అఖిల్‌కు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. దాంతో తన రెస్టారెంట్‌లో పని చేసే సిబ్బందిని అతను అప్రమత్తం చేశారు.

తాను వెంటనే రెస్టారెంట్‌కు చేరుకున్నారు. రెస్టారెంట్ తలుపులు తీసి చూడగా కౌంటర్ మంటలతో తగలబడుతోంది. రెస్టారెంట్ పూర్తిగా పొగతో నిండిపోవడంతో వారు మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అది సాధ్యం కాకపోవడంతో వెంటనే ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అనంతరం పరిశీలించగా.. రెస్టారెంట్ కౌంటర్ వద్ద ఉన్న ఫర్నిచర్, రెస్టారెంట్‌కు సంబంధించిన పత్రాలు, ఐదు ఏసీలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.

గ్రూప్-4 ప్రాథమిక కీ విడుదల

- 4 వరకు అభ్యంతరాల స్వీకరణ
- వచ్చేనెల 27 వరకు వెబ్‌సైట్‌లో ఓఎంఆర్ పత్రాలు :టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 రాతపరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) విడుదల చేసింది. ఈ మేరకు సోమవారం టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాథమిక 'కీ'పై బుధవారం నుంచి వచ్చేనెల నాలుగో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించనున్నట్టు తెలిపారు. పరీక్షకు సంబంధించిన ఓఎంఆర్ డిజిటల్ పత్రాలు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. వచ్చేనెల 27 వరకు అవి అందుబాటులో ఉంటాయని వివరించారు. గ్రూప్-4 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్ష గతనెల ఒకటిన నిర్వహించిన విషయం తెలిసిందే. పేపర్-1కు 7,62,872 (80 శాతం) మంది, పేపర్-2కు 7,61,198 (80 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం గతేడాది డిసెంబర్ ఒకటిన నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే.

శ్రీభవానీ జ్యువెల్స్ తొలి వార్షికోత్సవ వేడుకలు

హైదరాబాద్ : శ్రీ భవానీ జ్యువెల్స్ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపింది. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎంతైతే బంగారం కొంటారో అంతే బరువు గల వెండిని ఉచితంగా పొందవచ్చని ఆ సంస్థ డైరెక్టర్ వినోద్ కుమార్ బంగ్, రిటైల్ సేల్స్ హెడ్ రవి కిరణ్ మల్లకేడి తెలిపారు. వెండి వస్తువులు, ఆభరణాలకు ఎటువంటి మేకింగ్ ఛార్జెస్ వసూలు చేయడం లేదన్నారు తమ సంస్థ 1966 నుంచి వినియోగదారులు విశ్వాసాన్ని, ప్రోత్సాహాన్ని పొందుతుందన్నారు. తమ సంస్థకు నాగోల్, మలక్‌పేట్, హిమాయత్‌నగర్, కూకట్‌పల్లి-జెఎన్‌టియులో స్టోర్స్ ఉన్నాయన్నారు. తమ సంస్థకు డైరెక్టర్లుగా వినోద్ కుమార్ బంగ్, ప్రమోద్ కుమార్ బంగ్, కృష్ణ సంగి, ఆనంద్ సంగి ఉన్నారన్నారు.



సర్కారు సమావేశంలో రాజకీయ చర్చలా?

- ఆర్ఎస్ఎస్ సంస్థలతో గిరిజన శాఖ భేటీ
- బహిష్కరించిన అధికారులు.. మొదలైన వేధింపులు

న్యూఢిల్లీ : కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సహకార సంస్థ 'ట్రైఫెడ్' అధికారులు తమ అధిపతి ఆదేశాలను ధిక్కరించారు. ట్రైఫెడ్ ఛైర్మన్ రామ్‌సింగ్ రత్వా ఏర్పాటు చేసిన సమావేశానికి డుమ్మా కొట్టారు. దీనికి కారణమేమిటని ఆరా తీస్తే...రాజకీయ కోణంలో జరిగే సమావేశానికి హాజరు కావాల్సిందిగా మార్చి 23న అధికారులకు రత్వా ఓ నోట్ పంపారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలైన అఖిల భారతీయ వనవాసి కల్యాణ్ ఆశ్రమం, సహకార భారతితో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్పందించిన ట్రైఫెడ్ జనరల్ మేనేజర్ అమిత్ భట్నాగర్ సహా పలువురు అధికారులు ఆ సమావేశానికి హాజరు కాలేదు. రాజకీయ కోణంలో జరిగే సమావేశానికి హాజరు కావడం సర్వీసు నిబంధనలకు విరుద్ధమని భట్నాగర్ స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఎల్లప్పుడూ రాజకీయంగా తటస్థంగా ఉండాలని ఆయన తెలిపారు. అలా ఉండడమే కాకుండా ఆచరణలో చేసి చూపించాలని అన్నారు. ఈ సమావేశం మార్చి 28న జరిగింది. ఆంగ్ల దినపత్రిక 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' తెలిపిన వివరాల ప్రకారం ఈ సమావేశానికి ట్రైఫెడ్ తరపున ఛైర్మన్ రత్వా ఒక్కరే హాజరయ్యారు. ట్రైఫెడ్‌కు, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలకు మధ్య సహకారం విషయమై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ రెండు సంస్థలనూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలుగా కాకుండా సామాజిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలుగా చూపారు. కాగా సమావేశానికి గైర్హాజరైన భట్నాగర్‌పై వేధింపులు ప్రారంభమ య్యాయి. తమవి రాజకీయ సంస్థలు అంటూ భట్నాగర్ చేసిన ఆరోపణపై ఆ రెండు సంస్థల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాక ట్రైఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గుప్తాకు వనవాసి కల్యాణ్ ఆశ్రమం ఓ లీగల్ నోటీసు పంపింది. మార్చి 24న భట్నాగర్ రాసిన లేఖను తక్షణమే ఉపసంహరించు కోవాలని అందులో డిమాండ్ చేసింది. భట్నాగర్ లేఖ తమ ప్రతిష్టను దిగ జార్చిందని, బాధ్యులపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండాకు ఓ లేఖ కూడా రాసింది. కాగా తాను గతంలో రాసిన లేఖ తప్పుడు అభిప్రాయాన్ని కలిగించేదిగా ఉన్నందున దానిని వెంటనే ఉపసంహరించాలని జూలై 22న రత్వాకు భట్నాగర్ లేఖ రాసినట్లు తెలిసింది. అయితే ఈ వివాదాన్ని ఇంకా పరిష్కరించలేదని రత్వా చెప్పారు. చట్టపరంగా ఇబ్బందులు వస్తాయన్న అభిప్రాయంతో దానిని నివారించేందుకే లేఖను ఉపసంహరించుకుంటున్నానని భట్నాగర్ చెప్పారని రత్వా తెలిపారు.

గోల్డ్‌డ్రాప్ నుంచి లీటర్ పెట్ బాటిల్

హైదరాబాద్: ప్రముఖ వంటనూనెల ఉత్పత్తిదారు గోల్డ్‌డ్రాప్ కొత్తగా ఒక్క లీటర్ పెట్ బాటిల్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. అన్ని భద్రతా చర్యలనూ పరిగణలోకి తీసుకుని వినియోగదారుల కోసం దీన్ని అందుబాటులోకి తెచ్చామని ఆ సంస్థ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా పేర్కొన్నారు. తమ సంస్థకు వినియోగదారుల భద్రత అత్యంత ప్రధానమైందన్నారు.. ఈ పెట్ బాటిల్స్‌లో ట్యాంపర్ ప్రూఫ్ సీల్స్, ఇతర అంశాలు ఉన్నాయన్నారు.

ఫ్రాన్స్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో బురఖాలపై నిషేధం

- సెప్టెంబరు 4 నుంచి అమలు

పారిస్ : ముస్లిం మహిళలు బురఖాపై ఫ్రాన్స్‌లోని మాక్రాన్ ప్రభుత్వం నిషేధం విధించింది. ఒకప్పటి ఫ్రెంచ్ వలసకాలనీ నైగర్‌లో తన తొత్తు ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం అధికారం చేజిక్కించుకోవడం, ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ దిగజారుతుండడం, కార్మికులు పెద్దయెత్తున సమ్మెలకు దిగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు మాక్రాన్ ప్రభుత్వం ఈ బురఖా అంశాన్ని తెరపైకి తెచ్చిందని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నిషేధం వర్తింప చేయాలని భావిస్తున్నట్టు విద్యా శాఖ మంత్రి గాబ్రియెల్ అట్టల్ ప్రకటించారు. సెప్టెంబరు 4 నుంచి కొత్తగా విద్యా సంవత్సరం ఆరంభమవుతుండడంతో అప్పటి నుండే ఈ నిషేధం కూడా అమల్లోకి వస్తుందన్నారు. తరగతి గదిలో ఏ విధమైన మత చిహ్నాలు ఉండరాదన్న ఉద్దేశంతోనే దీనిని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. మితవాద పార్టీల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వం మైనార్టీ ముస్లింలను టార్గెట్‌గా చేసుకుంటోందని వామపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు పూర్తిగా ముఖాన్ని కప్పేలా వేసుకునే ముసుగులపై 2010 ప్రారంభంలో నిషేధం విధించారు. 2004లో తలపై ధరించే స్కార్ఫ్‌ను నిషేధించారు.


ఫిర్యాదుల స్వీకరణకు

- డీసీఏ టోల్ ఫ్రీ నెంబర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) ఫిర్యాదుల స్వీకరణకు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 599 6969 ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నెంబర్ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేయనున్నది. ఈ మేరకు సోమవారం డీసీఏ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఔషధాలను చట్ట విరుద్ధంగా అమ్మడం, నకిలీ ఔషధాలు అమ్మడం, నాణ్యత, ధర, అందుబాటులో లేకపోవడంతో పాటు తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించి ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్‌లో సమాచారమివ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి గుర్తింపును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ పిటిషన్ కొట్టివేత



నవతెలంగాణ - హైదరాబాద్

తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ ఎన్నికను సవాల్ చేయాలన్న ఎలక్షన్ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. తన ఎన్నికను సవాల్ చేసిన అద్దంకి దయాకర్ వేసిన పిటిషన్‌ను కొట్టేయాలన్న ఎమ్మెల్యే మధ్యంతర పిటిషన్‌ను కొట్టేశారు. 2018లో తుంగతుర్తి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కిషోర్ చేతిలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి అద్దంకి దయాకర్ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌ను కొట్టేసేందుకు నిరాకరించారు. ఎలక్షన్ పిటిషన్‌పై విచారణను నాలుగు వారాలకు వాయిదా వేశారు.

స్టే కొనసాగింపు

వెలమ, కమ్మ సంఘాల భూమి కేసులో హైకోర్టు

హైదరాబాద్ నగరంలోని శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో వెలమ, కమ్మ కుల సంఘాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం ఐదెకరాల చొప్పున ఇవ్వడాన్ని సవాల్ చేసిన పిల్‌ను సోమవారం హైకోర్టు విచారించింది. కేటాయించిన భూములకు మార్కెట్‌లో ఉన్న విలువ ఎంతో తేల్చేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. 2012లోని జీవోనెంబర్ 571 మేరకు ప్రభుత్వం ఆ భూములకు మార్కెట్ విలువను నిర్ణయిస్తామన్న వినతిని ఆమోదిస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, జస్టిస్ టి వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. 2021లో భూమి కేటాయింపునకు వెలువడిన జీవోనెంబర్ 47ను సవాల్ చేస్తూ రిటైర్డు ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి దాఖలు చేసిన పిల్‌లో హైకోర్టు ఇదివరకు ఇచ్చిన స్టే ఉత్తర్వులను కొనసాగించింది. ఆ భూముల్లో నిర్మాణాలు చేయొద్దని ఆదేశించింది. ఆ భూమి తమదేనంటూ ప్రైవేట్ వ్యక్తులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది. సంబంధిత సివిల్ కోర్టులో భూమిపై హక్కుల గురించి న్యాయపోరాటం చేసుకోవాలని సూచించింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేలులో ఎకరం ఒక్క రూపాయి చొప్పున ఐదెకరాలను రాజా బహద్దూర్ వెంకట్‌రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి భూమి ఇవ్వడాన్ని వ్యతిరేకించిన పిల్‌ను కూడా బెంచ్ విచారించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎకరం ఒక్క రూపాయికి ఇస్తూ 2018లో వెలువడిన జీవోనెంబర్ 105ను కొట్టేయాలని కోరుతూ సికింద్రాబాద్‌కు చెందిన కోటేశ్వర్‌రావు వేసిన పిల్‌పై విచారణను వాయిదా వేసింది.

నిందితులపై తీసుకున్న చర్యలేంటీ? : హైకోర్టు

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ధరావత్ ప్రీతి ఎండీ అనస్థీషియా విద్యార్థిని అనుమానస్పద మృతి ఘటన తర్వాత పోలీసులు నిందితులపై తీసుకున్న చర్యలేంటో చెప్పాలని హైకోర్టు ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్ పెట్టామనీ, కేసు నమోదు చేశామంటూ చెబితే సరిపోదనీ, నిందితులపై తీసుకున్న చర్యలేంటో వివరంగా చెప్పాలని ఉత్తర్వులు జారీ చేసింది. రెండో ఏడాది చదువుతున్న సైఫ్ ర్యాగింగ్ చేసి వేధింపులకు పాల్పడటం వల్ల మణించిందంటూ ఆరోపిస్తూ తెలంగాణ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లయ్య రాసిన లేఖను హైకోర్టు సుమోటో పిల్‌గా స్వీకరించింది. దీనిని చీఫ్‌జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ సోమవారం విచారించింది. ర్యాగింగ్ ఘటన తర్వాత ఇతర కాలేజీల్లో ర్యాగింగ్ చర్యల నివారణకు తీసుకున్న చర్యల గురించి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. సైఫ్ అనే మెడికో వేధింపుల వల్లే ప్రీతి చనిపోయిందంటూ మల్లయ్య లేఖ రాశారు.

దళితులను తలకిందులుగా వేలాడదీసి...

- మహారాష్ట్రలో అమానుషం


ముంబయి : మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలో పశువులను దొంగిలించారన్న అనుమానంతో నలుగురు దళిత యువకులను చెట్టుకు తలకిందులుగా వేలాడదీసి వేధించారు. ఆరుగురు వ్యక్తులు ఈ దురాగతానికి పాల్పడ్డారు. బాధిత యువకులందరూ 20 సంవత్సరాల వయసు వారే. శ్రీరాంపూర్ తాలూకా హరేగాన్ గ్రామంలో శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడంతో పోలీసులు ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితులపై వివిక్ష సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం దళిత యువకులను దుండగులు వారి ఇళ్ల నుండి బలవంతంగా తీసుకొచ్చి చెట్టుకు తలకిందులుగా వేలాడదీశారు. కర్రలతో కొడుతూ చిత్రహింసలు పెట్టారు. అమానుష ఘటనను నిరసిస్తూ గ్రామంలో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. దళిత యువకులపై దాడిని ప్రతిపక్ష కాంగ్రెస్, ఎన్సీపీ ఖండించాయి. ఇది మానవతపై జరిగిన దాడి అని కాంగ్రెస్ విమర్శించగా రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ చేస్తున్న విద్వేష ప్రచారం ఫలితంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఎన్సీపీ ఆరోపించింది. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడడంలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మండిపడింది.

భారత్‌లో ఫెడరలిజం ప్రశ్నార్థకం

మోడీ పాలనలో సమాఖ్య విధానానికి తూట్లు

- పలు అంశాల్లో రాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహారం
- రాష్ట్ర ప్రభుత్వాలు, సామాజికవేత్తలు, రాజ్యాంగ నిపుణుల ఆందోళన

కేంద్రంలోని మోడీ పాలనలో దేశంలో ఫెడరలిజం ప్రశ్నార్థకంగా మారుతున్నది. రాష్ట్రాల అధికారాల్లోకి చొరబడుతూ కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు, రాజ్యాంగ నిపుణులు, సామాజికవేత్తలు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



న్యూఢిల్లీ : బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్‌లో సమాఖ్య విధానానికి తూట్లు పొడుస్తున్నదని విమర్శిస్తున్నారు. ఢిల్లీ ప్రభుత్వంలోని బ్యూరోక్రాట్‌ల నియామకాలు, బదిలీలపై కేంద్రానికి పూర్తి నియంత్రణను ఇచ్చే ఢిల్లీ ఎన్‌సీటీ (సవరణ) బిల్లు విషయంలో పార్లమెంటులో సహకార ఫెడరలిజంపై ఆందోళనలు చర్చకు దారి తీశాయి. అలాగే, గవర్నర్ల నియామకం, జాతీయ విద్యా విధానం, వైద్య విద్య కోసం జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)పై గొడవ, అధికార వికేంద్రీకరణ వంటి విషయాల్లో కేంద్రం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మధ్య వివాదాలు నిత్యకృత్యమయ్యాయి.




నీట్ విషయం

నీట్ అడ్మిషన్లపై తమిళనాడు ప్రభుత్వం, కేంద్రం మధ్య ఎన్నో ఏండ్లుగా వివాదం కొనసాగుతున్నది. ఈ చిరకాల వాగ్వివాదం ఇప్పుడు తారాస్థాయికి చేరుకున్నది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే స్టాలిన్ విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చాలని డిమాండ్ చేశారు. 2013 నుంచి అండర్ గ్రాడ్యుయేట్(యూజీ) మెడికల్ కోర్సుల కోసం నీట్ పరీక్షలు నిర్వహించబడుతున్నప్పటికీ.. తమిళనాడు అసెంబ్లీ 2021లో నీట్ వ్యతిరేక బిల్లును ఆమోదించింది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున గవర్నర్ ఆర్.ఎన్ రవి బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపారు.

గవర్నర్ వర్సెస్ రాష్ట్రాలు

గవర్నర్లు, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ ఇటీవలి కాలంలో గరిష్ట స్థాయికి చేరుకున్నది. కొన్నిసార్లు రాజ్యాంగ సంక్షోభానికి దారితీసింది. కేరళ, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో పెండింగ్ బిల్లులు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో వైస్-ఛాన్సలర్(వీసీ) నియామకాలు, ఇతర సమస్యలతో పాటు పాలనలో జోక్యం చేసుకోవడంపై గవర్నర్‌లతో వివాదాలు నడుస్తున్నాయి. ప్రతిపక్షాలు పాలిత రాష్ట్రాల్లో గవర్నర్ల కార్యాలయాన్ని కేంద్రం దుర్వినియోగం చేసి పాలనను అడ్డుకుంటున్నదని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. గవర్నర్, రాష్ట్రాధినేతల మధ్య సంబంధాలు క్షీణించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు.



జాతీయ విద్యా విధానం

మరో పోటీ అంశం జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ). అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు విద్యను కేంద్రీకరిస్తున్నారని ఆరోపించాయి. ఇటీవల, కర్నాటక ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎన్ఈపీ అమలును రద్దు చేయనున్నట్టు ప్రకటించింది. బదులుగా రాష్ట్ర విద్యా విధానాన్ని (ఎస్ఈపీ) ప్రవేశపెట్టనున్నది. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కూడా అనేక అంశాల్లో ఎన్ఈపీని వ్యతిరేకించాయి. అంతేకాకుండా, తమిళనాడు ఎన్ఈపీ మూడు భాషల విధానానికి వ్యతిరేకంగా ఉన్నది. అలాగే, రాష్ట్ర విద్యా వ్యూహాన్ని అభివృద్ధి చేయడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. నేషనల్ ఎడ్యుకేషన్ కమిషన్, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ),కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్(సీయూఈటీ) ద్వారా రాష్ట్రాల అధికారం తగ్గించబడిందని చాలా రాష్ట్రాలు వాదించాయి. అయినప్పటికీ ఎన్ఈపీ విషయంలో మోడీ సర్కారు మొండిగా ముందుకెళ్లటం గమనార్హం. కేంద్రంతో విశ్వాస లోపం కారణంగా ఫెడరలిజం ప్రమాదంలో పడిందని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఆరోపించాయి.



ఢిల్లీ ప్రభుత్వం వర్సెస్ కేంద్రం

పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రతిపాదిత బిల్లును ఓడించడంలో విఫలమైనందున ఢిల్లీ సేవల బిల్లు చట్టంగా మారింది. అయితే, చట్టం ప్రతిపక్షాలను ఏకం చేయడానికి ఉపయోగపడింది. చాలా ప్రతిపక్ష పార్టీలు ఇది రాజ్యాంగ విరుద్ధమనీ, దేశ సమాఖ్య నిర్మాణాన్ని బలహీనపరిచే ప్రయత్నమని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో బ్యూరోక్రాట్‌ల బదిలీలు, పోస్టింగ్‌లపై లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జీ) నియంత్రణను పునరుద్ధరించే కేంద్ర ఆర్డినెన్స్‌ను వివాదాస్పద బిల్లు భర్తీ చేసింది. ఈ అధికారాన్ని మేలో సుప్రీంకోర్టు ఢిల్లీ ప్రభుత్వానికి అప్పగించింది. అయితే, చివరకు కేంద్రం ఈ బిల్లును ప్రతిష్టాత్మకంగా తీసుకొని చట్టంగా మార్చి తన పంతాన్ని నెగ్గించుకున్నది.



జీఎస్టీ కౌన్సిల్



మరో ప్రధాన వివాదాస్పద అంశం జీఎస్టీ కౌన్సిల్. 2017లో ఆర్థిక సమాఖ్య వ్యవస్థకు మార్గదర్శకంగా జీఎస్టీ అమలు చేయబడినప్పటికీ.. జీఎస్టీ పరిహారం, జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాత్మక నిర్మాణంపై అనేక రాష్ట్రాలు కేంద్రంతో విభేదిస్తున్నాయి. తమ సార్వభౌమ పన్ను హక్కులపై నియంత్రణను ఫెడరల్ బాడీకి అప్పగించిన తర్వాత రాష్ట్రాలు ఆర్థిక అసౌకర్యానికి గురవుతాయని నిపుణులు, విశ్లేషకులు తెలిపారు.

ఆర్టికల్ 370 రద్దు

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్రపతి పాలనలో ఉన్న సమయంలో ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించడం, ఆర్టికల్ 370ని పనికిరాకుండా చేయడం సహకార ఫెడరలిజం నుంచి వైదొలగడానికి మరొక ఉదాహరణగా పరిగణించబడుతుందని రాజకీయ నిపుణులు, విశ్లేషకులు తెలిపారు. ఈ అంశం ఇప్పుడు సుప్రీంకోర్టు దృష్టికి రావటం గమనార్హం.



నేడు చలో మైదాన్

రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా యువ సమ్మేళనాలు

హైదరాబాద్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) నేడు 'చలో మైదాన్' కార్యక్రమం నిర్వహించనుంది. ఈ మేరకు 33 జిల్లాల కేంద్రాల్లో క్రీడా, శాట్స్ యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి రోజు (ఆగస్టు 29) భారత్ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటుండగా.. విద్యార్థులు, యువతలో క్రీడలు, స్పోర్ట్స్ ఫిట్‌నెస్, ప్రొఫెషనల్ స్పోర్ట్స్ కెరీర్ పట్ల అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా యువ సమ్మేళనాలు, అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రధాన కార్యక్రమ ఏర్పాట్లను శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్రీడా పథకాలు, ప్రోత్సాహకాల గురించి చలో మైదాన్‌లో క్రీడాకారులకు వివరించనున్నారు. చలో మైదాన్ కార్యక్రమంలో మంత్రులు, స్టార్ అథ్లెట్లు పాల్గొంటారు.



డెంగ్యూతో స్టాఫ్ నర్స్ మృతి



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలలో ఎంసీహెచ్ స్టాఫ్ నర్సు సాధనపెల్లి రజని డెంగ్యూ జ్వరంతో బాధ పడుతూ సోమవారం మృతి చెందారు. వాజేడు మండలానికి చెందిన రజని ఏటూర్‌నాగారం సామా జిక ఆస్పత్రిలో పనిచేస్తోంది. మూడు రోజులుగా డెంగ్యూ పాజిటివ్‌తో స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. రజని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఎంజీఎంకు తరలిస్తుండగా..తాడ్వాయి-ములుగు మార్గమధ్యలో ఆమె మృతి చెందారు. రజని వాజేడులోని కొప్పూరులో భర్త, పిల్లతో కలిసి ఉంటూ సామాజిక ఆస్పత్రికి విధులపై వస్తుంటుంది. ఈ క్రమంలో అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స అందించే క్రమంలో మృతిచెందిందని భర్త తాజ్ తెలిపారు.

ఎన్ని ట్రిక్కులు చేసినా..
బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్

- దళిత నేతలను దగా చేసింది
- దళితులపై కాంగ్రెస్ మొసలి కన్నీరు : మంత్రి హరీశ్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌నేత అభిలాష్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాష్ట్రంలో ఏమూలకు పోయినా, ఎవ్వరిని అడిగినా మళ్లా వచ్చేది బీఆర్ఎస్ సర్కారు అంటున్నారు. ఇందులో ఎవ్వరికి అనుమానం లేదు. ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్సే. కానే కాదన్న తెలంగాణను సాధించి చూపెట్టింది కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేసింది కేసీఆర్. ప్రతి ఇంటికి నల్లా పెట్టి నీళ్ల ఇచ్చి చూపింది కేసీఆర్. చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకున్నారు' అని మంత్రి హరీష్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిలాష్‌రావు, ఇతర నాయకులు బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. వారికి పార్టీ కండువాకప్పి హరీశ్‌రావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాజెక్టుకు కాంగ్రెస్ వాళ్ల కొబ్బరి కాయలు కొడితే తెలుగు దేశం వాళ్లు మొక్కలు నాటారని, తెలుగుదేశం వాళ్ల కొబ్బరికాయలు కొడితే ఆ శిలాఫలకాల దగ్గర కాంగ్రెస్ వాళ్లు మొక్కలు నాటారని, కానీ నీళ్ల మాత్రం రాలేదని విమర్శించారు. ప్రాజెక్టును పూర్తి చేసి మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్ల ఇచ్చింది మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

'కాంగ్రెస్ వాళ్లవన్నీ ఉత్తుత్తి డిక్లరేషన్, ఎందుకు పనికిరాని డిక్లరేషన్ కర్నాటకలో గెలిచి అక్కడ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. ఎలాగో అధికారంలోకి రామనే నమ్మకంతో ఇష్టం వచ్చినట్టు వాగ్దానాలు ఇస్తున్నారు. 2009 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి ఒక్కటి అమలు చేయలేదు కాంగ్రెస్. కొల్లాపూర్ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యం. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని త్వరలో ప్రారంభించబోతున్నాం. నాగర్ కర్నూల్ జిల్లా సస్యశామలం అవుతుంది. బాబుజగజ్జీవన్‌ను ప్రధాని కాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తున్నది. ఆనాడు ఉచిత కరెంట్ అని ఉత్త కరెంట్ చేశారు. రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పుడు కరెంట్ కష్టాలు. ఎట్ల సాధ్యమైతది నిరంతర కరెంట్ అన్నరు. చేసి చూపింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మహబూబ్‌నగర్‌లో 14కు 14 గెలిచి చూపిద్దాం. వలసల జిల్లా నాడు, ఇప్పుడు వలసలు వాపస్ అయ్యాయి' అన్నారు.

ఖర్గేనే అవమానించిన రేవంత్‌కు దళితుల గురించి మాట్లాడే హక్కులేదు
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

సాక్షాత్తు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేనే అవమానించిన రేవంత్‌కు దళితగిరిజనుల గురించి మాట్లాడే హక్కులేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు. 'సీడబ్ల్యూసీ మెంబర్ దామోదర్ రాజ నరసింహకు గాంధీభవన్‌లో కనీసం సన్మానం చేయకుండా రేవంత్ అవమానించారు. సీఎల్పీ నేత భట్టివిక్రమార్క పాదయాత్రను పొంగులేటి పాలపొంగుతో పరేషాన్ చేసి అవమానించిన రేవంత్‌కు దళితగిరిజనుల గూర్చి మాట్లాడే హక్కు లేదు. కేంద్ర మంత్రిగా పని చేసి తెలంగాణ కోసం పార్లమెంటులో కొట్లాడిన సర్వే సత్యనారాయణను కుంటిసాకులతో తీసేశారు. కురువద్ద మహిళా నేత గీతారెడ్డి 50 ఏండ్లుగా గాంధీ సిద్ధాంతాలతో, క్రమశిక్షణ గల నేతగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, సీఎల్పీ నేతగా, మహిళ కాంగ్రెస్ చీఫ్‌గా, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తే చివరకు ఆమెకు వ్యతిరేకంగా జహీరాబాద్ టికెట్ కోసం ప్రత్యర్థులను రెచ్చగొట్టి ఆమెను అనారోగ్యానికి గురి చేశారు. దామోదరం సంజీవయ్యను దగా చేసిన కాంగ్రెస్‌కు దళితగిరిజనుల గురించి మాట్లాడే హక్కు లేదు. దళిత అగ్రనేతలకు అడ్రస్‌లేదు. పేద దళితులను డిక్లరేషన్‌తో దగా చేస్తారా?' అని విమర్శించారు.

ఆ ప్రచారం అవాస్తవం : శంభీపూర్ రాజు

మల్కాజ్‌గిరి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తాను పోటీచేస్తున్నట్టు కొన్ని మీడియా, సోషల్ మీడియా సంస్థలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ప్రభుత్వ విప్ శంబీపూర్‌రాజు తెలిపారు. తాను కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పనుల మీదనే మంత్రి హరీష్‌రావును కలిశానని చెప్పారు. మంత్రితో భేటీ సందర్భంగా వేరే విషయాలు ఏవీ చర్చకు రాలేదన్నారు. మీడియా తక్షణమే దుష్ప్రచారాన్ని ఆపాలని కోరారు.







లండన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు

తెలంగాణ రాష్ట్ర ఎన్నారైల భాగస్వామ్యంతో నిర్వహణ

లండన్ : యూకే లో ఉన్న వివిధ సంఘాల సంయుక్త , లండన్ ఇండియన్ హై కమిషన్ సహకారం తో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . హైకమిషనర్ విక్రమ్ కె.దొరైస్వామి భారత జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయ డంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. చంద్రయాన్ 3 విజయవం తం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు ,సభ్యులకు భారత జాతి కి అభినందన లు తెలిపారు. ఇండియా అభివృద్ధి లో యూకే ప్రవాస భారతీయులందరు అగ్రభాగాన నిలవాలని పిలుపునిచ్చారు . కార్యక్రమం లో వివిధ రాష్ట్రాల వేదికలు ఏర్పాటు చేసి ,ఆయా రాష్ట్రాల సంస్కృతి ,ఆచారాలు,చరిత్ర అంశాలని తెలిపే స్టాల్స్ ఏర్పాటు చేసారు ,వివిధ రాష్ట్రాల నుంచి సాంస్కృతిక ,నృత్య ప్రదర్శన లు చేశారు .

తెలంగాణ భాగస్వామ్యం

తెలంగాణ రాష్ట్రం తరపున తెలంగాణ ఎన్నారై ఫోరమ్ గత తొమ్మిదేండ్లుగా భాగస్వామ్యమవుతూ వస్తుందని తెలంగాణ ఎన్నారై ఫోరమ్ అధ్యక్షులు ప్రమోద్ గౌడ్ అంతటి తెలిపారు ,తెలంగాణ స్టాల్ లో కాకతీయ తోరణం ఏర్పాటు చేసి ,రామప్ప గుడి ,వెయ్యిస్తంభాల చరిత్ర ,గోల్కొండ ఖిలా,హైదరాబాద్ ముత్యాలు ,బిర్యానీ ల పై తెలంగాణ సంస్కృతి ,చరిత్ర లని ప్రదర్శన చేశారు .

తెలంగాణ జానపద గేయాల పై నృత్య ప్రదర్శన

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా తెలంగాణ జానపదం ,బతుకమ్మ ,బోనాలు పండుగల పై యశస్విని ధనంనేని, రితి శ్రీ ధనంనేని ,అచిత వరకాల లు నృత్య ప్రదర్శన చేసి సందర్శకులతో తెలంగాణ స్ఫూర్తి ని నింపారు వ్యవస్థాపక సభ్యులు రంగుల సుధాకర్ గౌడ్ కాకతీయ స్టాల్ ని సందర్శించిన హైకమిషనర్ .విక్రమ్ కె.దొరైస్వామి ని సన్మానించారు .విచ్చేసిన సభికులందరికీ హైదరాబాద్ ధం బిర్యానీ పెట్టి.. హైదరాబాద్ ఖానా ని రుచి చూపించారు. తెలంగాణ స్టాల్ ఏర్పాట్లలో వ్యవస్థాపక చైర్మన్ గంప వేణుగోపాల్ , కోర్ కమిటీ సభ్యులు మీనా అంతటి ,శౌరీ గౌడ్ ,జయశ్రీ పెద్ది లు చొరవతో ఈ కార్యక్రమం విజయమైంది.

ఢిల్లీకి దొంగ ఓట్ల పంచాయితీ

టీడీపీ, వైసీపీ పోటాపోటీ ఫిర్యాదులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలోని దొంగఓట్ల పంచాయితీ ఢిల్లీకి చేరింది. అధికార, ప్రతిపక్ష వైసీపీ, టీడీపీ పార్టీలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. దొంగ ఓట్లు చేర్చుతూ, టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని టీడీపీ ఫిర్యాదు చేయగా, చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడే దొంగ ఓట్లు నమోదు అయ్యాయని వైసీపీ ఫిర్యాదు చేసింది. సోమవారం టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని బృందం కేంద్ర ఎన్నికల సంఘానికి దొంగ ఓట్లపై వినతి అందజేసింది. ఆ తరువాత వైసిపి ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో బృందం కూడా దొంగ ఓట్ల అంశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దష్టికి తీసుకెళ్లింది.తొలుత కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్‌ను టీడీపీ అధినేత ఎన్. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎంపీలు కేశినేని నాని, గల్లా జయదేవ్, కె.రామ్మోహన్ నాయుడు, కనకమేడల రవీంద్రకుమార్, టీడీపీ నేతలు ఎం. భరత్, కుటుంబరావు తదితరులు ఉన్నారు. టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఉరవకొండ లాంటి ఘటనలు అన్ని చోట్లా జరుగుతాయని చంద్రబాబు ఫిర్యాదులో పేర్కొన్నారు. వాలంటీర్లతో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 11 పేజీల వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలో జరిగిన దొంగ ఓట్ల నమోదు, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను అడ్డగోలుగా, నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన ఉదంతాలను ఎన్నికల సంఘానికి వివరించారు. అనంతరం కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్‌ను వైసీపీ నేత వి.విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీలు మార్గాని భరత్, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయులు, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, సంజీవ్ రెడ్డి, భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు కలిశారు. దొంగ ఓట్ల ఏరివేతపై టీడీపీ దుష్ప్రచారాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 2014 నుంచి 2019 వరకూ దొంగ ఓట్ల నమోదు ఎలా జరిగిందో, రాష్ట్రంలో పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలో అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు.